# సాక్షి 24|7

జగిత్యాల

గురువారం 31-8-2017




భూహక్కు పత్రాలు అందిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్(ఫైల్)

## శరవేగంగా శుద్ధీకరణ

- జిల్లాలో ఉద్యమంలా భూసమస్యల పరిష్కారం
- సాదాబైనామాల్లో మనమే టాప్..
- 'జమీన్‌బందీ'తో వరించిన భూహక్కులు
- సమస్యల పరిష్కారం దిశగా కలెక్టర్ కృషి..
- నేడు ప్రగతిభవన్‌లో కలెక్టర్లతో సీఎం సమీక్ష

సాక్షి, జగిత్యాల:

తెలంగాణను భూసమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సర్కార్ కసరత్తు చేస్తోంది. అర్హులకు భూహక్కులు కల్పించడం తోపాటు రెవెన్యూ రికార్డులనూ శుద్ధీకరించే బృహత్తర కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఈక్రమంలో రెండునెలల క్రితం రాష్ట్రవ్యాప్తంగా ఆరంభమైన సాదాబైనామా, రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణ జిల్లాలో సత్ఫలితాలిస్తున్నాయి. ఇంకొన్నాళ్లకు భూసమస్యలు లేని జిల్లాగా జగిత్యాల అవతరించనుంది. ఇప్పటికే ప్రజలు, రైతులు ఏళ్ల నుంచి ఎదుర్కొంటున్న వివిధ సమస్యల్లో దాదాపు అన్నింటికీ పరిష్కారమార్గాలు లభించాయి. మిగిలిన సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది.

**ప్రణాళికలతో ముందుకు...**

ఏఏ సమస్యను ఏ విధంగా పరిష్కరించాలో నిర్ణయించుకున్న అధికారులు ఆ దిశగా ముందుకెళ్తున్నారు. బాధ్యతలు చేపట్టిన తర్వాత జగిత్యాల జిల్లాలో భూ సమస్యలు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించిన కలెక్టర్ శరత్ అందుకోసం ప్రణాళికలు రూపొందించి ప్రత్యేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. రెండునెలల క్రితం

- మిగతా 2లో▸




## సర్కార్ వైద్యానికి సుస్తీ

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు.. సమస్యలకు నిలయాలు
- జిల్లావ్యాప్తంగా రెగ్యులర్ డాక్టర్ల కొరత
- 24 గంటల పీహెచ్ సీల్లోనూ ఒక్కరే దిక్కు..
- పట్టించుకోని నర్సులు
- ఆర్ఎంపీ, పీఎంపీలను ఆశ్రయిస్తున్న రోగులు

సాక్షి, జగిత్యాల:

జిల్లాలో సర్కార్ వైద్యానికి సుస్తీ చేసింది. ఏరియా, సామాజిక ఆస్పత్రుల మాటను అటుంచితే.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మాత్రం పరిస్థితులు దారుణంగా తయారయ్యాయి. దాదాపు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అరకొరగా మంజూరు పోస్టులు.. అందులోనూ మూడేళ్ల నుంచి జరగని వైద్యుల నియామకాలు... ఏళ్ల నుంచి భర్తీకి నోచుకోని మహిళాఆరోగ్య కార్యకర్తల పోస్టులు.. సమయపాలన పాటించని నర్సులు.. ఏఎన్ఎంలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సర్కారు వైద్యం అందని ద్రాక్షలా మారింది. దీంతో అందుబాటులో ఉన్న సిబ్బందితో కాలం వెల్లదీస్తున్న వైద్యా



నిరుపయోగంగా గొల్లపల్లి పీహెచ్‌సీ ఆపరేషన్ థియేటర్

రోగ్య శాఖ జిల్లాలో 16 మంది వైద్యులను కాంట్రాక్టు పద్ధతిలో నియమించుకుంది. మరో నాలుగు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. విధులు నిర్వర్తిస్తున్న వారిలో ముగ్గురు వైద్యులు లాంగ్ లీవ్ పెట్టి వెళ్లిపోయారు. దీంతో ఆయా పీహెచ్‌సీలలో మెరుగైన వైద్యం అందడంలేదు. డాక్టర్లు లేకపోవడం, స్టాఫ్‌నర్సులు లేకపోవడంతో

- మిగతా 2లో▸

పాలేరు..
పరవళ్లు

మినీ FOCUS

7లో▸

## పల్లెకు పోదాం.. చలో చలో

- రేపటి నుంచి పల్లెబాట
- సమగ్ర భూసర్వే, రైతు సమితిలపై కసరత్తు
- కేసీఆర్ పిలుపుతో గ్రామాలకు ప్రజాప్రతినిధులు
- 9వరకు ప్రజా క్షేత్రంలోనే నేతలు..
- అభివృద్ధి, సంక్షేమ పథకాలపైనా విస్తృత ప్రచారం

సాక్షిప్రతినిధి, కరీంనగర్:

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజాప్రతినిధులు పల్లెబాట పట్టేందుకు సమాయత్తమయ్యారు. ఇప్పటికే అభివృద్ధి, సంక్షేమ పథకాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొంటున్న అధికార పార్టీ నేతలు.. వచ్చే నెల 9 వరకు ప్రజల్లోనే గడుపనున్నారు. సెప్టెంబర్ ఒకటి నుంచి 9 వరకు భూసర్వే పూర్తయ్యే వరకు నియోజకవర్గాల్లోనే ఉండాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఈనెల 26న హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో సూచించారు. గ్రామ, మండల రైతు వ్యవసాయ సమితులను ఏర్పాటు చేసే క్రమంలో గ్రామాలకు తరలాలని ఆయన పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే.



ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 13 నియోజకవర్గాల్లో వచ్చే నెల 1 నుంచి 9 వరకు ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు లేనిచోట పార్టీ ఇన్‌చార్జీలు స్వయంగా

- మిగతా 15లో▸

# శరవేగంగా 'శుద్ధీకరణ'

▶మొదటిపేజీ తరువాయి

ప్రారంభమైన రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణ, సాదాబైనామాల ప్రగతి ఎలా ఉందో తెలుసుకునేందుకు నేడు హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, ఆర్డీవోలతో సమీక్ష నిర్వహించనున్నారు. కలెక్టర్ శరత్, మెట్‌పల్లి సబ్ కలెక్టర్ ముషర్రఫ్ అలీ, జగిత్యాల ఆర్డీవో నరేందర్ హాజరుకానున్నారు. ఈ క్రమంలో భూసమస్యల పరిష్కారం కోసం జిల్లాలో ఇప్పటివరకు నిర్వహించిన కార్యక్రమాలు, సాధించిన ఫలితాలు, న్యాయపర, సాంకేతిక సమస్యల వివరాలతో నివేదిక సిద్ధంచేసిన అధికారులు ప్రభుత్వానికి అందజేయనున్నారు.

**రెవెన్యూరికార్డుల శుద్ధీకరణ..**

భూమి, భూయజమాని, రికార్డులను సమగ్ర పరిశీలన చేపట్టడం ద్వారా వాటన్నింటినీ అనుసంధానంచేసి మాన్యువల్, వెబ్‌లైన్, రైతు చేతిలో ఉన్న పట్టాదారు పాస్‌బుక్ సమాచారంలో ఏకరూపత ఉండేలా తెలంగాణ ప్రభుత్వం గత నెల రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణకు శ్రీకారంచుట్టింది. వీటి ద్వారా అన్యాక్రాంతమైన ప్రభుత్వ, వక్ఫ్, దేవాదాయ భూములగుర్తింపుతోపాటు భూయజమానులు తమ హక్కులు పొందేలా, ఏళ్ల నుంచి పరిష్కారానికి నోచుకుని భూ రికార్డుల సవరణలకు వీలు ఏర్పడింది. ఇందుకోసం కలెక్టర్ శరత్, ఆర్డీవో నరేందర్ అన్ని మండలాల తహసీల్దార్లు, ఉప తహసీల్దారు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, సీనియర్ అసిస్టెంట్, వీఆర్‌ఏ, వీఆర్వోతో ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేశారు. గ్రామ సందర్శన చేపట్టిన బృందాలు, అధికారులు తాము గుర్తించిన లోపాలను సరిదిద్దడంతో పాటు రికార్డులను పునఃసవరణ ద్వారా వెబ్‌లైన్, మాన్యువల్.. పట్టాదారు పాస్‌బుక్, టైటిల్‌డీడ్ వంటి చట్టబద్ధ రిజిస్టర్లను అనుసంధానం చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా 3,17,058 సర్వేనంబర్లు ఉండగా.. ఈ నెల 24 వరకు నిర్వహించిన సర్వేలో 1,03,239 సర్వే నంబర్లను సవరించాల్సి ఉందని నిర్ధారించారు. వీటిలో 77,300 సవరణలు పూర్తి చేశారు. మిగిలిన 13,950 సమస్యలు విచారణ చేపట్టి.. నివేదిక ఆధారంగా చేయాల్సినవిగా గుర్తించారు.

**సాదాబైనామా...**

ఏళ్ల క్రితమే తెల్లకాగితంపై చేతిరాతతో భూమి కొనుగోలు చేసి కాస్తుపై ఉంటూ వ్యవసాయం చేసుకుంటేన్న రైతులకు భూహక్కులు కల్పించాలని రెండు నెలల క్రితమే ప్రభుత్వం సాదాబైనామా ప్రక్రియను చేపట్టారు. దీన్ని ప్రతిష్టాత్మంగా తీసుకున్న కలెక్టర్ శరత్, జగిత్యాల ఆర్డీవో నరేందర్ జిల్లావ్యాప్తంగా 67,260 మంది నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. ఇందులో 52వేల సమస్యలను పరిష్కరించి రైతులకు ఉచితంగా క్రమబద్ధీకరణ చేపట్టారు. సాదాబైనామాల్లో జగిత్యాల రాష్ట్రంలో అన్ని జిల్లాల కంటే ముందంజలో ఉండడం విశేషం.

**జమీన్ బందీ..**

భూసమస్యల పరిష్కారం కోసం జిల్లాలో కలెక్టర్ శరత్ చేపట్టిన తొలి కార్యక్రమం 'జమీన్ బందీ'తో తర్వాత వచ్చిన ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణకు కలిసొచ్చింది. గతేడాది డిసెంబర్ 13నుంచి 45 రోజులపాటు అన్ని మండలాల్లో జమీన్‌బందీ సదస్సులు నిర్వహించారు. రికార్డులపరంగా ఉన్న సవరణలు, సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించి అధికారులు భూబాధితులకు అభయమిచ్చారు. జమీన్‌బందీతో భూములకు విరాసత్ చేయించుకోనివారు, పాస్‌పుస్తకాలు లేనివారు, ఆన్‌లైన్ పహాణి సవరణ తదితర సమస్యలతో ఏళ్ల నుంచి ఇబ్బంది పడుతున్న 19వేలకు పైగా మంది బాధితులు లబ్ధి పొందారు.



# సర్కార్ వైద్యానికి సుస్తీ

▶మొదటిపేజీ తరువాయి

గ్రామీణ ప్రజలు తప్పని సరి పరిస్థితుల్లో ఆర్‌ఎంపీ, పీఎంపీ, ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యం అందుతోతు తీరుపై 'సాక్షి' విజిట్ నిర్వహించింది. ఇందులో పీహెచ్‌సీల్లో నెలకొన్న సమస్యలు వెలుగులోకి వచ్చాయి.

జగిత్యాల మండలం కల్లెడ ఆస్పత్రిలో ముగ్గురు వైద్యులుండాల్సి ఉండగా.. ఒక్కరే ఉన్నారు. సారంగాపూర్ మండల కేంద్రంలో ఉన్న 24గంటల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కేవలం ఒక వైద్యుడి పోస్టు మంజూరుకావడంతో వైద్య సేవల్లో జాప్యం జరుగుతోంది. 6 మంది ఏఎన్‌ఎంలకు 12 మంది ఉన్నారు. వైద్యులు లేకపోవడంతో నర్సులే చిన్నపాటి వైద్యం చేసి మందులు అందజేస్తారు. రోగుల తాకిడి ఎక్కువగా ఉండే రాయికల్ రౌండ్ ది క్లాక్ పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులు అవసరమున్నారు. గొల్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని ప్రియాంక దీర్ఘకాలిక సెలవులపై వెళ్లడంతో అధికారులు మరో వైద్యుడికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. ఆయన సమయపాలన పాటించకపోవడంతో వైద్య సేవలు సక్రమంగా అందడంలేదు. బుధవారం 'సాక్షి' విజిట్ చేసినప్పుడూ వైద్యాధికారి అందుబాటులో లేకపోవడంతో వైద్యం చేయించుకోవడానికి వచ్చిన రోగులు ఇన్‌చార్జి స్టాఫ్‌నర్సు ఇచ్చిన మందులతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చిన సంఘటన వెలుగుచూసింది. వెలటూర్‌లో ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఇద్దరు వైద్యులుండగా.. ఒకరిని మల్యాలకు డెప్యుటేషన్‌పై పంపారు. స్టాఫ్‌నర్స్, అటెండర్ పోస్టు ఖాళీగా ఉంది. కోరుట్ల సెగ్మెంట్ పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యుడితోపాటు కింది స్థాయి సిబ్బంది సైతం డెప్యుటేషన్‌పై పనిచేస్తుండడం గమనార్హం. కోరుట్ల మండలం అయిలాపూర్ డాక్టర్, కంపౌండర్, ఆరోగ్య విస్తరణ అధికారి డెప్యుటేషన్‌పై పనిచేస్తున్నారు. మల్లాపూర్ పీహెచ్‌సీ వైద్యుడిని డెప్యుటేషన్‌పై ఏర్పాటుచేశారు. ఇబ్రహీంపట్నం పీహెచ్‌సీలో ఇద్దరు డాక్టర్లకు ఒకరు సెలవులో ఉన్నారు.

| కేటగిరీ | పోస్టుమంజూరు | రెగ్యులర్ | కాంట్రాక్టు | ఖాళీ |
|---|---|---|---|---|
| డాక్టర్లు | 38 | 18 | 16 | 4 |
| పురుష ఆరోగ్య కార్యకర్త | 78 | – | 26 | 52 |
| ఏఎన్‌ఎంలు | 152 | 95 | 26 | 31 |
| సెకండ్ ఏఎన్‌ఎం | 151 | – | 145 | 6 |
| హెల్త్‌సూపర్‌వైజర్ | 30 | 30 | – | – |
| హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ | 10 | 10 | – | – |
| కమ్యూనిటీ హెల్త్ అఫీసర్ | 15 | 12 | – | 3 |

## పోస్టుల మంజూరు లేవు..

**– సుగంధిని, డీఎంహెచ్‌వో**

జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మంజూరైన పోస్టుల మేరకే భర్తీలు జరిగాయి. దాదాపు అన్ని చోట్లా సరిపడా వైద్యసిబ్బంది ఉన్నారు. ఖాళీలున్న కేంద్రాల్లో కాంట్రాక్టు పద్ధతిలో సిబ్బందిని నియమిస్తున్నాం. సీజనల్ వ్యాధులకాలం కావడంతో ఇప్పటికే అందరినీ అప్రమత్తం చేశాం. అవసరమైన మందులన్నీ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉంచాం.



## రోడ్ టెర్రర్..

హుజూరాబాద్ రూరల్: అది జూలై 17. సైదాపూర్ మండలంలోని వెన్నంపల్లికి చెందిన మాడ ప్రకాశ్‌రెడ్డి(34) హుజూరాబాద్ పట్టణంలోని గాంధీ నగర్‌లో నివాసం ఉంటున్న తన సోదరుడు నిరంజన్‌రెడ్డి ఇంటికి వస్తున్నాడు. తన తల్లి వనితను ఇంటికి తీసుకెళ్లాలని ద్విచక్రవాహనంపై వేగంగా వస్తున్నాడు. బోర్నపల్లి సబ్‌స్టేషన్ వద్ద కారును ఓవర్‌టేక్ చేస్తున్నాడు. రెప్పపాటులో అంతేవేగంగా ఎదురుగా లారీ వచ్చింది. ఏం జరుగుతుందో తెలిసేలోపల ప్రకాశ్‌రెడ్డిని ఢీకొట్టింది. అక్కడికక్కడే మృతి చెందాడు. తన భార్యసునీత, ఇద్దరు కూతుళ్లు అనాథలయ్యారు.

## పేరుకే రాష్ట్ర రహదారి

కరీంనగర్–వరంగల్ రాష్ట్ర రహదారి. నిత్యం వందల వాహనాలు ఈ రోడ్డు వెంట నడుస్తుంటాయి. వేలాది మంది ప్రయాణిస్తుంటారు. వానపడితే బురద, ఎండకొడితే దుమ్ము. అడుగడుగునా గుంతలు. పత్తాలేని స్పీడ్ బ్రేకర్లు. ఇదీ ఈ రహదారి వెంట ప్రయాణికులు పడే నిత్య నరకయాతన. ఎన్నిసార్లు తారువేసినా అది మూన్నాళ్ల ముచ్చటే. ఈ రహదారి వెంట ప్రమాదాలు సర్వ సాధారణం.

# ఆ ఒక్క కిలోమీటర్...

- ⇨ కానరాని స్పీడ్ బ్రేకర్లు
- ⇨ కనిపించని ప్రమాద హెచ్చరిక బోర్డులు
- ⇨ నిత్యం రోడ్డు ప్రమాదాలు
- ⇨ మూడునెలల్లో నలుగురు మృత్యువాత
- ⇨ పలువురికి గాయాలు

- ★ పేరుకు రాష్ట్రీయ రహదారి
- ★ గుప్పిట్లో ప్రాణాలతో ప్రయాణం
- ★ అడుగుకోగుంత.. తగ్గని వేగం
- ★ హెచ్చరికలు హుష్‌కాకి..
- ★ ప్రాణాలు గాల్లోకి..

## ఇదీ వరంగల్- కరీంనగర్ రహదారి దుస్థితి

## అల్గునూర్ టు హుజూరాబాద్

కరీంనగర్–వరంగల్ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతుంటాయి. తిమ్మాపూర్ మండలం అలుగునూరు మొదలుకుని హుజూరాబాద్ పట్టణం వరకు నిత్యం ఏదోఒక చోట రోడ్డు ప్రమాదాలు జరిగి కొందరు చనిపోతున్నారు. మరికొందరు క్షతగాత్రులు అవుతున్నారు.



చెట్లలోకి దూసుకెళ్లిన బస్సు (ఫైల్)

## కిలోమీటర్.. నలుగురు మృతి

హుజూరాబాద్ సమీపంలోని ఎస్సారెస్పీ కెనాల్ నుంచి తుమ్మనపల్లి గ్రామానికి మధ్యదూరం ఒక కిలోమీటర్. ఈ రహదారి మధ్య జరిగిన రోడ్డు ప్రమాదాల్లో మూడునెలల వ్యవధిలో నలుగురు మృత్యువాతపడ్డారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

## ఇదీ.. కారణం

హుజూరాబాద్ ఎస్సారెస్పీ కెనాల్ నుంచి తుమ్మనపల్లి మధ్య రోడ్డు అస్తవ్యస్తంగా ఉంటుంది. పేరుకే జాతీయ రహదారి అయినా పల్లెదారుల కన్నా అధ్వానంగా ఉంటుంది. అడుగుకో గుంత, కనిపించని స్పీడ్‌బ్రేకర్లు, ప్రమాద హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో ఈ దారి నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారుతోంది.

## ఈ దారి వారిది కాదట..!

ఇన్ని ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు ఏమాత్రమూ పట్టించుకోవడం లేదు. మూడు నెలల వ్యవధిలో నలుగురు మృత్యువాత పడినా వారి హృదయం చలించడం లేదు. కారణం ఆ దారితో తమకే సంబంధమూ లేదని భావిస్తున్నారు. ఇదీ జాతీయ రహదారి. స్థానికంగా ఉండేది ఆర్‌అండ్‌బీ అధికారులు. అందుకే ఇక్కడ ఏం జరిగినా తమకు సంబంధం ఉండదని చేతులు దులుపుకుంటున్నారు.

## మచ్చుకు కొచ్చి ప్రమాదాలు

- ఆగస్టు 20 అర్ధరాత్రి 11గంటలు. బోర్నపల్లి సబ్‌స్టేషన్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. హుజూరాబాద్‌కు చెందిన కందుకూరి హరికుమార్‌చారి (55) మృతి చెందాడు. బూర్ల చంద్రమౌళి తీవ్రంగా గాయపడ్డాడు.
- ఆగస్టు 7న అదే ప్రాంతంలో స్టీరింగ్ రాడ్ విరిగిన ట్రాక్టర్.. ఆర్టీసీ బస్సుకు ఎదురుగా వచ్చింది. స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో వేగంగా వస్తున్న ట్రాక్టర్‌ను తప్పించేందుకు బస్సు డ్రైవర్ చాకచాక్యంగా వ్యవహరించాడు. బస్సును చెట్ల పొదల్లోకి మళ్లించి ప్రయాణికుల ప్రాణాలను కాపాడారు.
- జూన్ 14 వేకువజామున 2.30గంటలు. మండలంలోని ఇప్పలనర్సింగాపూర్ గ్రామానికి చెందిన దండ సమ్మయ్య–మంజుల కుమారుడు దండ మధుకర్ (22), మానకొండూరు మండలం ఊటూరు గ్రామానికి చెందిన మోరపల్లి తిరుపతిరెడ్డి– సునీత కుమారుడు మోరపల్లి ప్రశాంత్‌రెడ్డి(23) ఇద్దరు కలిసి ద్విచక్రవాహనంపై సింగాపూర్ గ్రామం వైపు వెళ్తున్నారు. అదే ప్రాంతంలోకి రాగానే.. ఎదురుగా వచ్చిన గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఇద్దరూ అక్కడికక్కడే మృత్యువాడ పడ్డారు. ఇద్దరి తల్లిదండ్రులకు పుత్రశోకం మిగిల్చారు.
- సింగాపూర్ గ్రామానికి చెందిన పెద్దపల్లి సదానందం రోడ్డు దాటుతుండగా కరీంనగర్ నుంచి హుజూరాబాద్ వైపు వస్తున్న కారు ఢీ కొట్టింది. దీంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి.

## స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి



స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో కార్లు, లారీలు వేగంగా వస్తున్నాయి. రోడ్డు దాటుదామంటే భయం వేస్తోంది. ఎటు నుంచి లారీ వస్తుందో..? బస్సు, కారు వస్తుందా తెలియని పరిస్థితి. అధికారులు స్పందించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి. – ఎనగందుల ఆంజనేయులు, ప్రయాణికుడు

## హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి



రాత్రి వేళ ఈ రోడ్డువెంట ప్రయాణించాలంటే భయమేసోంది. ఎటువంటి ప్రమాద హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో భయంగా ఉంది. హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసే ప్రమాదాలు జరగకుండా ఉంటాయి.
– కాసిరెడ్డి రాజమ్మ, ప్రయాణీకురాలు

suicide

## సంతానం లేదని ఒకరి ఆత్మహత్య



కమలాకర్(ఫైల్)

**చందుర్తి(వేములవాడ):** సంతానం కలగడం లేదని కృంగిపోయిన ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మండలంలోని జోగా పూర్‌లో విషాదం నింపింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కాదాసు కమలాకర్ (35)కు 12 ఏళ్ల క్రితం రేణుకతో పెళ్లయ్యింది. ఆమె గర్భంతో ఉండగానే చనిపోయింది. అనంతరం జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కల్లూరుకు చెందిన పద్మను పదేళ్లక్రితం రెండో వివా హం చేసుకున్నాడు. సంతానం లేకపోవడంతో తీవ్రంగా మదనపడుతున్నాడు. కొద్దిరోజులుగా పద్మ అంగన్‌వాడీ కార్యకర్తగా పనిచేస్తూ కల్లూరులోనే ఉంటోంది. పిల్లలు పుట్టడం లేదని మనస్తాపంతో గతంలోనూ కమలాకర్ క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. చికిత్స అందించగా ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. బుధవారం ఉదయం ఇంటి ఆవరణలోనే ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తల్లి సరవ్వ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కడుపునొప్పితో ఒకరు..



మధునయ్య(ఫైల్)

**వీణవంక(హుజూరాబాద్):** మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బండారి మధునయ్య(38) కడుపు నొప్పితో ఇంట్లో ఉరేసుకుని బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం.. మధునయ్య తొమ్మిదేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఇటీవల కడుపునొప్పి తీవ్రమైంది. ఓప్రైవేటు ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకున్నా తగ్గకపోవడంతో మనస్తాపానికి గురయ్యాడు. ఇంట్లోనే దూలానికి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి సాయిలు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుడికి భార్య సరిత ఉంది.

## పదో తరగతి విద్యార్థిని..



సోని(ఫైల్)

**ఇబ్రహీంపట్నం(కోరుట్ల):** మండలంలోని కోజన్‌కొత్తూర్‌కు చెందిన పదో తరగతి విద్యార్థిని నీరటి సోని(15) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఎస్సై రాంనాయక్ కథనం ప్రకారం.. సోని మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. బుధవారం పాఠశాలకు వెళ్లి సాయంత్రం ఇంటి కొచ్చింది. తల్లి రాధ బీడీలు చేస్తోంది. ఇంట్లోకి వెళ్లిన సోని ఎంతకూ బయటకు రాకపోవడంతో రాధ వెళ్లిచూడగా ఉరేసుకుంది. చుట్టు పక్కలవారు వచ్చి చూడగా.. అప్పటికే మృతిచెందిం ది. రాధ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## వాతావరణం

రానున్న 24 గంటల్లో సౌరాష్ట్ర, కచ్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాలు, ఉత్తర పశ్చిమ బెంగాల్, పశ్చిమ తీర ప్రాంతాల్లో మధ్యస్థం నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో మిగిలిన ప్రాంతాల్లో, జార్ఖండ్, బిహార్, ఉత్తర ప్రదేశ్ పర్వతాలకు ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో, ఉత్తర ప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, హరియాణా, పంజాబ్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడతాయి.

### గుంటూరు / కరీంనగర్ వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

34.28°/25402°

### జాతీయం

| నగరం | గరిష్ఠ | కనిష్ఠ |
|---|---|---|
| ఢిల్లీ | 35.5 | 27.6 |
| కోల్‌కతా | 35.2 | 26.0 |
| బెంగళూరు | 28.5 | 31.1 |
| ముంబై | 30.5 | 23.1 |
| చెన్నై | 36.1 | 25.5 |

### పట్టణ వాతావరణం

| పట్టణం/జిల్లా | గరిష్ఠ/ కనిష్ఠ | పట్టణం/జిల్లా | గరిష్ఠ/ కనిష్ఠ |
|---|---|---|---|
| నెల్లూరు | 36.8/27.0 | కాకినాడ | 33.8/24.0 |
| ఒంగోలు | 36.6/26.0 | ఖమ్మం | 33.0/20.0 |
| చిత్తూరు | 36.5/26.0 | విశాఖపట్నం | 32.7/24.6 |
| తిరుపతి | 36.5/26.0 | శ్రీకాకుళం | 32.6/26.5 |
| అనంతపురం | 35.0/25.0 | విజయనగరం | 32.6/26.5 |
| విజయవాడ | 35.0/24.6 | నల్లగొండ | 32.6/24.0 |
| కడప | 34.8/26.0 | ఆదిలాబాద్ | 32.6/21.0 |
| గుంటూరు | 34.8/24.0 | హైదరాబాద్ | 32.0/22.3 |
| కర్నూలు | 34.6/25.0 | రంగారెడ్డి | 32.0/22.3 |
| కరీంనగర్ | 34.2/25.2 | నిజామాబాద్ | 31.9/24.0 |
| ఏలూరు | 34.0/25.6 | మెదక్ | 31.7/21.6 |
| రాజమండ్రి | 34.0/25.6 | వరంగల్ | 31.6/24.5 |
| తాడేపల్లిగూడెం | 34.0/25.6 | మహబూబ్‌నగర్ | 31.4/23.0 |

## బుల్లితెర

www.sakshi.com

### SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

### టీవీలో ఈరోజు సినిమాలు



**జెమిని మూవీస్**
ఉ.07.00 గూఢచారి 117
ఉ.09.30 శేషాద్రి నాయుడు
మ.12.00 పోస్ట్‌మ్యాన్
మ.03.00 శ్రీమతీ వెళ్లొస్తా
సా.06.00 ఆంధ్రుడు






**మూవీస్ నౌ**
ఉ.08.20 స్పిసిస్
ఉ.10.20 క్లిఫ్ హ్యాంగర్
మ.02.45 రష్ అవర్ 3
సా.05.55 సూపర్‌మాన్ రిటర్న్స్
రా.09.00 టాయ్ స్టోరీ




**హెచ్‌బీవో**
ఉ.08.09 ఘోస్ట్ షిప్
ఉ.09.42 ఫూల్స్ గుడ్
ఉ.11.38 కుంగ్‌ఫు పాండా 2
సా.05.10 ఐపీ మ్యాన్ 3
రా.07.00 ద అకౌంటెంట్






**సోనీ పిక్స్**
ఉ.0626 సెంటర్ స్టేజ్
ఉ.11.26 బ్యాటిల్‌షిప్
మ.01.47 ద ఇంక్రెడిబుల్ హల్క్
సా.06.13 వాటర్‌వరల్డ్
రా.09.00 జురాసిక్ పార్క్



**మా మూవీస్**
ఉ.07.00 పెద్దోడు చిన్నోడు
ఉ.09.00 ఆనంద్
మ.12.00 షాక్
మ.03.00 ఎందుకంటే ప్రేమంట
సా.05.00 సింగం



**జీ సినిమా**
ఉ.07.50 ఆవారా పాగల్ దీవానా
ఉ.10.54 ఐ
మ.02.42 సిర్ఫ్ తుమ్
సా.05.41 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 నామ్ షబానా

## తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.

**సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :**

గదుల వివరాలు:

| | | |
|---|---|---|
| ఉచిత గదులు | – | ఖాళీ లేవు |
| రూ.50 గదులు | – | ఖాళీ లేవు |
| రూ.100 గదులు | – | ఖాళీ లేవు |
| రూ.500 గదులు | – | ఖాళీ లేవు |

**సేవలు**

| | | |
|---|---|---|
| సహస్రదీపాలంకరణ సేవ | – | 250 ఖాళీ ఉన్నాయి |
| వసంతోత్సవం | – | 150 ఖాళీ ఉన్నాయి |
| ఆర్జిత బ్రహ్మోత్సవం | – | 200 ఖాళీ ఉన్నాయి |

**గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ**



## వేములవాడ ఆలయ సమాచారం

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో బుధవారం భక్తుల రద్దీ కొనసాగింది. రాత్రి 8 గంటలకు అందిన సమాచారం మేరకు...

| కాంప్లెక్స్ పేరు | ఖాళీల సంఖ్య | అద్దె రూ. |
|---|---|---|
| అమ్మవారి కాంప్లెక్స్ | 06 | 1,000 |
| నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ | 46 | 750 |
| నందీశ్వర సాధారణ | 42 | 350 |
| రాజేశ్వరపురం ఏసీ | 02 | 750 |
| రాజేశ్వరపురం సాధారాణ | 09 | 350 |
| లక్ష్మీగణపతి | 49 | 250 |
| పార్వతీపురం | 48 | 200 |
| శివపురం | 49 | 150 |
| శంకరపురం | 58 | 50 |

ఆర్జిత సేవలు, లడ్డూ భోగం అందుబాటులో ఉన్నాయి.
**వేములవాడ**



## చికెన్ ధరలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| లైవ్ కోడి | : | 80 | బోన్‌లెస్ | : | 350 |
| చికెన్ | : | 130 | మటన్ కిలో | : | 500 |
| స్కిన్‌లెస్ | : | 160 | | | - కరీంనగర్ |





Padi-Panta

# లాభాల కాకర



పందిర్లకు వేలాడుతున్న కాకరకాయలు

- అధిక ధర పలుకుతున్న కాకరకాయ
- ఆసక్తి చూపుతున్న రైతులు

**జగిత్యాలఅగ్రికల్చర్:** పందిరి జాతి కూరగాయల్లో కాకరకాయకు విశిష్ట స్థానం ఉంది. అధిక దిగుబడినిచ్చే హైబ్రిడ్ రకాలు అందుబాటులో ఉన్నాయి. వాటికి మార్కెట్‌లో అధికధర పలుకుతోంది. దీంతో రైతులకు కాకర సాగు లాభదాయకంగా మారింది.దీనికి ఏడాది పొడవునా డిమాండ్ ఉంటుంది. సరైన సీజన్‌లో పంట రావాలంటే ఇప్పటినుంచే కాకరసాగుకు ఉపక్రమించడం మంచిదంటున్నారు.. సిరిసిల్ల జిల్లా ఉద్యానశాఖాధికారిణి నిరోషా.



నిరోషా

### వాతావరణం

కాకర అధిక ఉష్ణోగ్రత, కాంతిని తట్టుకోదు. పూత సమయంలో అధికఉష్ణోగ్రత ఉంటే మగపూలు ఎక్కువగా రావడమే కాకుండా కాయ తయారీ మందగిస్తుంది. గరపనేలలు, ఎర్ర నేలలు అనుకూలమైనవి. నీరు నిల్వని బరువైన నేలలు అనకూలం.

### ఈ రకాలు అనుకూలం..

కాకరలో తెల్ల, ఆకుపచ్చని కాయలుంటాయి. ఇవి చిన్నగా, పొడవుగా ఉంటాయి. వేసవిలో చిన్న కాయరకాలు, వర్షాకాలంలో పొడవుకాయ రకాలు కాస్తాయి. కాలానికి అనుకూలమైన రకాలను ఎంచుకోవాలి. సాధారణ రకాల్లో పూసాదోవకాసమి, కోయంబత్తూరు లాంగ్, అర్కహరిత, పూసావివేక్, ప్రియ, హైబ్రిడ్ రకాల్లో...ఎంబీటీ హెచ్–101, 102, 104, 107, శ్వేత, ఎన్‌ఎస్– 33, ఎన్‌ఎస్–431,432, బీఐటీ– 711 ఉన్నాయి. సాధారణ రకాలను సాగు చేసే రైతులు బాగా కాసే మొక్కల నుంచి పండుకాయలను సేకరించి, వాటి నుంచి విత్తనాన్ని నాటుకోవాలి.

### ఇలా నాటాలి..

భూమిని 2– 3 సార్లు బాగా దున్ని గుల్లబారేట్లు చేసుకోవాలి. అరు అడుగుల దూరంలో సాళ్లు ఏర్పాటు చేసుకుని, సాళ్లలో ఎకరాకు 6– 8 టన్నుల పశువుల ఎరువును వేసుకోవాలి. ఈ సాళ్లలో 90 సెం.మీ దూరంలో రెండేసి విత్తనాల చొప్పున నాటుకోవాలి. ముందుగా పాదులు చేసుకున్నట్లయితే ఒక్కో పాదుకు 2– 3 కిలోల పశువుల ఎరువు వేసుకోవాలి. ఎకరాకు 50 కిలోల సింగిల్ సూపర్ పాస్ఫేట్ పాదుల్లో పశువుల ఎరువుతో కలిపి వేసుకోవాలి. ఒక్కో పాదులో 2– 3 గింజలను 2 లేదా 3 చోట్ల నాటుకోవాలి. హైబ్రిడ్ రకాలైతే ఒక్క మొక్క, సాధారణ రకాలైతే 2 లేదా 3 మొక్కలను ఒక్కో పాదుకు ఉంచి మిగతావి తీసివేయాలి.

### నీటి యాజమాన్యం

అవసరాన్ని బట్టి 4– 5 రోజులకొకసారి నీరందించాలి. డ్రిప్ పద్ధతిలో నీరు ఇచ్చేప్పుడు రోజుకు పాదుకు 10– 12 లీటర్ల చొప్పున నీరు వాదలాలి. మొక్కవయస్సు, ఎండ తీవ్రతను బట్టి నీరందించాలి. పందిర్లు వేసేముందే అంతర కృషి చేసి కలుపును నివారించాలి. పందిరి వేసిన తర్వాత కలుపు వస్తే వాటిపై 8 మి.లీ గ్లైఫోసేట్, 10 గ్రాముల అమ్మోనియం సల్ఫేట్‌ను లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఎకరాకు 50 కిలోల యూరియా, 30 కిలోల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ ఎరువులను నాటిన 30 రోజుల నుంచి ప్రారంభించి, మూడు భాగాలుగా 25–30 రోజుల వ్యవధిలో పాదుల్లో వేసి నీరు పెట్టాలి. పూత దశలో 10 గ్రాముల మల్టీ–కే మందును లీటర్ నీటికి కలిపి సాయంత్రం పిచికారీ చేయాలి. వేసవిలో ఆడపూల శాతం ఎక్కువగా రావడానికి 2 గ్రాముల బోరాక్స్‌ను లీటర్ నీటికి కలిపి 3– 4 ఆకుల దశ నుంచి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి.

### పందిర్లపై పాకించుట

వెదురు బొంగుల పందిరి వేసి ప్లాస్టిక్ వైరుతో అల్లిన తర్వాత కాకర తీగలను గట్టి దారంతో కట్టి పైకి పాకించాలి. పందిళ్లను కనీసం ఆరు అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసుకోవాలి. కాకర గింజలు విత్తిన 40– 45 రోజులకు పూత ప్రారంభమై కాయ తయారు అవడానికి 12– 15 రోజులవుతుంది. కాయ సైజును బట్టి లేత కాయలను చూసి ముదరకముందే కోసి, మార్కెట్‌కు తరలించాలి. ప్రతి 4– 5 రోజుకోసారి కోయాలి. ఎకరాకు దిగుబడి హైబ్రిడ్ రకాలైతే 6– 8 టన్నులు, సాధారణ రకాలైతే 4– 5 టన్నుల దిగుబడి వస్తుంది.

## భవిష్యం

**మేషం:** పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు తప్పకపోవచ్చు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

**వృషభం:** శ్రమాధిక్యం. పనుల్లో తొందరపాటు. ప్రయాణాలలో అవాంతరాలు. వ్యయ ప్రయాసలు. బంధువులతో తగాదాలు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.



**మిథునం:** చిరకాల స్వప్నం నెరవేరుతుంది. విద్యావకాశాలు. ప్రముఖులతో పరిచయాలు. పలుకుబడి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

**కర్కాటకం:** కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆర్థిక ప్రగతి. పరిచయాలు పెరుగుతాయి. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

**సింహం:** పనుల్లో అవాంతరాలు. వృథా ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళ పరిస్థితి.

**కన్య:** కొన్ని సమస్యలు వేధిస్తాయి. ఆరోగ్యభంగం. ముఖ్యమైన వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. దూరప్రయాణాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు పెరుగుతాయి.

**తుల:** పరిచయాలు పెరుగుతాయి. ఆసక్తికర సమాచారం. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. ఉద్యోగావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

**వృశ్చికం:** కుటుంబ, ఆరోగ్యసమస్యలు. వ్యయప్రయాసలు. ఆదాయానికి మించిన ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహం.

**ధనుస్సు:** చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యజయం. భూములు, వాహనాలు కొంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.

**మకరం:** శ్రమ పెరుగుతుంది. ఆకస్మిక ప్రయాణాలు. ఇంటాబయటా ఒత్తిడులు. దైవ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో నిరాశ.

**కుంభం:** పలుకుబడి పెరుగుతుంది. శుభవార్తలు. వాహనయోగం. చర్చలు ఫలిస్తాయి. వస్తులాభాలు. వ్యాపారాలలో పురోగతి. ఉద్యోగులకు విధుల్లో చికాకులు తొలగుతాయి.

**మీనం:** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల సాయం అందుతుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

– సింహంభట్ల సుబ్బారావు



## చికెన్ (సుగుణ)

| స్కిన్ | స్కిన్‌లెస్ |
|---|---|
| 130 | 140 |



జగిత్యాల జిల్లా కేంద్రంలోని నిజామాబాద్ రహదారి వెళ్లే ప్రాంతంలో చెత్తా చెదారం పడేస్తున్నారు. ఇక్కడ చెత్త వేస్తే రూ.5 వేల జరిమానా విధిస్తామని బల్దియా అధికారులు బోర్డు ఏర్పాటు చేశారు. కానీ ఎవరిపై చర్యలు తీసుకోకపోవడంతో చెత్త డంపింగ్ కొనసాగుతోంది.

### వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346639

# లోపాలు సవరించండి

## ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ

**జగిత్యాల:** గ్రామ తనిఖీల్లో గుర్తించిన లోపాలపై చర్యలు తీసుకుని నివేదిక సమర్పించాలని ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ అన్నారు. జగిత్యాల ఆర్డీవో కార్యాలయంలో ఎంపీడీవోలు, తహసీల్దార్లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామ తనిఖీల ద్వారా క్షేత్ర సిబ్బందిలో చురుకుదనం వచ్చిందని, తనిఖీల్లో గుర్తించిన లోపాలపై వెంటనే పూర్తి నివేదికను ఒకటిగా మార్చి సంబంధిత ఉన్నతాధికారులకు అందించాలని సూచించారు. తనిఖీ రోజున ఉదయం 10 గంటలలోపు ఎంపీడీవో, తహసీల్దార్, మండల ప్రత్యేకాధికారులు ఏఏ గ్రామానికి తనిఖీకి వెళ్తున్నారో షెడ్యూల్ సమర్పించాలన్నారు. తనిఖీకి సంబంధించి ఇచ్చిన ప్రొఫార్మాలో నివేదిక సమర్పించాలన్నారు. వైద్యం, విద్య, అంగన్‌వాడీ, పెట్రోల్‌బంక్, చౌకధరల దుకాణాలను తనిఖీ చేపట్టాలన్నారు. కాన్ఫరెన్స్‌లో డీఆర్వో శ్యామ్‌ప్రకాశ్, డీఆర్డీఏ పీడీ అరుణశ్రీ, కనుకయ్య, హార్టికల్చర్ అధికారి ప్రతాప్‌సింగ్, మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్ పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ఇన్‌చార్జి జేసీ ముషారఫ్ ఫారూఖీ

**పర్యావరణాన్ని పరిరక్షించాలి**

పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అందరూ మొక్కలు నాటాలని ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ ముషరఫ్ ఫారూఖీ కోరారు. పట్టణంలోని శక్తి రైస్‌మిల్లులో బుధవారం ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరూ మొక్కలు నాటాలని కోరారు. అనంతరం రైస్‌మిల్లును పరిశీలించారు. ఆయన వెంట హరికిరణ్, సత్యనారాయణ, మాధవి ఉన్నారు.

**రాయికల్:** పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు కృషి చేయాలని డీఈవో వెంకటేశ్వర్లు అన్నారు. రాయికల్‌లోని గ్రీన్‌వుడ్ పాఠశాల ఆధ్వర్యంలో బుధవారం హరితహారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మహేశ్, హెచ్‌ఎం రాజేశ్ పాల్గొన్నారు.

**మొక్కలు ఎండిపోకుండా చూడాలి**

**సారంగాపూర్:** హరితహారంలో నాటిన మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హరితహారం మండల ప్రత్యేకాధికారి, డీఎఫ్‌వో రమేశ్ సూచించారు. నాగునూర్, లచ్చక్కపేట గ్రామంలో బుధవారం వాటర్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వసంతతో కలిసి గ్రామంలో ఉపాధిహామీ పథకంలో ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాలను, పాఠశాలలను, రేషన్ షాప్‌లను తనిఖీ చేశారు. పెంబట్ల గ్రామంలోని రెండు పెట్రోల్ బంక్‌ల్లో పెట్రోల్, డీజిల్ నాణ్యతను పరిశీలించారు. కోనాపూర్ గ్రామంలోని సింగిల్‌విండో భవనం వద్ద మొక్కలు నాటారు.

## మూడు గ్రామాల్లో గ్రీన్‌డే



**మేడిపెల్లి(వేములవాడ):** మండలంలోని కొండాపూర్, కట్లకుంట, దమ్మన్నపేట గ్రామాల్లో బుధవారం గ్రీన్‌డేతోపాటు గ్రామ తనిఖీ కార్యక్రమం జరిగింది. ఆయా గ్రామాలలో మొక్కలకు నీరు పోయడంతోపాటు ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, రేషన్‌షాపులను తనిఖీ చేశారు. మిగతా గ్రామాలలో మొక్కలకు నీరుపోసే కార్యక్రమాన్ని చేపట్టారు.

## గ్రామ సందర్శన

**బీర్‌పూర్:** మండలంలోని రేకులపల్లి, కొల్వాయి గ్రామాల్లో తహసీల్దార్ రాజేందర్ బుధవారం గ్రామసందర్శన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను, ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలను సందర్శించి వివరాలను నమోదు చేసుకున్నారు. కొల్వాయిలోని పెట్రోల్ బంకులో తనిఖీలు చేసి వినియోగదారులకు నాణ్యమైన ఇంధనాన్ని అందించాలని యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండలపరిషత్ సూపరింటెండెంట్ వేణుమాధవ్, సర్పంచులు రంగు సులోచన, బాల్సాని లచ్చవ్వ, ఎంపీటీసీలు చెట్లజల, జక్కినపల్లి భూమరావు, వీఆర్వో సంజీవ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో వాటర్ డే

**బీర్‌పూర్:** మండలంలోని అన్నిగ్రామాల్లో బుధవారం వాటర్‌డే నిర్వహించారు. వివిధశాఖల అధికారులు, ఉపాధికూలీలు మొక్కలకు నీళ్లు పోశారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి అనూష, పీఆర్ ఏఈ రాజమల్లయ్య, ఏఈవోలు యాస్మిన్, సందీప్, ఐకేపీ సీసీ తిరుపతి, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

**రాయికల్:** మండలంలోని మూటపల్లి, కొత్తపేట, జగన్నాథపూర్ గ్రామాల్లో బుధవారం గ్రామ తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ, సాక్షర భారత్ కేంద్రాలను, ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించారు. కార్యక్రమంలో డీఈవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ చంద్రప్రకాశ్, ఎంపీడీవో శివాజీ పాల్గొన్నారు.

## న్యూస్ బాక్స్

### టేకు మొక్కలు పంపిణీ

**బీర్‌పూర్:** హరితహారంలో భాగంగా మండలంలోని తుంగూర్ గ్రామంలో అధికారులు బుధవారం టేకు మొక్కలు పంపిణీ చేశారు. రైతులు తమ పొలం గట్లపై నాటుకోవడానికి టేకు మొక్కలను పంపిణీ చేసినట్లు వ్యవసాయాధికారి అనూష పేర్కొన్నారు. కొల్వాయి గ్రామంలో ఉపాధికూలీలు అటవీప్రాంతంలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో సర్పంచులు ముక్క శంకర్, రంగు సులోచన, ఏఈవో యాస్మిన్, పంచాయతీ కార్యదర్శి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

### బతుకమ్మ చీరెలు అందరికీ అందాలి

**జగిత్యాల:** బతుకమ్మ చీరెలు అర్హులైన ప్రతీ మహిళకు అందేలా చూడాలని మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి అన్నారు. రేషన్‌షాపుల యజమానులతో మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తెల్లరేషన్‌కార్డులో పేరు ఉండి 18 ఏళ్లు నిండినవారికి బతుకమ్మ చీరెలు అందజేస్తున్నారని, రేషన్ షాపుల నిర్వాహకులు జాబితా ఆధారంగా కౌన్సిలర్ల ఆధ్వర్యంలో వార్డుల్లో పంపిణీ చేయాలన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్ సిరాజొద్దీన్ మన్సూర్, కమిషనర్ సంపత్‌కుమార్, తహసీల్దార్లు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

### కేజీబీవీ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమావేశం

**జగిత్యాలటౌన్:** జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో కస్తూరిబా గాంధీ విద్యాలయ కాంట్రాక్ట్ ఉద్యోగులు బుధవారం సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పద్మ, గోర్రె లక్ష్మి మాట్లాడుతూ జూలై 26న ధర్మపురి కేజీబీవీలో పనిచేసే వంట మనిషి గొర్జి రమాదేవి మరణానికి కారణం ప్రిన్సిపల్ నిర్లక్ష్యమేనని, వెంటనే ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకుని బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. సెప్టెంబర్ 6న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తామన్నారు.కార్యక్రమంలో డెమోక్రటిక్ ఫోరం జిల్లా అధ్యక్షుడు కూర్మాచలం మహేశ్, సుధీర్, రాధ, లక్ష్మి, జలజ, రమ్య, వెంకటేశ్, జమున, చిలుకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ తాగునీరు



**జగిత్యాల రూరల్:** నియోజకవర్గంలోని ఇంటింటికీ రక్షిత మంచినీరు అందించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అన్నారు. మండలంలోని అంబారిపేట గ్రామంలో మిషన్ భగీరథ రక్షిత మంచినీటి వాటర్‌ట్యాంక్ నిర్మాణానికి బుధవారం ఆయన భూమిపూజ చేశారు. ప్రతీ గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో కమ్యునిటీ భవనాలకు, రహదారులకు ప్రత్యేక నిధులు వెచ్చించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఊరెడి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు గంగం మహేశ్, ఎంపీటీసీ సిరికొండ లక్ష్మి పాల్గొన్నారు.

## స్కౌట్స్ క్రమశిక్షణతో పనిచేయాలి

**జగిత్యాల:** స్కౌట్స్ క్రమశిక్షణ, పట్టుదల, అంకిత భావంతో శ్రమిస్తూ సామాజిక సేవలో ముందుండాలని స్కౌట్ రాష్ట్ర కార్యదర్శి ఎ.చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలోని కేజీఆర్ పబ్లిక్ స్కూల్‌లో తెలంగాణ స్కౌట్ రాష్ట్ర చీఫ్ కమిషనర్ కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు నాలుగు రోజు తతీయ సోపాన్ స్కౌట్ టెస్ట్ క్యాంప్‌లో మాట్లాడారు. సేవలో రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని సూచించారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి జాన్‌శామ్యూల్ మాట్లాడుతూ స్కౌట్స్ అన్ని మెలకువలు పాటిస్తూ ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ట్రైనింగ్ కమిషనర్ కె.భగవంతరావు, కొలగాని మధుసూదన్, జిల్లా కమిషనర్ హరిచరణ్‌రావు, రామిరెడ్డి, షరీఫ్ అహ్మద్, వెంకటేశ్వర్లు, నాగరాజు, గంగారెడ్డి, నారాయణ, రవీంద్రనాథ్, భూమారెడ్డి, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

## లోకల్ వాయిస్

### పిచ్చిమొక్కలు తొలగించాలి



జగిత్యాల జిల్లాలోని రహదారులకు ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. మూలమలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడంలేదు. దీంతో తరచూ ప్రమాదా లు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి రోడ్లకు ఇరువైపులాఉన్న పిచ్చిమొక్కలను తొలగించాలి.

– అటుకుల జాన్సన్, జగిత్యాల

# పాల ప్రాసెసింగ్ పరిశ్రమ కోసం ప్రతిపాదనలు

- రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌రావు

**జగిత్యాలఅగ్రికల్చర్:** పాల ప్రాసెసింగ్ పరిశ్రమను కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్, కరీంనగర్ పాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ రాజేశ్వర్‌రావు అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో బుధవారం ఆమ్ ఆద్మీ బీమా యోజన, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లకు సంబంధించిన చెక్కులను పంపిణీ చేశారు. 5లక్షల లీటర్ల సామర్థ్యంతో పాల పదార్థాల తయారీకి కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 84 మంది పాల ఉత్పత్తిదారులు చనిపోగా, వారికి రూ.43.50లక్షలను అందించామని చెప్పారు. ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన మెట్‌పల్లి మండలం చిట్టాపూర్, జగిత్యాల మండలం పోరండ్ల గ్రామ విద్యార్థులకు రూ.11వేలు అందించామన్నారు. పాల ఉత్పత్తిలో రాష్ట్రంలో కరీంనగర్ పాల ఉత్పత్తిదారుల సంఘం నెంబర్ వన్ స్థానంలో ఉందని చెప్పారు. కరీంనగర్ పాల ఉత్పత్తిదారుల సంఘం ఎండీ పి.శంకర్‌రెడ్డి, డైరెక్టర్లు ఎం.ప్రభాకర్‌రావు, భారతి, జగిత్యాల మేనేజర్ రవీందర్‌రావు, అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మిపతి పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న రాజేశ్వర్‌రావు

### పాడి రైతుల అభివృద్ధే ధ్యేయం

**రాయికల్(జగిత్యాల):** పాడి రైతుల అభివృద్ధే ధ్యేయంగా కరీంనగర్ డెయిరీ పని చేస్తోందని రాజేశ్వర్‌రావు అన్నారు. రాయికల్ మండలకేంద్రంలో కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రాయికల్ మండలంలో 36 మందికి మంగళసూత్రాలను అందజేసినట్లు పేర్కొన్నారు. సర్పంచ్ రాజరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## గెస్ట్ లెక్చరర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

సమాచారం

**శాతవాహనయూనివర్సిటీ:** మహిళ డిగ్రీ, పీజీ కళాశాలలో తరగతులు బోధించేందుకు గెస్టు లెక్చరర్ల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జి.శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ ఇంగ్లిష్–2, కంప్యూటర్ సైన్సు–2, ఫిజిక్స్–1, కామర్స్–1, బీబీఎం–1 ఖాళీలతోపాటు పీజీ బాటనీ, ఎకానమిక్స్‌లో రెండు చొప్పున, జువాలజీ, కెమిస్ట్రీలో ఒకటి చొప్పున ఖాళీలున్నాయని చెప్పారు. 55 శాతం పీజీ మార్కులతో అనుభవం, అర్హతలున్న అభ్యర్థులు సెప్టెంబర్ 4 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సెప్టెంబర్ 6న ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు.

## నేటి నుంచి సమ్మేళనం

**కరీంనగర్‌రూరల్:** కరీంనగర్ మండలం బొమ్మకల్‌లోని చల్మెడ ఆనందరావు మెడికల్ కళాశాలలో గురువారం నుంచి మూడు రోజులపాటు జాతీయ వైద్య విద్యార్థుల సమ్మేళన సదస్సు నిర్వహించనున్నట్లు నిర్వాహక అధ్యక్షుడు రేవంత్ షణ్ముఖ తెలిపారు. గురువారం సాయంత్రం 6గంటలకు కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ బి.కరుణాకర్‌రెడ్డి, రాష్ట్ర వైద్య మండలి చైర్మన్ రవీంద్రారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించే ఈ సదస్సులో నిమ్స్ గుండె వైద్య నిపుణుడు శేషగిరిరావు, కెయిమ్స్ చైర్మన్ చల్మెడ లక్ష్మినర్సింహారావు, డైరెక్టర్ సూర్యనారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ సురేందర్, వైస్ ప్రిన్సిపాల్ అనిత, ఆస్పత్రి సూపరింటెండెంట్ వాసీంఅలీ, ఫార్మా కాలేజ్ ప్రొఫెసర్ సామ్ పవన్ పాల్గొంటారని వివరించారు.

# ‘రజాకార్ల పాలన తలపిస్తున్న కేసీఆర్’

**ధర్మారం(చొప్పదండి):** ముఖ్యమంత్రి కేసీఆర్ రజాకార్ల పాలనను తలపిస్తున్నాడని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం, కులసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గజ్జెల కాంతం అన్నారు. ధర్మారం పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం వస్తే ప్రజాస్వామ్యం ఉంటుందని భావించిన ప్రజలకు ఆనాటి రజాకార్ల పాలనను గుర్తు చేస్తోందని ఆరోపించారు. కుల సంఘాల హక్కులను కాలరాసేందుకు, అణగారిన కులాలను అణచివేసేందుకే కేసీఆర్ ముఖ్యమంత్రిగా వచ్చాడన్నారు. చీఫ్‌విప్‌గా ఈశ్వర్ దళితుల సంక్షేమాన్ని ఏనాడూ పట్టించుకోలేదని అన్నారు. టీఆర్‌ఎస్ నియంత పాలనను అన్ని వర్గాల ప్రజలు గమనిస్తున్నారని, ప్రజల చేతిలో పతనం తప్పదన్నారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొల్లం మల్లేశం, సుద్దాల లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బొంకూరి సురేందర్‌సన్నీ, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి సముద్రాల అజయ్, అధ్యక్షుడు మేడి మహేష్, ప్రధాన కార్యదర్శి ఎరోళ్ల ప్రశాంత్, నియోజకవర్గ నాయకులు సుంచు మల్లేశం, రెడ్డమల్ల సత్యం, లక్ష్మణ్, మామిడిశెట్టి కృష్ణ పాల్గొన్నారు.

# బక్రీద్ సందర్భంగా దారి మళ్లింపు చర్యలు

సీపీ కమలాసన్‌రెడ్డి

**కరీంనగర్‌క్రైం:** బక్రీద్ పర్వదినం సందర్భంగా సెప్టెంబర్ 2న కరీంనగర్‌లో దారి మళ్లింపు చర్యలు తీసుకున్నామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ కమలాసన్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముస్లిం సోదరుల ప్రార్థనకు అసౌకర్యం కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.

- జగిత్యాల నుంచి వచ్చే వాహనాలు రేకుర్తి క్రాస్‌రోడ్డు, శాతవాహన యూనివర్సిటీ, చింతకుంట, పద్మనగర్ మీదుగా బస్టాండ్ చేరుకోవాలి.
- చొప్పదండి వైపు నుంచి వచ్చే వాహనాలు నాఖా చౌరస్తా, పెద్దపల్లి పైవంతెన, బద్దం ఎల్లారెడ్డి విగ్రహం, గణేశ్‌నగర్ బైపాస్ రోడ్డు, అంబేద్కర్ స్టేడియం, భగత్‌నగర్, ప్రశాంత్ లాడ్జీ మీదుగా బస్టాండ్ చేరుకోవాలి.
- పెద్దపల్లి, గోదావరిఖని వైపు నుంచి వచ్చే వాహనాలు బద్దం ఎల్లారెడ్డి విగ్రహం గణేశ్‌నగర్ బైపాస్ రోడ్డు, అంబేద్కర్ స్టేడియం, భగత్‌నగర్, ప్రశాంత్ లాడ్జీ మీదుగా బస్టాండ్ చేరుకోవాలి.
- హైదరాబాద్, వరంగల్ నుంచి వచ్చే వాహనాలు గణేశ్‌నగర్ బైపాస్, అంబేద్కర్ స్టేడియం, భగత్‌నగర్, ప్రశాంత్ లాడ్జీ మీదుగా బస్టాండ్ చేరుకోవాలి.
- హైదరాబాద్, వరంగల్ నుంచి వస్తూ పెద్దపల్లి, గోదావరిఖని, చొప్పదండి వైపు వెళ్లే వాహనాలు బద్దం ఎల్లారెడ్డి విగ్రహం, పెద్దపల్లి పైవంతెన, నాఖా చౌరస్తా మీదుగా వెళ్లాలి.
- హైదరాబాద్, వరంగల్ నుంచి వస్తూ జగిత్యాల, సిరిసిల్ల వైపు వెళ్లే వాహనాలు ఎన్టీఆర్ విగ్రహం, పద్మనగర్ బైపాస్ రోడ్డు, చింతకుంట క్రాస్ రోడ్డు, శాతవాహన యూనివర్సిటీ, రేకుర్తి క్రాస్ రోడ్డు మీదుగా వెళ్లాలి.
- సిరిసిల్ల వైపు నుంచి వస్తూ చొప్పదండి, పెద్దపల్లి, గోదావరిఖని, హైదరాబాద్, వరంగల్ వైపు వెళ్లే వాహనాలు పద్మానగర్ బైపాస్ రోడ్డు, ఎన్టీఆర్ విగ్రహం, బద్దం ఎల్లారెడ్డి విగ్రహం, పెద్దపల్లి పైవంతెన, నాఖా చౌరస్తా మీదుగా వెళ్లాలి.
- 2న ఉదయం 7 గంటల నుంచి ముస్లిం సోదరులు ప్రార్థనలు చేసేవరకూ ఈ మళ్లింపు ఉత్తర్వులు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

# సమస్యలపై చర్చించకుండా సభ ముగిస్తారా..?

- ఇది సభ్యులను అగౌరవపరచడమే..
- సీఎల్పీ ఉప నేత, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

**సారంగాపూర్(జగిత్యాల):** కొత్తగా ఏర్పడ్డ జిల్లాలతోపాటు పాత కరీంనగర్ జిల్లాలో సమస్యలు చాలా ఉన్నాయి.. జిల్లా పరిషత్ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించాల్సిన అంశాలను పరిగణలోకి తీసుకోకుండా మిషన్ భగీరథ పేరుతో సమావేశాన్ని ముగించడం జిల్లా పరిషత్ సమావేశంలో పాల్గొన్న సభ్యులను అగౌరవపరచడమేనని సీఎల్పీ ఉప నేత, జగిత్యాల ఎమ్మెల్యే టి.జీవన్‌రెడ్డి అన్నారు. మండలంలోని రేచపల్లి గ్రామంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. మంగళవారం పూర్వ కరీంనగర్ జిల్లా పరిషత్ సమావేశంలో ఎజెండాలో పొందుపరచిన 30 అంశాల్లో కేవలం వ్యవసాయం, వైద్యంపై చర్చ జరిపి, ఎజెండాలోని 28 అంశాలపై ఎలాంటి చర్చ లేకుండా సభను ముగించారన్నారు. ఎంఎన్ఆర్ఈజీఎస్ కింద గ్రామాలు, పట్టణాల్లో నిర్మించిన సీసీ రోడ్ల పనులు పూర్తయి 5 నెలలవుతోందని, ఇప్పటికి చేసిన పనుల్లో సగం మాత్రమే బిల్లులు చెల్లించారని, మిగిలిన బిల్లులు అందక పనులు చేసినవారు ఇబ్బంది పడుతున్నారన్నారు. సెప్టెంబర్ నుంచి రాష్ట్రంలోని రోడ్లపై గుంతలు కనిపించవని ముఖ్యమంత్రి స్పష్టం చేశారని, పంచాయతీరాజ్ శాఖ వద్ద ఒక్క రూపాయి లేకపోవడంతో గ్రామాల్లో రోడ్ల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. జెడ్పీటీసీ భూక్య సరళ, సారంగాపూర్, జగిత్యాల వైస్ ఎంపీపీలు కొండ్ర రాంచంద్రారెడ్డి, గంగం మహేష్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఇబ్రహీం, మండల కాంగ్రెస్ ప్రచార కమిటీ అధ్యక్షుడు గుడిసె జితేందర్, మాజీ సర్పంచ్ మోత్కూరి ప్రసాద్ పాల్గొన్నారు.



## జాతీయ పోటీలకు నవోదయ విద్యార్థులు

స్పోర్ట్స్

**చొప్పదండి:** చొప్పదండిలోని జవహర్ నవోదయ విద్యార్థులు ఇటీవల జరిగిన రీజనల్ స్థాయి క్రీడాపోటీల్లో సత్తా చాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 26 నుంచి 3రోజులపాటు రీజనల్ స్థాయి పోటీలు జరగగా.. ఖోఖో పోటీల్లో 54 నోవదయల పరిధిలోని 410 మంది విద్యార్థులు పాల్గొన్నారు. బాలికల విభాగంలో అండర్ 14, అండర్ 17, అండర్ 19 విభాగాల్లో కరీంనగర్ క్లస్టర్ విద్యార్థులు విజేతలుగా నిలిచి ఓవరాల్ చాపియన్‌షిప్ గెలుచుకున్నారు. బాలుర విభాగంలోనూ అండర్ 19 విజేతగా, అండర్ 17 రన్నరప్‌గా నిలిచారు. వచ్చే నెల 5నుంచి అస్సాంలోని కోక్‌రాజ్ ఆగ్ జిల్లా నవోదయలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు పాల్గొననున్నారు.

ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రికార్డు స్థాయిలో కేవలం తొమ్మిది నెలల్లోనే పూర్తిచేసిన భక్తరామదాసు ప్రాజెక్టు సైతం పాలేరు రిజర్వాయర్‌పై నిర్మించిందే. దీన్ని సీఎం కేసీఆర్ స్వయంగా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు ద్వారా నాలుగు మండలాల పరిధిలోని 70 వేల ఎకరాలకు సాగునీరు అందుతోంది.


**పాలేరు నిండాలంటే కావాల్సిన నీరు: 0.7 టీఎంసీలు**

**ప్రాజెక్ట్ రిపోర్టు**

- 18,000 ఎకరాలు.. రిజర్వాయర్ వైశాల్యం
- 23 అడుగులు పూర్తిస్థాయి నీటిమట్టం
- 2.55 టీఎంసీలు నీటి నిలువ సామర్థ్యం
- 18.75 అడుగులు ప్రస్తుత నీటిమట్టం

# పాలేరు.. పరవళ్లు

**ఖమ్మం జిల్లాలోని 16 మండలాల పరిధి ఆయకట్టుకు జీవం**



ఖమ్మం జిల్లా నుంచి వాకెపల్లి హన్మంతరెడ్డి :

పాలేరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఖమ్మం జిల్లాలోని 16 మండలాల ప్రజలకు జీవనాధారం. మత్స్యసంపదకు నెలవు. నాగార్జునసాగర్ ఎడమ కాలువను పాలేరుతోనే అనుసంధానం చేశారు. జిల్లాలో సాగర్ రెండో జోన్ ఇక్కడి నుంచే ప్రారంభమవుతుంది. ఖమ్మం నగర ప్రజలతోపాటు వందలాది గ్రామాల ప్రజల దాహార్తిని పాలేరు రిజర్వాయర్ తీరుస్తున్నది.

### లక్షలాది ఎకరాలకు సాగునీరు




పాలేరు రిజర్వాయర్ నుంచి ఎడమ కాలువ ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు. జిల్లాలో 16 మండలాల్లో 80 కిలోమీటర్ల మేర కాలువను నిర్మించారు. దీని ఆయకట్టు పరిధిలో 2.80 లక్షల ఎకరాల్లో వరి, మరో 3 లక్షల ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగవుతున్నాయి. పాలేరు పాతకాలువ ద్వారా కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లో వరి, చెరకు పంటలకు నీరిస్తున్నారు.

### గేట్లు ప్రత్యేకం




ఇక రిజర్వాయర్‌కు ఏర్పాటు చేసిన గేట్లు ప్రత్యేకం. రిజర్వాయర్ నిండితే దానికి ఎటువంటి ప్రమాదం లేకుండా వాటంతట అవే పడిపోయేలా ఫాలింగ్ గేట్లు అమర్చారు.


**కొన్నాళ్లుగా కష్టాలు:** సాగర్ ప్రాజెక్టుకు అనుసంధానంగా ఉన్న పాలేరు రిజర్వాయర్‌కు కొన్నేళ్లుగా సాగర్ జలాలు సకాలంలో చేరకపోవడంతో జిల్లాలోని సాగర్ ఆయకట్టు రైతాంగం ఇబ్బంది పడుతోంది. వర్షాభావ పరిస్థితుల కారణంగా సాగర్ పూర్తిస్థాయిలో నిండక పాలేరుకు నీళ్లు రావడం లేదు. దీంతో రబీకి క్రాప్ హాలీడే ప్రకటించిన సందర్భాలున్నాయి.




పట్టుబడిన గంజాయి కేజీల్లో..




జీఆర్‌పీ పరిధిలో కేసుల నమోదు






**గాడి మే గంజాయ్..**

- ఒడిశా నుంచి తెలుగు రాష్ట్రాలకు రవాణా
- రైళ్లలో నిరంతర తరలింపు
- రవాణాకు ప్రొఫెషనల్స్‌ను వినియోగిస్తున్న వైనం
- వరుస పట్టివేతలు.. నార్కొటిక్స్ విభాగం ఆరా!



భువనేశ్వర్ నుంచి ముంబై వెళ్లే కోణార్క్, సంబల్‌పూర్, నాగావళి, లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు నిత్యం ప్రయాణిస్తున్నారు. సాధారణ ప్రయాణికుల తరహాలో రైళ్లలో ఎక్కుతూ ట్రావెల్ బ్యాగుల్లో కేజీల కొద్దీ గంజాయిని తరలిస్తున్నారు. ఒక్క ట్రిప్పు గంజాయి సరఫరా చేస్తే రూ.2 వేల నుంచి రూ.10 వేల వరకు ట్రాన్స్‌పోర్టర్లకు గంజాయి వ్యాపారులు ఇస్తున్నారు. దీంతో ఒడిశాలో ఈ తరహా ట్రాన్స్‌పోర్టర్లు ఎక్కువయ్యారు. తక్కువ సమయంలో ఎక్కువ సంపాదన వస్తుండడంతో వరంగల్ నగరానికి చెందిన కొందరు కూడా ట్రాన్స్‌పోర్టర్ అవతారం ఎత్తారు.

# గంజాయ్ ఎక్స్‌ప్రెస్..

*ఇటీవల తెలంగాణ సర్కార్ గంజాయి, డ్రగ్స్ అక్రమ వ్యాపారంపై కన్నెర్ర చేయడంతో రైళ్లలో గంజాయి రవాణా చేస్తున్న వారు వరుసగా అరెస్టు అవుతున్నారు.*



వరంగల్ నుంచి అలువాల సదాశివుడు:

మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం జోరుగా సాగుతోంది. హైదరాబాద్‌తోపాటు తెలుగు రాష్ట్రాల్లోని ద్వితీయ శ్రేణి పట్టణాలకు సైతం గంజాయి, డ్రగ్స్ వంటివి ఈజీగా చేరిపోతున్నాయి. ఇప్పటికే వేల సంఖ్యలో యువత మత్తుకు బానిస కావడంతో అక్రమార్కులు వ్యాపారాన్ని మరింత విస్తరిస్తున్నారు. అయితే ముఖ్యంగా ఒడిశా నుంచి నిత్యం వందల కేజీల గంజాయి తెలుగు రాష్ట్రాలకు చేరిపోతున్నట్టు ఇటీవల పట్టివేతలను చూస్తే తెలుస్తోంది. ఒడిశా రాష్ట్రంతోపాటు, ఆంధ్రప్రదేశ్ విశాఖ ఏజెన్సీలోని మారుమూల ప్రాంతాల్లో పండించిన గంజాయి పంటను శుద్ధి చేసి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ముంబైలకు తరలిస్తున్నారు. ఒడిశా నుంచి విశాఖపట్నం, విజయవాడ, కాజీపేట మీదుగా వచ్చే రైళ్లలో గంజాయి రవాణా నిత్యకృత్యమైంది.

**పెరుగుతున్న పట్టివేతలు:** జనవరి నుంచి ఇప్పటివరకు 14 కేసులు నమోదవగా 386 కిలోల గంజాయి పట్టుపడింది. జూలైలో నాలుగు కేసుల్లో వంద కిలోలకుపైగా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పెద్ద మొత్తంలో గంజాయి పట్టుబడుతున్నందున ఈ మార్గం గుండా సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న రైళ్లలో తనిఖీలు నిర్వహిస్తే మేలు.

### ఏసీ బోగీల్లోనూ..

గంజాయి రవాణా చేసే ట్రాన్స్‌పోర్టర్లు మొదట్లో జనరల్ బోగీల్లో ఎక్కువగా ప్రయాణించే వారు. జీఆర్‌పీ తనిఖీల్లోనూ జనరల్ బోగీల్లోనే గంజాయి ఆనవాళ్లు కనిపించేవి. కానీ గత కొద్ది రోజులుగా స్లీపర్‌క్లాస్, ఏసీ తరగతుల్లోనూ గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు పట్టుబడుతుండటంతో రైల్వే వర్గాలు కలవరపడుతున్నాయి. తప్పని పరిస్థితిలో అన్ని బోగీల్లోనూ క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు.

### 'కోణార్క్'లో నిత్యం!

వరంగల్‌కు చెందిన గంజాయి ట్రాన్స్‌పోర్టర్లను విచారించడం ద్వారా రవాణా తీరుతెన్నులు వెలుగుచూశాయి. ఉత్తర, దక్షిణ భారతదేశానికి సెంటర్ పాయింట్‌గా కాజీపేట రైల్వే సబ్ డివిజన్ ఉంది. ఒడిశా, ఏపీ, తమిళనాడు రాష్ట్రాల మీదుగా నార్త్ ఇండియాకు వెళ్లే రైళ్లు ఈ మార్గం ద్వారానే వెళ్లాలి. దీంతో ఈ మార్గాన్నే గంజాయి స్మగ్లర్లు ఎన్నుకొని సరఫరా చేస్తున్నట్లు తెలిసింది. ఈ మార్గంలో ఒడిశా నుంచి విజయవాడ, వరంగల్, హైదరాబాద్ మీదుగా ముంబై వెళ్లే రైళ్లలో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ఒక్కటే ప్రతీరోజు ప్రయాణిస్తుంది. మిగిలిన రైళ్లు వీక్లీ, బైవీక్లీగా ఉన్నాయి. దీంతో స్మగ్లర్లు గంజాయి రవాణాకు కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌ను అధికంగా ఉపయోగించుకుంటున్నారు.

### కుటుంబ సభ్యులుగా నటిస్తూ..



విశాఖపట్నం– విజయవాడ– కాజీపేట– బల్లార్షా రైల్వే మార్గం గంజాయి అక్రమ రవాణాకు కారిడార్‌గా మారింది. సాధారణ ప్రయాణికుల మాదిరిగా రైలెక్కి బ్యాగుల్లో గంజాయి సరఫరా చేస్తున్నారు. తరలించాల్సిన గంజాయి ఎక్కువగా ఉంటే స్త్రీ, పురుషులు కుటుంబ సభ్యుల్లా నటిస్తూ నాలుగైదు బ్యాగుల్లో తరలిస్తున్నారు. గంజాయి రవాణా వ్యవస్థీకృతం కావడంతో జీఆర్‌పీ సిబ్బంది విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఫలితంగా కోణార్క్‌లో నిత్యం ట్రాన్స్‌పోర్టర్లు పట్టుబడుతున్నారు.

**గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు ఉపయోగిస్తున్న రైళ్లు : కోణార్క్, లోకమాన్య తిలక్, సంబల్‌పూర్, నాగావళి ఎక్స్‌ప్రెస్ రైళ్లు..**

## కరీంనగర్

# సౌకర్యాల కొరత

**టవర్‌సర్కిల్(కరీంనగర్):** కరీంనగర్ ఉమ్మడి మండలంలో 4 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. నగరంలోని మోర్తాజ్‌ఖాన్ ఏరియా, కట్టరాంపూర్, బుట్టి రాజారాం కాలనీలతో పాటు కొత్తపల్లి మండల కేంద్రంలో పీహెచ్‌సీలు ఏర్పాటు చేశారు.

### పెరుగుతున్న రోగుల సంఖ్య...

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వస్తుండడంతో రోగుల తాకిడి కూడా పీహెచ్‌సీలకు పెరిగింది. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పీహెచ్‌సీలు పనిచేస్తున్నాయి. ప్రతి రోజు ఒక్కో పీహెచ్‌సీకి 100కు పైగా రోగులు వస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. అయితే సరిపడా సౌకర్యాలు లేకపోవడంతో సెలయిన్ ఎక్కించేందుకు, ఇంజక్షన్ చేసేందుకు ఇబ్బందిగా మారుతోంది. రోగుల సంఖ్య పెరిగినప్పటికీ సెలాయిన్స్, ఆంటిబయోటిక్స్ కొరత ఉంది. ఆసుపత్రి పరిసరాలు బాగానే ఉన్నా టాయిలెట్లు కంపు కొడుతున్నాయి. పరిశుభ్రత లోపించినట్లు రోగులు చెబుతున్నారు.

# సమస్యల ఆస్పత్రులు

## జగిత్యాల



రాయికల్‌లోని 30 పడకల ఆస్పత్రి

**జగిత్యాల:** జగిత్యాల నియోజకవర్గంలోని పీహెచ్‌సీల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ముఖ్యంగా ఈ ఆస్పత్రుల్లో సిబ్బంది కొరతతో ప్రజలకు మెరుగైన వైద్యం అందడం లేదు. గ్రామీణ ప్రాంతంలోని ప్రజల కోసం ప్రభుత్వం పీహెచ్‌సీలను ఏర్పాటు చేసినప్పటికీ సిబ్బందిని ఏర్పాటు చేయకపోవడంతో ఇబ్బందికరంగా మారింది. జగిత్యాల నియోజకవర్గంలో మూడు పీహెచ్‌సీలు ఉన్నాయి. కల్లెడ, సారంగాపూర్ మండల కేంద్రంలో, రాయికల్ మండల కేంద్రంలో పీహెచ్‌సీలు ఉన్నాయి. ఇందులో సారంగాపూర్ మండలంలో 24/7 ఆస్పత్రి కాగా రాయికల్ 30 పడకల ఆస్పత్రి కలిగి ఉంది. కల్లెడ ఆస్పత్రిలో ముగ్గురు వైద్యులుండాల్సి ఉండగా ఒక్కరే ఉన్నారు. మొత్తం 12 సబ్ సెంటర్లలో సబ్‌సెంటర్లు ఉన్నాయి. ఇద్దరు ఏఎన్‌ఎంలు ఖాళీగా ఉన్నాయి. ఐదుగురు సూపర్‌వైజర్లకు ఇద్దరే ఉన్నారు. సారంగాపూర్ మండల కేంద్రంలోని 27/7 ఆస్పత్రిలో ఇద్దరు డాక్టర్లు ఉండాల్సి ఉండగా ఒక డాక్టరే ఉన్నారు. 16 మంది ఏఎన్‌ఎంలు ఉండాల్సి ఉండగా నలుగురు ఖాళీగా ఉన్నారు. హెల్త్ అసిస్టెంట్లు పోస్టులు మూడు ఖాళీగా ఉన్నాయి. ఇది 24 గంటలు ఉండే ఆస్పత్రి కావడంతో దీనికి నిత్యం 30–40 మంది రోగులు వివిధ గ్రామాల నుంచి వస్తుంటారు. వైద్యులు లేకపోవడంతో నర్సులే చిన్నపాటి వైద్యం చేసి మందులు అందజేస్తారు. రాయికల్ పీహెచ్‌సీ 30 పడకల ఆస్పత్రి కావడంతో రోగుల తాకిడి ఎక్కువగా ఉంది. ఇందులో ఐదుగురు డాక్టర్లు ఉండాల్సి ఉండగా రెండు ఖాళీగా ఉన్నాయి. రెండు ఏఎన్‌ఎంలు ఖాళీగానే ఉన్నాయి.



కొత్తపల్లి పీహెచ్‌సీ

# వైద్యం...

పీహెచ్‌సీల్లో వెక్కిరిస్తున్న వైద్యుల కొరత

అందుబాటులో లేని సిబ్బంది

భయపెట్టిస్తున్న సీజనల్ వ్యాధులు

పెరుగుతున్న రోగుల సంఖ్య

ముందు చూపులేని వైద్యశాఖ

సిబ్బందే రోగులకు మందులిస్తున్న వైనం

**వర్షాకాలం సగాని**
**మార్పులతో సీజన**
**పీహెచ్‌సీలకు పర**
**లేదు. పీహెచ్‌సీల్లో**
**చూపు వహించక**
**డెప్యుటేషన్‌పైనే ప**
**లు అందిస్తున్నారు**
**న్నారు. బుధవార**
**పలు ఆసక్తికర అం**

# ప్రాణాలతో చెలగాటం

## సిరిసిల్ల

**సిరిసిల్లటౌన్:** సిరిసిల్ల నియోజకవర్గంలో 8 ఆరోగ్య కేంద్రాలున్నాయి. పట్టణంలోని అంబేద్కర్‌నగర్, సుందర య్యనగర్, తంగళ్లపల్లి, నేరెళ్ల, చీర్లవంచలో పోత్గల్, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేటలో పీహెచ్‌సీలు పని చేస్తున్నా యి. అన్ని పీహెచ్‌సీల్లో ఏఎన్‌ఎంల కొరత ఉంది. కొన్నింటిలో ల్యాబ్‌టెక్నీషియన్స్, సీహెచ్‌వోల కొరత ఉంది. సిరిసిల్ల అంబేద్కర్‌నగర్‌లో పర్మినెంట్ వైద్యుడు అందుబాటులో లేడు. దీంతో చాలా రోజులుగా రోగులు ఇబ్బందులు పడుతున్నారు. సమయానికి వైద్యుడు రాక గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. గిరిజనులు ఎక్కువగా ఉండే ఎల్లారెడ్డిపేట పీహెచ్‌సీలో పాము, కుక్క కాటు మందులు అందుబాటులో లేవు.



శిథిలావస్థలో సిరిసిల్ల అంబేద్కర్‌నగర్ పీహెచ్‌సీ

### కాలంచెల్లిన మందులు

పట్టణంలోని సుందరయ్యనగర్‌లో కాలం చెల్లిన మందులనే పంపిణీ చేస్తున్నారు. మందులు కాల వ్యవధి తీరడానికి నెల రోజుల ముందే వాటిని రోగులకు పంపిణీ చేయవద్దన్న నిబంధన పాటించడం లేదు. సెప్టెంబర్ వరకే కాలం తీరనున్న మందుల పంపిణీ యథేచ్ఛగా సాగుతోంది. అయితే జిల్లా వ్యాప్తంగా మందుల కొరత లేదని డీఎంఅండ్‌హెచ్‌వో రాపెల్లి రమేశ్ తెలిపారు.

# ప్రసూతికి పట్టణానికే..

**మానకొండూర్:** నియోజకవర్గంలోని పీహెచ్‌సీల్లో వైద్యుల కొరత తీవ్రంగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే గర్భిణుల ప్రసూతి అవసరాలకు పీహెచ్‌సీల్లో గైనకాలజిస్ట్ లేకపోవడంతో ప్రసూతికి పట్టణాలకు పరుగులు తీస్తున్నారు. నియోజకవర్గంలో మానకొండూర్, వెల్ది, శంకరపట్నం, తిమ్మాపూర్ మండలాలతోపాటు చిగురుమామిడిలో పీహెచ్‌సీలు ఉన్నాయి. మానకొండూర్ పీహెచ్‌సీ ఇరుకుగా ఉండడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఆస్పత్రి మొత్తం సామగ్రితో నిండుకుంది. రోగుల తాగునీటి అవసరాలు తీర్చే బోరు పనిచేయడం లేదు. ఇక్కడ గైనకాలజిస్టు ఉన్నా, సిజేరియన్‌కు కరీంనగర్‌కే రెఫర్ చేస్తున్నారు.శంకరపట్నంలో కూడా అదే పరిస్థితి నెలకొంది. ఆపరేషన్ పరికరాలు అందుబాటు లో లేవు. తిమ్మాపూర్ పీహెచ్‌సీ రోగులకు అందుబాటులో లేదు. 15 బెడ్లు ఉండాల్సి ఉండగా, 7 మాత్రమే ఉన్నాయి. హుస్నాబాద్ నియోజకవరక్గంలోని చిగురుమామిడి పీహెచ్‌సీలో జ్వరపీడితుల సంఖ్య సాధారణంగా ఉంది. గైనకాలిజిస్టు, మత్తు డాక్టరు అందుబాటులో లేరు.

**మాన కొండూర్**



ఇరుకుగా ఉన్న మానకొండూర్ పీహెచ్‌సీ

# మందులున్నా ఇచ్చేవారు లేరు

**పెద్దపల్లి:** నియోజకవర్గంలో 10 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. ఆయా ఆస్పత్రుల్లో మందులు అందుబాటులో ఉన్నప్పటికీ వాటిని పంపిణీ చేసే సిబ్బంది సంఖ్య తక్కువగా ఉంది. పెద్దపల్లి మండలంలో రాగినేడు, రాఘవాపూర్ గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. కాలవ్శ్రీరాంపూర్ ప్రభుత్వాసుపత్రిలో సేవలు అంతంత మాత్రమే లభిస్తున్నాయి. ఇక్కడికి ఎక్కువగా జ్వరపీడితులు, కుక్కకాటు, తేలుకాటు, పాముకాటుకు వైద్యం కోసం వస్తుంటారు. వీరికి కావలసిన వైద్యచికిత్స అందుబాటులో లేకపోవడంతో ప్రాణాలు చేతిలో పెట్టుకుని కరీంనగర్‌కు పరుగు తీస్తున్నారు. ఆసుపత్రిలో ప్లేట్‌లెట్ కౌంటింగ్ మిషన్ నిరుపయోగంగా ఉంది. సుల్తానాబాద్ ఆస్పత్రిలో నాల్గవ తరగతి ఉద్యోగుల ఖాళీలు వెక్కిరిస్తున్నాయి. గర్రెపల్లి ఆస్పత్రిలో మహిళా డాక్టరు అందుబాటులో లేరు. ఎలిగేడు పీహెచ్‌సీలో షుగర్ మాత్రలు అందుబాటులో లేవు. ధర్మారం మండల నందిమేడారం ఆస్పత్రిలో సూపర్‌వైజర్, ఫార్మాసిస్టు, ముగ్గురు ఏఎన్‌ఎంల పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

**పెద్దపల్లి**



పెద్దపల్లి మండలం రాఘవాపూర్ పీహెచ్‌సీ

# నిర్లక్ష్యపు జబ

**మంథని:** నియోజకవర్గంలో గద్దలపల్లి,
పూర్, బేగంపేట ప్రాథమిక ఆరోగ్య కేం
గద్దలపల్లి పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులు
ఉండగా ఒకరిని బేగంపేటకు డెప్యుటేష
ఉన్న ఒక్కరు సెలవుపై వెళ్లారు. ముత్తా
గంటలు పనిచేయాలి. ఒక్కడే వైద్యుడ
ఉండడంతో ఆయన ఉదయం ఓపీ సేవ
వెళ్తున్నాడు. అత్యవసర పరిస్థితుల్లో డ్యూ
న్నారు. ఇక్కడ ఆరునెలల క్రితం డ్యూటీ
డుతూ గర్భిణికి పురుడుపోసింది. రక్త
మృతి చెందింది. ఇంత జరిగినా ఇక్కడ
ల్యాబ్ టెక్నీషియన్ లేకపోవడంతో రక్త
బయటకు చీటి రాస్తున్నట్లు రోగులు తె
ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సరిపడా
డివిజన్‌లోని పీహెచ్‌సీల్లో గడిచిన మూ
మంది జ్వరపీడుతులకు మలేరియా పరీ
రకాల మందులు అందుబాటులో
లేదని రోగులు ఆరోపిస్తున




# చోద్యం

...కి వచ్చింది. వారం రోజులపాటు వర్షాలు ముసురుకున్నాయి. వాతావరణ
...నల్‌వ్యాధులు ప్రబలుతున్నాయి. దీంతో గ్రామీణ ప్రాంత రోగులు
...ుగు తీస్తున్నారు. తీరా అక్కడికి వెళ్లాక వైద్యులు అందుబాటులో ఉండడం
...్లో వైద్యులకొరత తీవ్రంగా ఉంది. వర్షాకాల వ్యాధులపై వైద్యశాఖ ముందు
...కపోవడంతో రోగులు ఇబ్బంది పడాల్సి వస్తోంది. చాలా ప్రాంతాల్లో వైద్యులు
...ని చేస్తున్నారు. దీంతో అక్కడి సిబ్బంది, నర్సులే రోగులను పరీక్షించి మందు
... చేసేదేమిలేక రోగులు అక్కడి నుంచి ప్రయివేటు ఆస్పత్రికి పయనమవుతు
...ం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పీహెచ్‌సీలను 'సాక్షి' విజిట్ చేయగా
...శాలు వెలుగులోకి వచ్చాయి..

## వేములవాడ

## రోగులు ఎక్కువ... వైద్యులు తక్కువ

**వేములవాడ:** వేములవాడ నియోజకవర్గంలో సిబ్బంది కొరత వేధిస్తోంది. నియోజకవర్గంలోని వేములవాడ తోపాటు చందుర్తి, కోనరావుపేట తోపాటు చొప్పదండి నియోజకవర్గంలోని బోయిన్‌పల్లి మండల కేంద్రంతో పాటు విలాసాగర్, కొదురుపాకలో పీహెచ్‌సీలు ఉన్నాయి. వ్యాధుల సీజన్‌కాబట్టి ఎక్కడ చూసినా రోగులతో కిటకిటలాడుతున్నాయి.వేములవాడ పీహెచ్‌సీలో ఒక్కరోజే 189 మంది రోగులు వివిధ వ్యాధులకు పరీక్ష చేయించుకున్నారు. ఇందులో 100కుపై మహిళలే ఉన్నారు. కానీ ఇక్కడ గైనకాలజిస్ట్ అందుబాటులో లేరు. కోనరావుపేట ఆరోగ్యకేంద్రంలో సిబ్బంది లేరు. ఇక్కడ వైద్యాధికారి పోస్టు కొన్నేళ్లుగా ఖాళీగా ఉంది.ఉన్న ఒక్కవైద్యాధికారి 21 గ్రామాల్లో విధులు నిర్వర్తించడం కష్టంగా మారింది.


వేములవాడ పీహెచ్‌లో రోగుల రద్దీ

## ధర్మపురి

## నర్సులే.. డాక్టర్లు

**గొల్లపల్లి(ధర్మపురి):** నియోజకవర్గంలోని పలు పీహెచ్‌సీల్లో పరిపాలన గాడితప్పింది. డాక్టర్లు లేకపోవడంతో నర్సులే వైద్యాధికారి అవతారం ఎత్తుతున్నారు. నియోజకవర్గంలో గొల్లపల్లి, ధర్మపురి, వెల్గటూరు, పెగడపల్లి మండలాల్లో పీహెచ్‌సీలు ఉన్నాయి. గొల్లపల్లి ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి ప్రియాంక దీర్ఘకాలిక సెలవులపై వెళ్లారు. ఇన్‌చార్జి వైద్యాధికారి పట్టించుకోకపోవడంతో వైద్య సేవలు అందడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైద్యుల లేకపోవడంతో ఇక్కడి వచ్చిన రోగులు ఇచ్‌చార్జి స్టాఫ్‌నర్సు ఇచ్చిన మందులతోనే పరిపెట్టుకుంటున్నారు. ఆస్పత్రిలో ఆపరేషన్ థీయేటర్ నిరుపయోగంగా ఉంది. వెల్గటూర్‌లో పీహెచ్‌సీలో ఇద్దరికి ఒక్క డాక్టరే అందుబాటులో ఉన్నారు.

## చొప్పదండి

## రక్త పరీక్షలు లేవు

**చొప్పదండి:** నియోజకవర్గంలో చొప్పదండి, గంగాధర, కొడిమ్యాల, మల్యాల, రామడుగు పీహెచ్‌సీలు ఉన్నాయి.ఆయా పీహెచ్‌సీల్లో కాలం చెల్లిన మందుల పంపిణీ విధానానికి చెల్లుచీటి పలికేలా ప్రభుత్వం ప్రారంభించిన ఈఔషధ్ విధానం సత్ఫలితాలనిస్తోంది. చొప్పదండి పీహెచ్‌సీలో రోగులకు మందులన్నీ ఆధార్‌కార్డు ఆధారంగా అందిస్తున్నారు.  ఆస్పత్రిలో 45 మంది రోగులకు రక్త పరీక్షలు చేయగా, నెగెటీవ్ వచ్చినట్లు వైద్యులు చెప్పారు. టైఫాయిడ్ పరీక్ష కేంద్రం లేక పోవడంతో టైఫాయిడ్ జ్వరబాధితులు కరీంనగర్‌కు, ప్రయివేటు ఆస్పత్రికి వెళ్తున్నారు.

### మల్యాల ఆస్పత్రి కిటకిట

మల్యాలలోని పీహెచ్‌సీకి నిత్యం 120 వరకు జ్వర పీడితులు రావడంతో ఆసుపత్రి కిటకిటలాడుతోంది. మందుల కొరత లేనప్పటికీ నెల రోజుల క్రితం ల్యాబ్ టెక్నీషియన్ బదిలీపై వెళ్లడంతో రక్త పరీక్షలు చేసే అవకాశం లేకుండా పోయింది. నెల రోజులుగా గర్భిణీ స్త్రీలకు కూడా ఎటువంటి పరీక్షలు నిర్వహించడం లేదని తెలిపారు. ఇద్దరు వైద్యులు సేవలు అందించాల్సి ఉండగా ఒక్కరే అందుబాటులో ఉన్నారు.

## రామగుండం

## సిబ్బందే వైద్యులు

**గోదావరిఖని:** రామగండం నియోజకవర్గ పరిధిలో బసంత్‌నగర్, పుట్నూర్, రామగుండం పీహెచ్‌సీలు ఉన్నాయి. రెండు పీహెచ్‌సీల్లో వైద్యుల కొరత తీవ్రంగా ఉంది. దీంతో చికిత్సకు వచ్చే రోగులు ఇబ్బందులు పడుతున్నారు. బసంత్‌నగర్ పీహెచ్‌సీకి నిత్యం 100కు పైగా రోగులు వస్తారు. వీరిని పరీక్షించేందుకు స్థానికంగా డాక్టర్ అందుబాటులో లేరు. సిబ్బందే రోగులనుపరీక్షించి అవసరమైన మందులు అందిస్తున్నారు. పుట్నూర్ పీహెచ్‌సీలో ల్యాబ్ టెక్నీషియన్ లేరు. ఇక్కడికి నిత్యం 60మందికి పైగా రోగులు వస్తుంటారు. ల్యాబ్‌టెక్నీషియన్ అందుబాటులో లేకపోవడంతో రెగ్యులర్‌గా వచ్చే గర్భిణులను పరీక్షల కోసం బసంత్‌నగర్  పీహెచ్‌సీకి పంపుతున్నారు. రామగుండం పీహెచ్‌సీలో నిత్యం 70మందికి పైగా రోగులకు పరీక్షలు చేస్తున్నారు. నిత్యం 15మందికి రక్తనమూనాలు సేకరిస్తున్నారు.
అవసరం ఉన్న వారికి మందులు అందిస్తున్నారు.


బసంత్‌నగర్ పీహెచ్‌సీలో రోగులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

## మంథని

...ప్పు

...ముత్తారం, కమాన్
...ంద్రాలు ఉన్నాయి.
... విధుల్లో ఉండాల్సి
...న్‌పై పంపించారు.
...రం పీహెచ్‌సీ 24
...ం అందుబాటులో
...లు ముగించుకొని
...టీ నర్సులే పరీక్షిస్తు
... నర్సు ఫోన్‌మాట్లా
...స్రావమై బాలింత
... మార్పు రాలేదు.
... మూత్ర పరీక్షలు
...లిపారు. బేగంపేట
... సిబ్బంది లేరు.
...డు మాసాల్లో 350
...క్షలు చేశారు. అన్ని
...ఉన్నా ఇవ్వడం
...న్నారు.


కమాన్‌పూర్ ఆస్పత్రిలో వైద్యంకోసం వేచిచూస్తున్న రోగులు

## కోరుట్ల

## అంతా.. డెప్యుటేషనే..!

**కోరుట్ల:** కోరుట్ల నియోజకవర్గంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ డెప్యుటేషన్‌పై పనిచేస్తున్న సిబ్బంది ఉన్నారు. రెగ్యులర్ డాక్టర్లు, స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీ కాకపోవడంతో రోగులకు అవస్థలు తప్పడం లేదు. కోరుట్ల మండలంలోని అయిలాపూర్ పీహెచ్‌సీలో బుధవారం 62 మంది పేషేంట్లకు వైద్య పరీక్షలు నిర్వహించారు.డాక్టర్, కంపౌండర్, ఆరోగ్య విస్తరణ అధికారి డిప్యూటేషన్‌పై పని చేస్తున్నారు. రెండు స్టాప్‌నర్సు పోస్టులు, ఫార్మాసిస్టు పోస్టు ఖాళీగా ఉన్నాయి. మల్లాపూర్ పీహెచ్‌సీలో బుధవారం 66 మంది ఔట్‌పేషేంట్లను పరీక్షించారు. ఇక్కడ ఇద్దరు వైద్యులు ఉండాల్సి ఉండగా ఒక్కరు మాత్రమే పనిచేస్తున్నారు. మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ పీహెచ్‌సీలో బుధవారం ఓపీ 25 ఉంది. ఇన్‌పేషేంట్లు 10 మంది ఉన్నారు. రెగ్యులర్ డాక్టర్, స్టాఫ్ నర్సు, పార్మాసిస్టు ఉన్నారు.  ఇబ్రహీంపట్నం పీహెచ్‌సీలో ఇద్దరు డాక్టర్లు ఉండాలి. ఒక్కరు సెలవులో ఉన్నారు. ఇంకో డాక్టర్ పోసు నింపలేదు. బుధవారం 80 మంది ఔట్‌పేషేంట్లను పరీక్షించారు.


మల్లాపూర్ పీహెచ్‌సీని తనిఖీ చేస్తున్న అధికారులు

## హుజూరాబాద్

## హెడ్‌నర్సే ఫార్మసిస్ట్

**హుజూరాబాద్:** వారంరోజులు కురిసిన వర్షానికి సీజనల్‌వ్యాధులు పెరిగిపోయాయి. నియోజక వర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగుల సంఖ్య ఎక్కువైంది. హుజూరాబాద్ మండలంలోని చెల్పూర్ పీహెచ్‌సీ పరిధిలో 11 సబ్‌సెంటర్లు ఉండగా, రోజుకు 30 నుంచి 40 మంది రోగులు జ్వరం, జలుబు, ఒళ్లు నొప్పులతో వస్తున్నారు. వీణవంక మండలంలో చల్లూరు, వీణవంక పీహెచ్‌సీలు ఉన్నాయి. వీణవంకలో ఒక్కడే వైద్యుడు ఉన్నాడు. చల్లూరులో ఇదే పరిస్థితి. జమ్మికుంట మండలంలోని వావిలాల పీహెచ్‌సీ పరిధిలో 12సబ్‌సెంటర్లు ఉండగా నిత్యం 60 నుంచి 70 మంది వస్తున్నారు. మూడు నెలలుగా ఒక్కరే వైద్యుడు విధులు నిర్వహిస్తున్నాడు. దీంతో రోగులు ఇబ్బంది పడాల్సి వస్తోంది. సైదాపూర్ పీహెచ్ పరిధిలో 10 సబ్‌సెంటర్లు ఉన్నాయి.4 నెలలుగా ఫార్మసిస్ట్ లేకపోవడంతో హెడ్‌నర్సు ఫార్మసిస్ట్ విధులు నిర్వహిస్తోంది. ఇల్లందకుంటలో ఉన్న పీహెచ్‌సీలో అన్ని సదుపాయాలు ఉన్నాయి. రెండు రోజులుగా రోగుల తాకిడి ఎక్కువగా ఉందని వైద్యులు తెలిపారు.


వైద్యుల పోస్టు అవసరమున్న వీణవంక పీహెచ్‌సీ

జగిత్యాల | గురువారం | ఆగస్టు | 31 | 2017 సాక్షి

# ఉద్యాన మహోత్సవమే..

- రకరకాల పండ్లు, పూలతో అలరించిన షో..
- ఉమ్మడి జిల్లాకు చెందిన 200 మంది రైతుల సందర్శన
- హైదరాబాద్‌లోని నెక్లెస్‌రోడ్‌లో ఉద్యాన మహోత్సవం

**జగిత్యాలఅగ్రికల్చర్:** రకరకాల పూలు.. పండ్లు. ఆధునిక పరికరాలో హైదరాబాద్‌లోని నెక్లెస్‌రోడ్ పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన రాష్ట్ర ఉద్యానమహోత్సవం–2017 ఉమ్మడి జిల్లారైతులను ఆకట్టుకుంది. ఉద్యాన పంటల్లో ఆధునికత వైపు అన్నదాతను మళ్లించేందుకు ఈనెల 27 నుంచి 31వరకు ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఈ ప్రదర్శనను ఉమ్మడి జిల్లాకు చెందిన 200 మంది రైతులు సందర్శించారు. రంగురంగు పూలతో ఏర్పాటు చేసిన బతుకమ్మ.. పండ్లతోఏర్పాటు చేసిన తెలంగాణ చిహ్నం, కూరగాయలతో తయారు చేసిన బొమ్మలు ప్రత్యేక ఆకర్షణగా ని లిచాయి. జగిత్యాల జిల్లా మెట్‌పల్లికి చెందిన బీఆర్.రెడ్డి ఆ గ్రో ఏజెన్సీస్ పసుపు ఉడికించే యంత్రాన్ని ప్రదర్శనగా ఉంచింది.



## ఇరిగేషన్ పరికరాలు బాగున్నాయి



చాలామంది రైతులు డ్రిప్, స్ప్రింక్లర్ల పద్ధతిలోనే పంటలు సాగు చేస్తుండటంతో వాటికి సంబంధించిన పరికరాలను అందుబాటులో ఉంచారు. పట్టణ స్థాయిలో డ్రిప్, స్ప్రింక్లర్ల పరికరాలు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బంది అవుతుందనే ఉద్దేశాన్ని అక్కడి అధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

**– గడ్డం తిరుపతి రెడ్డి, లక్ష్మీపూర్, జగిత్యాల**

## పూలు.. కనువిందు



ఉద్యానవన ప్రదర్శనలో ఎక్కడ చూసినా రంగురంగుల పూలే దర్శన మిచ్చాయి. కొన్ని రకాల పూలను ఈ ప్రదర్శనలోనే కొత్తగా చూశాం. చాలా అద్భుతంగా ఉంది. అన్ని హైబ్రిడ్ రకాలే కావడం.. ఒక్కొక్కటీ ఒక్కో రంగులో అందంగా ఉన్నాయి.

**– గణపతి, రామన్న, సారంగాపూర్**

## స్టాళ్లు ఆకట్టుకున్నాయి



కూరగాయల పంటల్లో అధిక పరిమాణంలో పెరిగిన వాటిన ప్రదర్శనకు పెట్టడం కనువిందు చేసింది. మిర్చి, టమాట వంటి వాటిని ట్రేలలో నారు పెంచే విధానం నచ్చింది. అధిక దిగుబడిని ఇచ్చే కూరగాయల విత్తనాలను ప్రదర్శనకు పెట్టారు.

**– అన్వేష్, పెగడపల్లి**

## రైతుల్లో ఉత్సాహం



స్టడీ టూర్‌తో రైతుల్లో ఉత్సాహం కనబడింది. రైతులకు ఉపయోగపడే చాలా ప్రదర్శనలు మహోత్సవంలో ఉన్నాయి. రైతులు తమకు తెలియని విషయాలు తెలుసుకోవడంతో పాటు, తమకు కావాల్సిన వాటిని కొనుగోలు చేశారు.

**– జావిద్ పాషా, మెట్‌పల్లి ఉద్యానశాఖాధికారి**

## ప్రదర్శన భళా..



బీఎన్.రెడ్డి ఆగ్రో ఏజెన్సీస్ యంత్రాలు

రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండో ఉద్యానవన ప్రదర్శన కావడంతో భారీ ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఉద్యాన శాఖ తరఫున స్టాల్స్ ఏర్పాటు చేసి.. ఆయా జిల్లాల్లో రైతులు అద్భుతంగా పండించిన అరటి, బొప్పాయి, కూరగాయలను ప్రదర్శనకు ఉంచారు. సాగులో ఏర్పడే సమస్యలను రైతులు నేరుగా ప్రభుత్వం, శాస్త్రవేత్తల దృష్టికి తీసుకెళ్లేలా సెమినార్ హాల్‌ను ఏర్పాటుచేశారు. దీనిద్వారా రైతులు నేరుగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల తీరూతెన్నులపై చర్చించే అవకాశం కలిగింది. ఓపెన్ హాళ్లలో స్టాళ్లు.. కూరగాయలు, పండ్లు, మరో హాల్‌లో డ్రిప్, స్ప్రింక్లర్లకు సంబంధించిన స్టాల్ ఏర్పాటు చేశారు. ఓపెన్ షెడ్లలో మొక్కల పెంపకానికి సంబంధించిన ప్లాస్టిక్ ట్రే, కోకోపీట్‌లు, సేంద్రియ ఎరువులు ఉన్నాయి. చర్లపల్లి జైలులో ఖైదీలు సేంద్రియ పద్ధతిలో పండించిన కూరగాయలను, ఉత్పత్తులను విక్రయించారు.

## పూలు, పండ్ల మొక్కలకు గిరాకీ

హైదరాబాద్ నగరంతోపాటు పట్టణాల్లో దాబాలపై కూరగాయలు, పూలమొక్కలు పండించే విధానంపై ఎక్కువ దృష్టి సారించారు. రూ.100 మొదలు.. రూ.వెయ్యి వరకు రంగుల్లో ఉన్న పూలమొక్కలను విక్రయించారు. ఔషధ మొక్కలకు సంబంధించిన స్టాల్ ఆకట్టుకుంది. పూలు, పండ్ల మొక్కలకు కత్తిరించే కట్టర్స్‌ను అందుబాటులో ఉంచారు. మొక్కలకు ఎరువుగా ఉపయోగించే కంపోస్టు వంటి సేంద్రియ ఎరువులను అందుబాటులో ఉంచారు.



స్టాళ్లను పరిశీలిస్తున్న జిల్లా రైతులు

# ఈఈని వెంటనే సస్పెండ్ చేసి అరెస్ట్ చేయాలి

- శ్రీకాంత్ కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి
- వైఎస్సార్‌సీపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నగేశ్

**వెల్గటూరు(ధర్మపురి):** ఇంజినీర్ శ్రీకాంత్ మృతికి కారణమైన పంచాయతీ రాజ్ ఈఈ రఘువీరారెడ్డిని వెంటనే సస్పెండ్ చేసి అరెస్ట్ చేయాలని వైఎస్సార్‌సీపీ కరీంనగర్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ కె.నగేశ్, కట్ట శివ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రీకాంత్ కుటుంబాన్ని వారు బుధవారం పరామర్శించారు. శ్రీకాంత్‌ను ఈఈ వేధించిన తీరును అడిగి తెలుసు కున్నారు. అనంతరం మాట్లాడుతూ.. పంచాయతీ రాజ్ ఈఈ రఘువీరారెడ్డి వేధింపులతోనే శ్రీకాంత్ ఆత్మహత్య చేసుకున్నాడని, సూసైడ్ నోట్‌ను మరణ వాంగ్మూలంగా భావించి ఈఈని వెంటనే ఉద్యోగంలో నుంచి తొలగించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మృతుడి కుటుంబానికి రూ.10లక్షల ఆర్థిక సహాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు.



శ్రీకాంత్ తల్లిదండ్రులను పరామర్శిస్తున్న కె.నగేశ్

## ఎరుకలు అన్ని రంగాల్లో రాణించాలి

- మంత్రి ఈటల రాజేందర్



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మంత్రి

**కరీంనగర్ స్పోర్ట్స్:** ఎరుకల యువకులు అన్నిరంగాల్లో రాణించాలని మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. ఎరుకల విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో బుధవారం ఉమ్మడి జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. మంత్రి ఈటల ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ప్రభుత్వం ఎరుకల, గిరిజనుల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. వాటిని ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కెమసారం తిరుపతి మాట్లాడుతూ.. ఏకలవ్య క్రీడోత్సవాల్లో భాగంగా ఎరుకల విద్యార్థులకు క్రీడాపోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పోటీలు రెండురోజులపాటు జరుగుతాయని, ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 20 జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. కార్యక్రమంలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, జెడ్పీటీసీ సిద్దం వేణు, కార్పొరేటర్ సునీల్‌రావు, డీవైఎస్‌వో అశోక్ కుమార్, ఎరుకల సం ఘం నాయకులు బిజిలి తిరుపతి, మొగిలి శేఖర్, మానుపాటి శ్రీనివాస్, సార్ల అంజనీప్రసాద్, అనిల్, జంపి, రవి, ప్రసాద్ పాల్గొన్నారు.

## చల్లూరులో అటవీ అధికారులు



**వీణవంక(హుజూరాబాద్):** మండలంలోని చల్లూరులో అటవీశాఖ అధికారులు పర్యటించారు. గ్రామంలోకి ఎలుగుబంట్లు వస్తుండడంతో 'బాబోయ్ భల్లూకాలు' శీర్షికన 'సాక్షి' ఈనెల 30న ప్రచురించిన కథనానికి స్పందించారు. గ్రామానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. పగలు, రాత్రి తేడిలేకుండా వస్తున్నాయని, దీంతో భయపడుతూ బతుకుతున్నామని పేర్కొన్నారు. గుట్టలను ధ్వంసం చేయడంతోనే ఈ పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలుగుబంట్లు గుంపులుగుంపులుగా వస్తున్నాయని, ఏ ఒక్కరూ ఒంటరిగా వెళ్లలేకపోతున్నారని పేర్కొన్నారు. అలీ మాట్లాడుతూ.. ఎలుగుబంట్లువచ్చినప్పుడు సమాచారం ఇస్తే వచ్చి పట్టుకెళ్తామని హుజూరాబాద్ అటవీశాఖ రేంజ్ అధికారి ముత్తాజ్ అలీ తెలిపారు. కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ సదాశివ్, బీట్ ఆఫీసర్ చంద్రమౌళి, సిబ్బంది ఉన్నారు.

# మంత్రి కేటీఆర్ లెక్కేకాదు

- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రఘునందన్‌రావు



**సిరిసిల్ల:** 'మంత్రి కేటీఆర్ ఎస్కార్ట్ చూసి భయపడొద్దు. బీజేపీకి కేటీఆర్ ఓ లెక్కేకాదు. మన శక్తి మనకు తెలియడం లేదు..' అని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రఘునందన్‌రావు అన్నారు. జిల్లాకేంద్రంలోని శివనగర్‌లో బుధవారం సాయంత్రం జిల్లాస్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడుతూ నేరెళ్ల, ఎల్లారెడ్డిపేట ఘటనలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, జనంలో కేటీఆర్‌పై వ్యతిరేకత ఉందని పేర్కొన్నారు. సోషల్ మీడియాను ఎక్కువగా వాడుకుని విప్లవం సృష్టించాలన్నారు. సెప్టెంబరు 17ను విమోచనదినంగా ఎందుకు నిర్వహించడం లేదో టీఆర్‌ఎస్ చెప్పాలని, ఎవరికి భయపడుతున్నారో వివరించాలన్నారు. ఇదే విషయాన్ని ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు సెప్టెంబరు 4న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ సిరిసిలకు వస్తున్నారని, ఆయన సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో బీజేపీ ఇన్‌ఛార్జి రావుల రాంనాథ్, జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, నాయకులు ఆడెపు రవీందర్, మట్ట వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## గుర్తించండి

raft
hike
kiwi
branch
sweater
teacher
lolipop
log

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| b | p | b | i | h | t | h | b | b |
| r | g | r | k | w | n | i | w | r |
| e | l | a | z | m | f | k | j | a |
| h | o | n | a | v | o | e | o | f |
| c | g | c | p | b | n | u | p | t |
| a | v | h | j | g | q | z | t | u |
| e | c | n | z | t | i | w | i | k |
| t | r | e | t | a | e | w | s | t |
| i | l | o | l | i | p | o | p | j |

పైన ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

## దారి కనుక్కోండి

తన స్నేహితులతో కలిసి వచ్చిన వంకాయ తప్పిపోయింది. తన స్నేహితుల వెళ్లడానికి దారి చూపిస్తారా?



## నాన్నా చెప్పవా?

### పెంగ్విన్లు సముద్రంలో ఎలా ఉండగలుగుతాయి?




మన భూగోళం మీద, మంచుతో నిండిన అంటార్కిటికా ప్రాంతంలో నివసించే పెంగ్విన్లు అద్భుతమైన డైవర్లనీ, గజఈతగాళ్ళనీ వర్ణించ వచ్చు. ఇవి సముద్రంలో 500 మీటర్ల లోతు దాకా వెళ్లడమే కాకుండా, పైకి రాకుండా సుమారు 15 నిమిషాల దాకా నీటిలోపల ఉండ గల్గుతాయి. ఇందుకు ఒక ముఖ్య కారణమే ఉంది లెండి.

పెంగ్విన్ల శరీర ఉష్ణోగ్రత సాధారణంగా 38 డిగ్రీల సెల్సియస్ వుంటుంది. అయితే ఇవి సముద్రం లోపలికి దిగాక వాటి ఉష్ణోగ్రత 11 డిగ్రీలకు పడిపోతుంది. దాంతో వాటి శరీరం లోపలి కణజాలాలన్నీ తమ తమ జీవన చర్యల వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి అవసరమైన ఆమ్లజని వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి ఆవసరమైన ఆక్సిజన్ కూడా గణనీయంగా తగ్గిపోతుందన్నమాట. ఈ కారణంగా అవి అంతకు ముందు పీల్చుకున్న గాలిలోని ఆక్సిజన్ సాయంతో సుమారు 15 నిమిషాల దాకా నీటి లోపల ఉండగల్గుతాయి.


ఒకవేళ సముద్రం లోపలికి వెళ్ళాక వాటి శరీర ఉష్ణోగ్రత పడిపోయి తద్వారా జీవన చర్యలు మందగించకుండా ఉన్నట్లయితే పెంగ్విన్లు అంతసేపు నీటిలో ఉండటం అసాధ్యమవు తుంది. ఎందుకంటే వాటి శరీరానికి.... పావుగంట సేపు బతికేందుకు కావలసిన ఆక్సిజన్‌ని తమలో నిలుపుకోగలిగే సామర్థ్యం వుండదు.

## కింద రెండు బొమ్మల మధ్య ఉన్న 8 తేడాలను గుర్తించండి



## నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో ఈ జంతువు అసలు నీడ ఏదో గుర్తించండి



## కనుక్కోండి




## తెలుసా!




డచ్ దేశస్థులు ఏడాదికి సగటున వెయ్యి కిలోమీటర్లు ప్రయాణిస్తారు




ప్రపంచ దేశాలతో పోల్చినపుడు చైనాలో ఉరిశిక్షలు 4 రెట్లు అధికం

## కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



## రంగులు వేయండి







**నేనే రాజు నేనే మంత్రి:**
శ్రీరామ (జగిత్యాల) 11.00, 2.00, 6.00, 9.00
**జబ్‌హరీ..మెట్‌సెజల్:**
దుర్గరాజా కళామందిర్ (జగిత్యాల) 11.30, 2.30, 6.30,9.30
**లై :** శ్రీనివాస (జగిత్యాల– 221333) 11.30, 2.30,6.00,9.00
**ఫిదా:** బాలాజీ (జగిత్యాల– 2212 65) 11.00, 2.00, 6.00, 9.00
**దర్శకుడు:** నటరాజ్(జగిత్యాల– 221263) 11.00, 2.00, 6.00, 9.00

## పండ్ల మొక్కలు పంపిణీ

**రాయికల్:** మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో రాయికల్ రేంజ్ అటవీశాఖ ఆధ్వర్యం లో బుధవారం పండ్ల మొక్కలు పంపిణీ చేశా రు. కార్యక్రమంలో ఎఫ్‌ఆర్వో నరేందర్‌రావు, సర్పంచ్ రాజిరెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

## క్రీడాదుస్తులు పంపిణీ

**రాయికల్:** భూపతిపూర్ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన క్రీడాకారులకు రాయికల్‌లోని శ్రీనిధి జూనియర్ కళాశాల యజమాన్యం బుధవారం రూ.5 వేల విలువైన క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు రాజిరెడ్డి, పీఈటీ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాన్లు వితరణ

**రాయికల్:** కోరుట్ల పట్టణానికి చెందిన కొక్కుల స్వాతి–వేణు దంపతులు రాయికల్ ప్రభుత్వ ఆస్పత్రికి ఫ్యాన్లు వితరణగా అందజేశారు. ఇటీవల స్వాతి ఆస్పత్రిలో కాన్పు చేయించుకున్నా రు. బుధవారం ఆస్పత్రికి రెండు ఫ్యాన్లు అందజేశారు. డాక్టర్ చైతన్య సుధ పాల్గొన్నారు.

## దుండగులను శిక్షించాలి

**జగిత్యాల:** జగిత్యాలలో గణేశ్ మండపం ధ్వంసం చేసిన వారిపై చర్య తీసుకోవాలని శివసేన జిల్లా అధ్యక్షుడు భూమి రమణ డిమాండ్ చేశారు. దుండగులు హిందువుల మనోభావాలు దెబ్బతీశారన్నారు. వారిని కఠినంగా శిక్షిస్తే ఇలాంటి ఘటనలు మళ్లీ జరుగవని పేర్కొన్నారు.

# ఏకదంతా నమోస్తుతే

**జగిత్యాలరూరల్:** గణపతి నవరాత్రి ఉత్సవాలు నియోజకవర్గంలో ఘనంగా జరుగుతున్నాయి. ఆరోరోజు బుధవారం స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. జగిత్యాల మండలం తిమ్మాపూర్ గ్రామంలోని వినాయక మండపంలో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.
**మేడిపెల్లి(వేములవాడ):** మేడిపెల్లి మండలం పోరుమల్లలో పద్మశాలి సంఘం, పసునూర్‌లో శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో, మన్నెగూడెం ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన దళిత సేనా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో అన్నదానం చేశారు. గోవిందారంలో ఫ్రెండ్స్ సర్కిల్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి 56 రకాల పిండి వంటలతో నైవేద్యం సమర్పించారు. దీపారాధన చేశారు.

**రెడ్డి జనసంక్షేమ సంఘంలో గాయత్రీ యజ్ఞం**
**జగిత్యాలజోన్:** రెడ్డి జన సంక్షేమ సంఘంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద గాయత్రీ యజ్ఞం నిర్వహించారు. జగిత్యాల కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద అన్నదానం చేశారు. జిల్లా రెండో అదనపు ఇన్‌చార్జి జడ్జి విష్ణుమూర్తి కోర్టు ఆవరణలోని వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు.
**రాయికల్:** రాయికల్‌లో విశ్వయూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుని సన్నిధిలో అర్చకుడు సత్యంశర్మ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. రాజనగర్‌లో శ్రీరాం యువజన సంఘం అధ్వర్యంలో కుంకుమపూజలు జరిపారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.
**సారంగాపూర్:** మండల కేంద్రంలోని శ్రీసీతారామాలయ సముదాయంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామానికి చెందిన సాయిని తిరుపతి–స్రవంతి, గొల్లపల్లి రమేశ్–వనిత, ఆసిరెడ్డి రాంరెడ్డి–లక్ష్మి అన్నదానం చేశారు.



గోవిందారంలో మహానైవేద్యం..



పూజలో పాల్గొన్న దంపతులు



మండప నిర్వాహకులతో జీవన్‌రెడ్డి



గాయత్రీ యజ్ఞంలో పాల్గొన్న భక్తులు



రాజనగర్‌లో కుంకుమపూజ

## సీపీఎస్ విధానం రద్దు చేయాలి

**జగిత్యాల:** సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. పురాతన కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సెప్టెంబర్ 1 పింఛన్ విద్రోహ దినంగా పాటించాలన్నారు. డీఈవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని చెప్పారు.కార్యక్రమంలోరాజేశ్, సత్తయ్య, రామిరెడ్డి, శంకర్‌బాబు, జుల్ఫేకర్ అలీ, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.


**బైక్‌ర్యాలీ..**
**జగిత్యాలటౌన్:** సీపీఎస్ రద్దు చేయాలనే తహసీల్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పాత పెన్షన్ విధానం అమలు చేసేందుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలని హరిఅశోక్ కుమార్, బోగ శశిధర్, సత్యం, విజేందర్, రవిచంద్ర, ప్రసాద్, ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## ఆటో డ్రైవర్లు యూనిఫాం ధరించాలి

**రాయికల్:** ఆటో డ్రైవర్లు యూనిఫాం తప్పనిసరిగా ధరించాలని రాయికల్ ఎస్సై శివకృష్ణ అన్నారు. రాయికల్ ఠాణాలో ఆటో డ్రైవర్లకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు తప్పనిసరిగా యూనిఫాం వేసుకోవాలని, పోలీసు శాఖ ఆధ్వర్యంలో మంజూరు చేసిన గుర్తింపు కార్డు ఆటో వెనుక పెట్టుకోవాలని స్పష్టం చేశారు. ఎవరైనా ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సామల్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## Zone Guide

### నేడు మేడిపెల్లి మండల సమావేశం



మేడిపెల్లి మండల సర్వసభ్య సమావేశం గురువారం ఉదయం 10.30 గంటలకు ఉంటుందని ఎంపీడీవో హరికిషన్ తెలిపారు.

### రజక సంఘం కార్యవర్గం

**జగిత్యాలరూరల్:** జగిత్యాల మంచినీళ్ల బావి ప్రాంతంలోని మడలేశ్వరస్వామి దేవాలయంలో రజకసంఘం మండల కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు మద్రిపల్లి నారాయణ, ఎన్నికల అధికారి మద్రిపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మద్రిపల్లి పోశాలు, ఉపాధ్యక్షులుగా బతికెపల్లి రాజన్న, రాచకొండ ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా ముక్కెర గంగాధర్, కోశాధికారిగా బొల్లారపు రాజయ్య, సహాయ కార్యదర్శిగా బోరిగల్ల భూమేశ్, లంకదాసరి జలపతిను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో దేవయ్య, నర్సయ్య, రమేశ్, శ్రీనివాస్, ముత్యం, లింగం, నాగరాజు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో వినాయక నిమజ్జనాలు



**బీర్‌పూర్:** మండలంలోని కండ్లపల్లి, తాళ్లధర్మారం, రంగసాగర్, తుంగూర్ గ్రామాల్లో బుధవారం వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. కండ్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయంగా తయారు చేసి ప్రతిష్ఠించిన గణపతి విగ్రహాన్ని ఊరేగించారు. గ్రామంలో గణేశ్ భక్తమండలి, గౌడసంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణపతి మండపాల వద్ద భక్తులకు అన్నదానం చేశారు. ఉత్సవాల్లో సర్పంచులు దోసారపు సుగుణ, ముక్క శంకర్, శాఖపురం సతీశ్, నారపాక రమేశ్, విండో ఉపాధ్యక్షుడు పూరెడి కొమిరెల్లి, ఉపసర్పంచ్ పూరెడి సత్తన్న, గంగాధరి సంతోష్‌గౌడ్, పర్వతం రవి, చెట్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్వ్యూ



రాజశ్రీ
అంశం : అంగన్‌వాడీ సేవలు
ఐసీడీఎస్ సూపర్‌వైజర్, జగిత్యాల

**ప్రశ్న:** జగిత్యాల మండలంలో ఎన్ని అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి?
**జవాబు:** మండలంలో 31 గ్రామపంచాయతీల్లో 89 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి.
**ప్రశ్న:** మండలంలో ఎంత మంది గర్భిణులు ఉన్నారు. ఎంత మంది బాలింతలు ఉన్నారు?
**జవాబు:** మండలంలో ప్రస్తుతం 651 మంది గర్భిణులు, 451 మంది బాలింతలు ఉన్నారు.
**ప్రశ్న:** చిన్నారులకు ఎలాంటి పౌష్టికాహారం అందిస్తున్నారు?
**జవాబు:** మండలంలోని ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాలున్న చిన్నారులు 2,694 మంది ఉన్నారు. వారికి నెలకు రెండున్నర కిలోల బాలామృతం అందిస్తున్నాం. నెలకు 16 కోడిగుడ్లు ఇస్తున్నాం.
**ప్రశ్న:** గర్భిణులు, బాలింతలకు ఎలాంటి ఆహారం అందిస్తున్నారు?
**జవాబు:** గర్భిణులకు రోజు భోజనంతోపాటు ఒక గ్లాసు పాలు, ఒక కోడిగుడ్డు, గురువారం, శనివారం పెరుగు అందిస్తున్నాం.

– జగిత్యాల రూరల్



## ‘దుబ్బరాజన్న’ అర్చకుడి ఆత్మహత్యాయత్నం

**సారంగాపూర్:** దుబ్బరాజన్న ఆలయంలో అర్చకుడు శానగొండ కైలాసం బుధవారం ఆత్మహత్యాయత్నం చేశాడు. ఆలయం ముందు కొంత ప్రైవేటు భూమి ఉంది. ఈ భూమిని కొనుగోలు చేసి ఆలయానికి ఇవ్వాలని గ్రామస్తులు నిర్ణయించారు. ఆలయంలో అర్చకుడిగా పనిచేస్తున్న శానగొండ కైలాసంకు చెందిన 2 గుంటల భూమి ఇక్కడే ఉంది. కైలాసం తన భూమి కూడా ఆలయానికి అందించాలని నిర్ణయించుకున్నాడు. అయితే అందులో లీజ్‌కు ఉంటున్న వ్యాపారిని ఖాళీ చేయాలని గ్రామస్తులు కోరారు. ఆయన సమయం అడగడంతో గ్రామస్తులు కైలాసంను కలిశారు. భూమిని ఇవ్వడానికి తాను సిద్ధంగా ఉన్నానని సమయవివ్వాలని పేర్కొన్నాడు. ఈ విషయంలో గ్రామస్తులకు, పూజారికి వివాదంచోటుచేసుకుంది. దీంతో మనస్తాపం చెందిన అర్చకుడు ఒంటిపై కిరోసిన్ పోసుకున్నాడు. గ్రామస్తులు అడ్డుకోవడంతో ప్రమాదం తప్పింది.

# ‘మార్తాండ సూర్యాలయం’ నిర్మాత ఎవరు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం



## మాదిరి ప్రశ్నలు

**1. ‘కవిరాజ మార్గం’ను అమోఘవర్షుడు ఏ భాషలో రాశాడు?**
1) బెంగాలీ 2) సంస్కృతం
3) కన్నడం 4) మరాఠీ

**2. ‘దిల్వారా జైనాలయం’ ఎక్కడ ఉంది?**
1) రాజస్థాన్ 2) గుజరాత్
3) బెంగాల్ 4) కర్ణాటక

**3. కాలచూరుల (హైహయులు) రాజధాని?**
1) కనోజ్ 2) త్రిపురి
3) మౌంట్ అబూ 4) ఢిల్లీ

**4. గహద్వాల చంద్రదేవుడు విధించిన ప్రత్యేక పన్ను ఏది?**
1) పురిటి సుంకం 2) గణాచారి సుంకం
3) పొయ్యి సుంకం
4) తురుష్క దండన సుంకం

**5. కింది వాటిలో చాంద్‌బర్దాయ్ హిందీలో రాసిన గ్రంథం?**
1) పృథ్వీరాజ్ రాశో 2) రాజస్థాన్ కథావళి
3) నైషధ చరిత్ర 4) శిశుపాల వధ

**6. మధ్యప్రదేశ్‌లోని ఖజురహో దేవాలయాన్ని ఎవరు నిర్మించారు?**
1) సోలంకీలు 2) చౌహాన్‌లు
3) చందేలులు 4) గహద్వాలులు

**7. కింది వాటిలో సరైన జత ఏది?**
1) విక్రమశిల విశ్వవిద్యాలయం – ధర్మపాలుడు
2) సోమనాథ దేవాలయం – ప్రభాస్ పఠాన్
3) మిహిర భోజుడు – ప్రతీహార వంశం
4) పైవన్నీ సరైనవే

**8. మిహిరభోజుని ఆస్థానాన్ని సందర్శించిన అరబ్బు యాత్రికుడు ఎవరు?**
1) సులేమాన్ 2) అబ్దుల్ రజాక్
3) ఫిరదౌసి 4) లేన్‌పూల్

**9. జతపరచండి.**

| రాజవంశం | రాజధాని |
|---|---|
| i) చౌహాన్‌లు | a) అన్హిల్‌వాడ్ |
| ii) పరమారులు | b) ఖజురహో |
| iii) సోలంకీలు | c) గౌర్ |
| iv) చందేలులు | d) ధారానగరం |
| v) సేన | e) అజ్మీర్ |

1) i-a, ii-b, iii-c, iv-d, v-e
2) i-e, ii-d, iii-a, iv-b, v-c
3) i-a, ii-d, iii-c, iv-b, v-e
4) i-e, ii-d, iii-a, iv-b, v-c

**10. పృథ్వీరాజ్ చౌహాన్ వివాహమాడిన గహద్వాల జయచంద్రుడి కుమార్తె ఎవరు?**
1) శీలమహాదేవి 2) సంయుక్త
3) మాచల్దేవి 4) పద్మిని

**11. మొదటి తరైన్ యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?**
1) క్రీ.శ. 1191 2) క్రీ.శ. 1192
3) క్రీ.శ. 1193 4) క్రీ.శ. 1194

**12. కింది వాటిలో సరికాని జత ఏది?**
1) కల్నల్ టాడ్ – రాజస్థాన్ కథావళి
2) షానామా – ఫిరదౌసి
3) జగన్నాథాలయం – భువనేశ్వర్
4) హిందూ జాతీయ వీరుడు – పృథ్వీరాజ్ చౌహాన్

**13. చందేవార్ యుద్ధ విజేత ఎవరు?**
1) గజనీ మహమ్మద్
2) మహమ్మద్ ఘోరి
3) పృథ్వీరాజ్ చౌహాన్ 4) జయచంద్రుడు

**14. ‘ముంజేశ్వర’ చెరువు ఎక్కడ నిర్మించారు?**
1) ధారానగరం 2) ఢిల్లీ
3) అజ్మీర్ 4) జోధ్‌పూర్

**15. తమ శీల సంరక్షణకు రాజపుత్ర స్త్రీలు ఆత్మహత్య చేసుకోవడాన్ని ఏమంటారు?**
1) జనానా 2) జిజియా
3) జౌహార్ 4) సల్లేఖన

**16. ‘సమరాంగణ సూత్రధార’ గ్రంథాన్ని పరమార భోజుడు ఏ అంశాలపై రాశాడు?**
1) వాస్తు అంశాలు 2) రాజనీతి అంశాలు
3) యోగా అంశాలు
4) అలంకారశాస్త్ర అంశాలు

**17. ‘పంచరత్నాలు’ అనే కవులను పోషించిన వారెవరు?**
1) మొదటి భీమరాజు 2) లక్ష్మణసేనుడు
3) విజయసేనుడు 4) జయసింహుడు

**18. కింది వాటిలో గాంగయ నరసింహదేవుడు నిర్మించిన నిర్మాణం ఏది?**
1) సూర్యాలయం (మెంఢోరా)
2) సూర్యాలయం (అల్మోరా)
3) సూర్యాలయం (కోణార్క్)
4) కైలాసనాథాలయం (ఎల్లోరా)

**19. టిబెట్‌లో అతిశదీపాంకరుడు ప్రచారం చేసిన బౌద్ధమత శాఖ ఏది?**
1) మహాయానం 2) హీనయానం
3) తాంత్రికయానం 4) వజ్రయానం

**20. ‘జ్ఞానమే మోక్షానికి మార్గం’ అని ప్రబోధించిందెవరు?**
1) ఆదిశంకరాచార్యులు
2) రామానుజాచార్యులు
3) మధ్వాచార్యులు 4) వల్లభాచార్యులు

**21. ‘ప్రతీహారులు’ అంటే..?**
1) శిల్పులు 2) వ్యాపారులు
3) నావికులు 4) ద్వార పాలకులు

**22. త్రైపాక్షిక పోరాటం రాష్ట్రకూట, పాల, ప్రతిహార రాజ్యాల మధ్య ఏ భూభాగం కోసం జరిగింది?**
1) రాయచూర్ 2) కనోజ్
3) ఢిల్లీ 4) నవద్వీపం

**23. కింది వాటిలో సరికాని జత ఏది?**
1) కందరీయ మహాదేవాలయం – ఖజురహో
2) గిరిజాదేవి శక్తి పీఠం – కటక్
3) ఉడిపి – కర్ణాటక
4) విఠలాలయం – హంపీ

**24. ‘రాజతరంగిణి’ గ్రంథం ఎవరికి సంబంధించింది?**
1) కశ్మీర్ రాజులు 2) సేన రాజులు
3) సోలంకీలు 4) పరమారులు

**25. ‘భారత చరిత్ర పితామహుడు’ ఎవరు?**
1) చాంద్‌బర్దాయ్ 2) జె.ఎన్. సర్కార్
3) కల్హణుడు
4) మామిడిపూడి వెంకటరంగయ్య

**26. పృథ్వీరాజ్ చౌహాన్ (మూడో పృథ్వీరాజ్) రాణి సంయుక్తను ఏ విధమైన వివాహం చేసుకున్నాడు?**
1) స్వయంవర వివాహం
2) రాక్షస వివాహం 3) బ్రహ్మ వివాహం
4) ప్రజాపత్య వివాహం

**27. మహమ్మద్ బిన్ ఖాసీం సైన్యాలను ఎదుర్కొన్న దాహిర్ రాజు భార్య పేరు?**
1) రాణీబాయి 2) పరిమళదేవి
3) సూరజ్‌దేవి 4) రాణి పద్మిని

**28. అరబ్బులు హిందువులు, బౌద్ధులు ఇతర పాలితులను ఏమని వ్యవహరించారు?**
1) జిమ్మీలు 2) తైవైఫ్‌లు
3) కాఫిర్‌లు 4) మ్లేచ్ఛులు

**29. గజనీ మహమ్మద్ ధ్వంసం చేసిన శ్రీ చక్రస్వామి ఆలయం ఎక్కడ ఉంది?**
1) కనోజ్ 2) మధుర
3) ముల్తాన్ 4) స్థానేశ్వరం

**30. సోమనాథ్ దేవాలయాన్ని గజనీ మహమ్మద్ ఎప్పుడు ధ్వంసం చేసాడు?**
1) క్రీ.శ. 1020 2) క్రీ.శ. 1022
3) క్రీ.శ. 1023 4) క్రీ.శ. 1025

**31. కింది వాటిలో సరైంది ఏది?**
1) కితాబ్–ఉల్–యామ్ని గ్రంథం – ఉత్బి
2) కితాబ్–ఉల్–హింద్ గ్రంథం – అల్‌బెరూనీ
3) బహ్మన్‌నామా గ్రంథం – అజారీ
4) పైవన్నీ సరైనవే

**32. గజనీ మహమ్మద్ దండయాత్రను తొలిసారి ఎదుర్కొన్న హింద్‌షాహీ రాజు ఎవరు?**
1) జయపాలుడు 2) ఆనందపాలుడు
3) త్రిలోచనపాలుడు 4) భీమపాలుడు

**33. ఖజురహోలోని దేవాలయాలను ఏ శైలిలో నిర్మించారు?**
1) ఇండో–గ్రీక్ 2) ఇండో–ఆర్యన్
3) ద్రావిడ 4) గోథిక్

**34. జతపరచండి.**

| | |
|---|---|
| i) జయనకుడు | a) కుమారపాల చరిత్ర |
| ii) రాజశేఖరుడు | b) మాలతీ మాధవం |
| iii) హేమచంద్రుడు | c) ప్రబోధ చంద్రోదయం |
| iv) భవభూతి | d) పృథ్వీరాజ విజయం |
| v) ఆనందవర్ధనుడు | e) కర్పూర మంజరీ |

1) i-e, ii-a, iii-d, iv-c, v-b
2) i-c, ii-e, iii-b, iv-a, v-d
3) i-d, ii-e, iii-a, iv-b ,v-c
4) i-b, ii-c, iii-a, iv-e, v-d

**35. కశ్మీర్‌లోని ‘మార్తాండ సూర్యాలయం’ నిర్మాత ఎవరు?**
1) హరిసింగ్
2) లలితాదిత్య ముక్తాపీడుడు
3) బాలాదిత్య 4) జయపాలుడు

**36. ‘శిలా నిర్మిత సుందరనగరం’ అని దేన్ని పిలిచేవారు?**
1) ఉదయ్‌పూర్ 2) భగత్‌పూర్
3) జైపూర్ 4) జోధ్‌పూర్

**37. ‘ఖండన ఖండఖాద్యం’ గ్రంథకర్త ఎవరు?**
1) శ్రీహర్షుడు 2) దండి
3) పద్మగుప్తుడు 4) కల్హణుడు

**38. ప్రతీహారులు తాము ఎవరి సంతతికి చెందిన వాళ్లమని చెప్పుకొన్నారు?**
1) ఇంద్రుడు 2) లక్ష్మణుడు
3) వరుణుడు 4) బ్రహ్మ

**39. విద్యాధరుడు అనే రాజు ఏ వంశానికి చెందినవాడు?**
1) ఛందేల 2) సోలంకీ
3) పాల 4) పరమార

**40. ‘అరబ్బుల సింధూపై దండయాత్ర ఫలితం లేని విజయం’ అని అన్నదెవరు?**
1) జె.ఎన్. సర్కార్
2) రాధాకుముద్ ముఖర్జీ
3) లేన్‌పూల్ 4) వి.ఎ. స్మిత్

**41. హర్షుడి పాలనాకాలం ఏది?**
1) క్రీ.శ. 606 - 647
2) క్రీ.శ. 606 - 656
3) క్రీ.శ. 606 - 666
4) క్రీ.శ. 600 - 647

**42. ‘సూర్య శతకం’ రాసిందెవరు?**
1) బాణుడు 2) మతంగ దివాకరుడు
3) భర్తృహరి 4) మయూరుడు

**43. కింది వాటిలో సరికాని జత?**
1) యాత్రికుల్లో యువరాజు – హుయాన్‌త్సాంగ్
2) మహామోక్ష పరిషత్ – స్థానేశ్వరం
3) నలంద విశ్వవిదాలయం – రాజ్‌గిర్
4) కాదంబరి గ్రంథం – బాణుడు

**44. హర్షుడి తొలి రాజధాని ఏది?**
1) కనోజ్ 2) ఉజ్జయిని
3) శ్రీనగర్ 4) స్థానేశ్వరం

**45. కింది వాటిలో హుయాన్‌త్సాంగ్ రచన ఏది?**
1) నేచురల్ హిస్టరీ 2) ది ట్రావెల్స్
3) సి–యూ–కి 4) ఫో–కో–కి

**46. ‘సకలోత్తరాపథేశ్వరుడు’ అనేది ఎవరి బిరుదు?**
1) భాస్కర వర్మ 2) రెండో పులకేశి
3) రెండో ధ్రువసేనుడు 4) హర్షుడు

**47. హర్షుడి వంశం ఏది?**
1) పుష్యభూతి 2) పశ్చిమ చాళుక్య
3) ప్రతీహార 4) గహద్వాల

**48. కింది వాటిలో హర్షుడి రచన కానిది ఏది?**
1) నాగానందం 2) చండీ శతకం
3) రత్నావళి 4) ప్రియదర్శిక

**49. రెండో పులకేశి, హర్షుడి రాజ్యాల సరిహద్దుగా ఉన్న నది ఏది?**
1) యమున 2) గోమతి
3) నర్మద 4) కావేరి

**50. ‘రాజశ్రీ’ ఎవరు?**
1) హర్షుడి తల్లి 2) హర్షుడి కుమార్తె
3) హర్షుడి సోదరి 4) హర్షుడి పినతల్లి

**51. కింది వాటిలో సరైన జత ఏది?**
1) మహామోక్ష పరిషత్ – ఐదేళ్లకోసారి
2) ప్రభాకర వర్ధనుడు – హూణ హరిణ కేసరి
3) గృహవర్మ – మౌఖరి వంశం
4) పైవన్నీ సరైనవే

**52. జతపరచండి.**

పదజాలం
i) రాజస్తానీయ
ii) మహాబలాధీకృత
iii) భాండాగారాధీకృత
iv) తుల్యమేయ
v) ధ్రువాధికరణ

అర్థం
a) కోశాధికారి
b) అమ్మకం పన్ను
c) పన్ను వసూలు చేసే అధికారి
d) సేనాపతి
e) విదేశీ వ్యవహారాలు

1) i-e, ii-d, iii-c, iv-b, v-a
2) i-e, ii-b, iii-c, iv-d, v-a
3) i-c, ii-d, iii-a, iv-b, v-e
4) i-e, ii-d, iii-a, iv-b, v-c

**53. సి–యూకి గ్రంథం ప్రకారం, క్రీ.శ. 7వ శతాబ్దంలో భారతీయులు ఏం తినరని పేర్కొన్నారు?**
1) ఉల్లి, వెల్లుల్లి
2) మిరపకాయ, కందిపప్పు
3) అల్లం, మెంతులు
4) పెసరపప్పు, మినప పప్పు

**54. కనోజ్‌లో జరిగిన సర్వమత మహాసభ అధ్యక్షుడెవరు?**
1) భాస్కర వర్మ 2) హుయాన్‌త్సాంగ్
3) తాయిసుంగ్ 4) గౌడశశాంకుడు

**55. ‘దానధర్మ క్షేత్రం’ అని ఏ ప్రాంతాన్ని పిలుస్తారు?**
1) కనోజ్ 2) అజ్మీర్
3) ప్రయాగ 4) శ్రీనగర్

**56. హర్షుడి తండ్రి ఎవరు?**
1) ఆదిత్య వర్ధనుడు 2) రాజ్య వర్ధనుడు
3) ప్రభాకర వర్ధనుడు
4) భాస్కర వర్మ

**57. కింది వాటిలో సరైన జత ఏది?**
1) యశోమతీదేవి – హర్షుడి తల్లి
2) కామరూప – అసోం
3) సోమోద్భవ – నర్మదా నది
4) పైవన్నీ సరైనవే

## సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 3 | 2) 1 | 3) 2 | 4) 4 | 5) 1 |
| 6) 3 | 7) 4 | 8) 1 | 9) 2 | 10) 2 |
| 11) 1 | 12) 3 | 13) 2 | 14) 1 | 15) 3 |
| 16) 1 | 17) 2 | 18) 3 | 19) 4 | 20) 2 |
| 21) 4 | 22) 2 | 23) 2 | 24) 1 | 25) 3 |
| 26) 2 | 27) 1 | 28) 1 | 29) 4 | 30) 4 |
| 31) 4 | 32) 1 | 33) 2 | 34) 3 | 35) 2 |
| 36) 4 | 37) 1 | 38) 2 | 39) 1 | 40) 3 |
| 41) 1 | 42) 4 | 43) 2 | 44) 4 | 45) 3 |
| 46) 4 | 47) 1 | 48) 2 | 49) 3 | 50) 3 |
| 51) 4 | 52) 4 | 53) 1 | 54) 2 | 55) 3 |
| 56) 3 | 57) 4 | | | |

# మౌలికాంశాలపై పట్టు సాధిస్తే సమాధానాలు సులువే!



సూర సత్యనారాయణ

ప్రిన్సిపల్, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, శేరిలింగంపల్లి.

**'నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)ని సమర్థంగా అమలు చేసేలా పదో తరగతి జీవ శాస్త్రంలో అధ్యాయాలను పొందుపర్చారు. విద్యార్థులు ప్రతి పాఠ్య భాగంలోని మౌలికాంశాలపై పట్టు సాధిస్తే, ప్రశ్నలను ఏ రూపంలో ఇచ్చినా సులభంగా సమాధానాలు రాయొచ్చు.**

## అధ్యాయాల విశ్లేషణ

జీవశాస్త్రంలో మొత్తం పది అధ్యాయాలున్నాయి. అవి

1) పోషణ – ఆహార సరఫరా వ్యవస్థ
2) శ్వాసక్రియ – శక్తి ఉత్పాదక వ్యవస్థ
3) ప్రసరణ – పదార్థ రవాణా వ్యవస్థ
4) విసర్జన – వ్యర్థాల తొలగింపు వ్యవస్థ
5) నియంత్రణ – సమన్వయ వ్యవస్థ
6) ప్రత్యుత్పత్తి – పునరుత్పాదక వ్యవస్థ
7) జీవక్రియలో సమన్వయం
8) అనువంశికత
9) మన పర్యావరణం – మన బాధ్యత
10) సహజ వనరులు

సీసీఈ విధానంలో అధ్యాయాల వారీగా వెయిటేజీ ఉండదు. పబ్లిక్ పరీక్షల్లో విద్యా ప్రమాణాలకు మాత్రమే వెయిటేజీ ఉంటుంది.

**విద్యా ప్రమాణాలు**

| విద్యా ప్రమాణాలు | వెయిటేజీ | మార్కులు |
|---|---|---|
| విషయావగాహన | 40% | 16 |
| ప్రశ్నించడం, పరికల్పన చేయడం | 10% | 04 |
| ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు | 15% | 06 |
| సమాచార సేకరణ, నైపుణ్యాలు, ప్రాజెక్ట్ పనులు | 15% | 06 |
| బొమ్మలు గీయడం, నమూనాలు తయారు చేయడం | 10% | 04 |
| అభినందించడం, సౌందర్యాత్మక స్పృహ కలిగి ఉండటం, విలువలు పాటించడం, నిజ జీవిత వినియోగం, జీవ వైవిధ్యంపై సానుభూతి కలిగి ఉండటం | 10% | 04 |
| **మొత్తం** | **100%** | **40** |




- విద్యార్థులు విద్యా ప్రమాణాల వారీగా వెయిటేజీని దృష్టిలో ఉంచుకొని పాఠ్యాంశాలను అధ్యయనం చేయాలి.
- ప్రతి పాఠం చివర ఇచ్చిన కీలక పదాలను నిర్వచన రూపంలో చదవాలి.
- ప్రతి టాపిక్‌ను మైండ్ మ్యాపింగ్ విధానంలో చదివితే బాగా గుర్తుంటుంది.
- ప్రతి యూనిట్‌ను క్షుణ్నంగా చదవాలి, బట్టీపట్టే విధానాన్ని పూర్తిగా మానుకోవాలి.
- ప్రయోగాలు సొంతంగా చేయాలి. వాటికి సంబంధించిన అంశాలను తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులతో చర్చించి వివరంగా నమోదు చేసుకోవాలి.
- ప్రతి పాఠం చివర ఉన్న ప్రశ్నలను మాదిరి ప్రశ్నలుగా తీసుకొని అధ్యయనం చేయాలి.
- ఫ్లో చార్ట్‌లు, రేఖా చిత్రాలు, పటాలు, సరిపోల్చుకునే టేబుళ్లు, ప్యాసేజ్‌లకు సంబంధించినవి బాగా సాధన చేయాలి.
- పాఠ్యాంశంలోని విషయాల ఆధారంగా సొంతంగా నోట్స్ రూపొందించుకోవాలి.
- పాఠంలో ఇచ్చిన విషయాల గురించి ఆలోచించాలి, చర్చించాలి. ఆ విషయాలను నిత్య జీవిత అంశాలతో అన్వయించుకుంటూ చదవాలి.
- పాఠ్య పుస్తకంలోని సమాచారంతోపాటు గ్రంథాలయం, ప్రయోగశాల, ఇంటర్నెట్, క్షేత్ర పర్యటనలు, వృత్తి నిపుణులను కలవడం ద్వారా కావాల్సినంత సమాచారాన్ని సేకరించాలి.
- మూల్యాంకనానికి సంబంధించి నిర్దిష్ట నమూనాలో 'కీ' ఉండదు. కాబట్టి ప్రశ్నకు సంబంధించిన జవాబులు కచ్చితంగా ఇలానే రాయాలి అనే నియమం లేదు. అందువల్ల విద్యార్థులు స్వేచ్ఛగా, విశ్లేషణాత్మకంగా జవాబులు రాయొచ్చు.

## ప్రశ్నపత్రం - ప్రశ్నల సరళి

టెన్త్ పబ్లిక్ పరీక్షలో జీవశాస్త్ర ప్రశ్నపత్రం 40 మార్కులకు ఉంటుంది. సమయం 2 గంటల 45 నిమిషాలు. ప్రశ్నపత్రం చదవడానికి 15 నిమిషాల సమయాన్ని అదనంగా ఇస్తున్నారు.

### సెక్షన్-1

క్రమసంఖ్య 1 నుంచి 4 వరకు వ్యాస రూప ప్రశ్నలు ఇస్తారు. ఒక్కో ప్రశ్నకు 4 మార్కులు $4 \times 4 = 16$. ఈ నాలుగు ప్రశ్నలకు ఇంటర్నల్ చాయిస్ ఉంటుంది.

### సెక్షన్-2

క్రమసంఖ్య 5 నుంచి 10 వరకు స్వల్ప సమాధాన ప్రశ్నలుంటాయి. వీటికి నాలుగు లేదా ఐదు వాక్యాల్లో జవాబులు రాయాలి. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు $2 \times 6 = 12$ వీటికి చాయిస్ ఉండదు.

### సెక్షన్-3

క్రమ సంఖ్య 11 నుంచి 17 వరకు అతి స్వల్ప సమాధాన ప్రశ్నలుంటాయి. ప్రతి ప్రశ్నకు 1 మార్కు $1 \times 7 = 7$. ఈ ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాల్లో సమాధానాలు రాయాలి.

### సెక్షన్-4

క్రమసంఖ్య 18 నుంచి 27 వరకు బహుళైచ్ఛిక సమాధాన తరహా (మల్టిపుల్ చాయిస్) ప్రశ్నలుంటాయి. ఒక్కో ప్రశ్నకు అరమార్కు కేటాయించారు. $\frac{1}{2} \times 10 = 5$.

## పరీక్ష విధానం - ఉత్తీర్ణత లక్ష్యం

వార్షిక పబ్లిక్ పరీక్షలో భౌతిక, రసాయన శాస్త్రం 40 మార్కులకు, జీవశాస్త్రం 40 మార్కులకు ఉంటాయి. రెండు పేపర్లు కలిపి 80 మార్కుల్లో ప్రతి విద్యార్థి కనీసం 28 మార్కులు (35 శాతం) సాధిస్తే ఉత్తీర్ణులుగా పరిగణిస్తారు.

## నిర్మాణాత్మక మూల్యాంకనం

భౌతిక రసాయన, జీవశాస్త్రాలకు సంబంధించి 20 మార్కులను నిర్మాణాత్మక మూల్యాంకనానికి (Formative Assesment) కేటాయించారు. ఈ నిర్మాణాత్మక మూల్యాంకనంలో కనీస మార్కులు సాధించాలనే నియమం లేదు.

# The validity of the GST registration?



K.V. Gnana Kumar

*Director, DBS, Hyderabad*

## Model Questions




**1.** The Banking Ombudsman may reject a complaint at any stage if it appears to him that a complaint made to him ____:
a) If the Compensation sought from the Banking Ombudsman is beyond Rs. 20 lakh
b) If it requires consideration of elaborate documentary and oral evidence
c) If the proceedings before the Banking Ombudsman are not appropriate for adjudication of such complaint
d) If the complaint is without any sufficient cause
e) All the above

**2.** Who among the following set up the Credit Guarantee Fund Trust for Micro and Small Enterprises (CGTMSE)?
a) GOI b) Ministry of MSME
c) SIDBI d) a & c
e) Reserve Bank of India

**3.** Who among the following can issue Commercial Paper(CP)?
a) Corporates
b) Primary Dealers
c) All India Financial Institutions
d) a, b, & c e) a & b only

**4.** As per the latest audited balance sheet, If the tangible net worth of the company is not less than ______ crore, then the corporate would be eligible to issue CP.
a) 4 b) 3 c) 2
d) 5 e) None of these

**5.** Compensation amount not exceeding Rs. _____ lakh to the complainant for mental agony and harassment may be awarded by Banking Ombudsman.
a) 1 b) 2 c) 3
d) 5 e) None of these

**6.** As per the existing Priority Sector guidelines Which of the following categories are there?
a) Export Credit b) Agriculture
c) Social Infrastructure
d) Renewable Energy
e) All of these

**7.** Currency note of Rs. 500 will have ' five bleed lines on left and right in raised print'. Similarly how many bleed lines are there on the left and right in Rs. 2000 currency note?
a) 3 b) 4 c) 6 d) 7 e) 8

**8.** Which of the following forms are used for Acknowledgement of registration for GST?
a) Form GSTR -1
b) Form GSTR -2
c) Form GST REG-02
d) Form GST REG
e) None of these

**9.** If the fourth letter in PAN CARD is 'P' then it denotes _____:
a) Company b) Firm
c) Person d) Trust
e) HUF

**10.** The validity of the GST registration certificate is:
a) One year b) Two years
c) Five years
d) Valid till it is canceled
e) None of these

**11.** The Headquarters of TransUnion CIBIL is located in _________ :
a) Chennai b) Kolkatta
c) Mumbai d) Bengaluru
e) None of these

**12.** Net Owned Funds of a Non-Banking Finance Company should be Rs.______ to get the NBFC license from RBI.
a) 100 Lakh b) 150 Lakh
c) 200 Lakh d) 250 Lakh
e) None of these

**13.** In NRE account "R" stands for:
a) Residential b) Recoverable
c) Resident d) Residual
e) None of these

**14.** Bharat Nirman is a four-year business plan embarked by the Government of India for providing rural infrastructure in the areas of:
a) Irrigation & water supply
b) Electrification c) Housing
d) Telecommunication & connectivity
e) All the above

**15.** NIXI stands for:
a) National & International Exchange of India
b) National Internet Exchange of India
c) National Inter Exchange Interest
d) None of the above
e) National Industrial Exchange of India

**16.** The present chairman of the US Federal Reserve is:
a) Alan Greenspan
b) Gordon Brounes
c) Janet Yellen d) George Bush
e) Ben Bernanke

**17.** The name of Microsoft Corporation India's IT initiative for setting up IT kiosks in rural areas is named:
a) Aadhar b) Saksham
c) Swadhan d) Shakthi
e) Pradhan

**18.** The Demutualisation Ordinance amending the Securities Contracts (Regulation) Act, 1956 deals with:
a) Operations of foreign mutual funds in India
b) Rules and regulations for issue of different securities in the capital market
c) Compulsory corporatisation of stock exchanges to bring about transparency and efficiency in their operations
d) Process of converting paper based securities into electronic form
e) Only a & b

**KEY**

| | | | |
|---|---|---|---|
| 1) e | 2) d | 3) d | 4) a |
| 5) a | 6) e | 7) d | 8) c |
| 9) c | 10) d | 11) c | 12) c |
| 13) c | 14) e | 15) b | 16) c |
| 17) b | 18) c | | |

# లోపించిన పారిశుధ్యం

**రోగాల బారిన ప్రజలు**

- పట్టించుకోని బల్దియా
- వైద్య సిబ్బంది అప్రమత్తం..

జగిత్యాల:జిల్లా కేంద్రంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. పలు వార్డుల్లో దోమలు విజృంభించి జ్వరాలు వ్యాపిస్తున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మురుగుకాలువలన్నీ పొంగాయి. ఫలితంగా పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. బల్దియా అధికారులు సకాలంలో చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు రోగాలబారిన పడుతున్నారు. ఇళ్ల మధ్య ఉన్న కుంటలు, చుట్టుపక్కల చెత్తాచెదారం రోజుల తరబడి నీరు నిలువ ఉండటంతో దోమల బెడద తీవ్రం అవుతోంది. తాగునీరు సైతం కలుషితం అవుతోంది. ఈ నీటిని తాగిన ప్రజలకు విషజ్వరాలతోపాటు చికున్‌గున్యా, డెంగీ ప్రబలుతున్నాయి. ముఖ్యంగా 32వ వార్డులోని అమీన్‌పురలో డెంగీతో పలువురు బాధపడుతున్నారు. వైద్యశాఖ అధికారులు అప్రమత్తమై రక్తనమూనాలు సేకరిస్తున్నప్పటికీ బల్దియా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి.

**ప్రమత్తమైన వైద్యాధికారులు**

వ్యాధులు ప్రబలిన వెంటనే స్పందించి ఆయా ప్రాంతాలకు వెళ్లి మందులు పిచికారీ చేయడంతో పాటు రక్తనమూనాలు సేకరిస్తున్నారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.



పందుల స్వైర విహారం

### వేధిస్తున్న పారిశుధ్య సమస్య



అమీన్‌పురలో ఇంట్లో పిచికారీ చేస్తున్న వైద్య సిబ్బంది

పారిశుధ్య సమస్య ప్రజల ప్రాణాలకు ఇబ్బందికరంగా మారింది. తాగునీటి సరఫరాలో లీకేజీలు కావడం, క్లోరినేషన్ చేయకపోవడంతో చాలామంది కలుషిత నీరే తాగుతున్నారు. ఇప్పటికే కొన్ని కాలనీల్లో జ్వరాలతో బాధపడుతున్నారు. అధికారులు సైతం అవగాహన కల్పించడంలో విఫలమవుతున్నారు. మలేరియా, ఫైలేరియా, డెంగీ వ్యాధుల పట్ల అప్రమత్తం చేయడం, ప్రజారోగ్య విభాగం సైతం పట్టించుకోవడం లేదు.

### కనబడని ఫాగింగ్

జిల్లా కేంద్రంలో ఫాగింగ్ ఏ ప్రాంతంలోనూ కన్పించడం లేదు. పట్టణంలో మొత్తం 38 వార్డులున్నాయి. ఇందులో 1,83,638 జనాభా ఉంది. సుమారు 25 వేలకు పైగా ఇళ్లు ఉన్నాయి. ఫాగింగ్ మాత్రం ఏ వార్డులోనూ చేయడం లేదని స్థానిక ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్నారు. జగిత్యాల బల్దియాలో ఒకే ఫాగింగ్ మిషన్ ఉంది. అది కూడా చెడిపోయింది. దీంతో అధికారులు ఫాగింగ్ ఊసే ఎత్తడం లేదు. మరమ్మతు చేయిస్తామన్న అధికారులు ఇప్పటివరకు చేయడం లేదు.

### లీకేజీలు అరికట్టేదెన్నడో?

పట్టణంలో ప్రధానమైన సమస్య మంచినీటి పైప్‌లైన్ లీకేజీలు. జగిత్యాలలో 12 వేల నల్లా కనెక్షన్లు ఉన్నాయి. ప్రతి వార్డుల్లో నల్లా కనెక్షన్లనే వాడుతున్నారు. మంచినీటి పైప్‌లైన్ లీక్ కావడంతో మురికినీరు అందులో కలుషితమవుతోంది. ప్రజలు వాటినే తాగి రోగాల బారిన పడుతున్నారు. పైప్‌లైన్ లీకేజీలను అరికట్టడంలో సైతం అధికారులు విఫలమవుతున్నారు.

### ఖాళీ స్థలాల్లో నీరు

జిల్లా కేంద్రంలో ఎక్కువగా ఖాళీ స్థలాలున్నాయి. దీంతోపాటు శివారు కాలనీల్లో డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో మురికినీరు బయటకే ప్రవహిస్తోంది. ఖాళీ స్థలాల్లో చెత్తాచెదారం పడేయడంతో వర్షపునీరు నిలిచి లార్వాలు నిలువ ఉంటున్నాయి. దీంతో పందులు స్వైరవిహారం చేయడంతో ఈగలు, దోమలతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ముఖ్యంగా మలేరియా, డెంగీ విస్తృతంగా సోకుతోంది. ఖాళీస్థలాల్లో నిలువ నీరు లేకుండా చేయడంలో బల్దియా విఫలమవుతోంది. కనీసం ఆయిల్‌బాల్స్ వేయడం లేదు.

---

ఎన్‌హెచ్

## కుదింపునకు నో!

- తిరస్కరించిన కౌన్సిల్

కోరుట్ల: పట్టణ శివారులోని రెండు వైపులా మున్సిపల్ మాస్టర్‌ప్లాను సవరించి జాతీయ రహదారిని కుదించేందుకు జరిగిన యత్నాలకు బ్రేక్ పడింది. బుధవారం మధ్యాహ్నం మున్సిపల్ చైర్మన్ శీలం వేణు అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పాల్గొన్నారు. సమావేశంలో కీలకంగా జాతీయ రహదారి వెంట రోడ్డును 200 ఫీట్ల నుంచి 100 ఫీట్లకు కుదించేందుకు తాము చేసిన వినతిని ఉపసంహరించుకుంటున్నామని కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం పేర్కొన్నారు. బీజేపీ కౌన్సిలర్ ఇందూరి సత్యం రోడ్ల కుదింపును వ్యతిరేస్తున్నానని ప్రకటించారు. వీరికి మిగిలిన కౌన్సిలర్లు మద్దతు ప్రకటించారు. రైస్‌మిల్ పక్కన ఉన్న రోడ్డును 80ఫీట్ల నుంచి 60 ఫీట్లకు మార్చేందుకు కౌన్సిల్ ఆమోదించింది. కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం మాట్లాడుతూ.. కోరుట్లకు రెవెన్యూ డివిజన్ విషయంలో అన్యాయం జరిగిందన్నారు. డబుల్ బెడ్ రూం నిర్మాణం ఎప్పుడు జరుగుతాయని ప్రశ్నించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రఫీయొద్దీన్, కోరుట్ల రెవెన్యూ డివిజన్ విషయంలో న్యాయం చేయాలని కోరుతూ ఆందోళన వ్యక్తం చేశారు. మద్దుల చెరువు మత్తడి ఎత్తు పెంచాలని బీజేపీ కౌన్సిలర్ ఇందూరి సత్యం కోరగా ఎమ్మెల్యే స్పందించి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి, డీఈ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో రాచరిక పాలన

- ఎస్సీ, ఎస్టీలపైదాడులు పెరిగాయి
- శ్రీకాంత్ కుటుంబానికి రూ.50 లక్షలు చెల్లించాలి
- ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల



వెల్గటూరు(ధర్మపురి): రాష్ట్రంలో రాచరికపాల నడుస్తోందని ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం అన్నారు. ఈఈ వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న మండలంలోని ఎండపల్లికి చెందిన ఇంజినీర్ శ్రీకాంత్ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై దాడులు పెరుగుతున్నాయని, ప్రశ్నిస్తే పోలీసులతో గొంతు నొక్కుతోందని పేర్కొన్నారు. రాష్ట్రం వచ్చాక దళితులపై దాడులే మిగులుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేరెళ్ల ఘటన, మంథనిలో మధుకర్ హత్య, పెద్దపల్లిలో దాడులు ఇందులోభాగమేనన్నారు. శ్రీకాంత్ మృతికి కారణమైన ఈఈని వెంటనే అరెస్ట్‌చేసి.. ఉద్యోగంలోంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఓ దళితుడు చనిపోతే అదే సామాజికవర్గానికి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు స్పందించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. విషయాన్ని డీజీపీ, జాతీయ కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని, వచ్చేనెల 6న పెద్దఎత్తున ర్యాలీ చేపడతామని అన్నారు టీపీవైఎస్ ఉపాధ్యక్షులు సుద్దాల లక్ష్మణ్, బొల్లం మల్లేశ్, ప్రచార కార్యదర్శి, ఎస్.అజయ్, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి కండి మహేశ్, అధ్యక్షుడు బుచ్చి లింగం, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాల్సిందే

కొండగట్టు(మల్యాల): జగిత్యాల జిల్లాకు మెడికల్ కళాశాల మంజూరుచేయాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం కొండగట్టులో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సాధన సమితి సభ్యులు మాట్లాడుతూ.. జిల్లాకు మెడికల్ కళాశాల వస్తే.. నిరుపేదలకు సైతం వైద్యం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. వచ్చేనెల 7న జగిత్యాలలో కార్యాచరణ రూపొందిస్తామన్నారు. కార్యక్రమానికి ప్రతిగ్రామం నుంచి పార్టీలకతీతంగా తరలిరావాలన్నారు. కళాశాల మంజూరయ్యేవరకూ పోరాటం చేయాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వీరబత్తిని శోభరాణి, ఎంపీపీ తైదల శ్రీలత, కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు బండ శంకర్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు అయిల్నేని సాగర్‌రావు, జేఏసీ కన్వీనర్ ప్రభాకర్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నేళ్ల రాజేశ్వర్‌రెడ్డి, కొడిమ్యాల మండల అధ్యక్షుడు అనుమండ్ల రఘు, టీవీ.సత్యం, మల్యాల గణేష్, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పోలీస్‌స్టేషన్ నుంచి దొంగ పరార్

జగిత్యాల క్రైం: జగిత్యాల పట్టణ పోలీస్‌స్టేషన్ పోలీసుల అదుపులో ఉన్న ఓ దొంగ పరారయ్యాడు. జగిత్యాల పట్టణంలోని చిలుకవాడకు చెందిన మహేందర్ జంబిగద్దె ప్రాంతంలో ఓ ద్విచక్ర వాహనం, టౌన్‌హాల్ సమీపంలో షాపింగ్ కాంప్లెక్స్‌లో షటర్లు పగులగొట్టి దొంగతనానికి పాల్పడ్డాడు. అతడిని పట్టణపోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. విచారణ చేపడుతుండగా.. సోమవారం తెల్లవారుజామున పోలీసుల కళ్లుగప్పి పరారయ్యాడు. అతడికోసం పోలీసులు బృందాలుగా ఏర్పడి గాలిస్తున్నారు. బుధవారం రాత్రి వరకు దొంగ ఆచూకీ దొరకకపోవడంతో పోలీసులు ఆందోళనకు గురవుతున్నారు.

### గ్రేడ్–2 మున్సిపల్ కమిషనర్‌గా సంపత్‌కుమార్

జగిత్యాల:రాష్ట్ర పురపాలక శాఖ పరిధిలో పనిచేస్తున్న గ్రేడ్–3 మున్సిపల్ కమిషనర్లను గ్రేడ్–2 కమిషనర్లుగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర పురపాలక శాఖ కార్యదర్శిగా నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. జగిత్యాలలో పనిచేస్తున్న ఎ.సంపత్‌కుమార్ గ్రేడ్–3 కేడర్‌లో ఉండగా ఆయనకు గ్రేడ్–2గా పదోన్నతి లభించింది. అలాగే కోరుట్లలో పనిచేస్తున్న ఎ.వాణి సైతం గ్రేడ్–2 మున్సిపల్ కమిషనర్‌గా నియమితులయ్యారు.

## పల్లెకు పోదాం.. చలో చలో

▶మొదటిపేజీ తరువాయి

గ్రామాల్లో పర్యటించి, గ్రామ సభల నిర్వహణ ద్వారా రైతు వ్యవసాయ సమితి గ్రామ, మండల కమిటీలను వేయనున్నారు. వచ్చే నెల 14వ తేదీలోగా మండల, నియోజకవర్గం, జిల్లా వరకు అన్ని స్థాయిల్లోనూ ఈ కమిటీలు పూర్తిచేయాల్సి ఉన్నందునా క్షేత్రస్థాయిలో పర్యటించి కసరత్తు పూర్తి చేయనున్నారు. అదేవిధంగా భూసర్వేలో ప్రతీ మూడు గ్రామాలకు ఒక అధికారుల బృందం ఉంటుంది. దీంతో ఒక్కో ప్రజాప్రతినిధి మూడు గ్రామాలు యూనిట్‌గా పనిచేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు.

**ఆర్ఎస్ఎస్ కమిటీలు, సమగ్ర భూసర్వేలు ప్రాధాన్యం..**

వచ్చే వానకాలం (ఖరీఫ్), యాసంగి (రబీ) సీజన్లలో సాగుచేసే రైతన్నలకు ఎకరానికి రూ.4 వేలు పెట్టుబడి కింద అందించే లక్ష్యసాధన కోసం రైతు సమన్వయ సమితుల ఏర్పాటు, సమగ్ర భూ సర్వేలు ప్రాధాన్యంగా మారాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమం సక్సెస్ బాధ్యతలను మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై పెట్టినట్లు చెప్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామస్థాయిలో 15 మంది, మండల, జిల్లాస్థాయిల్లో 24 మంది చొప్పున ఎంపిక చేసేందుకు పెద్దమొత్తంలో కసరత్తు చేస్తున్నారు. సుమారుగా 16,695 మందిని ఈ కమిటీల కోసం సిఫారసు చేయాల్సి ఉండగా, అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు ఈ కార్యక్రమం కీలకంగా మారింది. ఇందుకోసం రెవెన్యూ ప్రక్షాళన, సమగ్ర భూసర్వే, రైతు సమన్వయ సమితుల ఏర్పాటు కార్యక్రమాల అమలు లక్ష్యంగా సీఎం కేసీఆర్ ఇన్‌చార్జీలుగా ఆర్థిక, పౌరసరఫరాలశాఖ మంత్రి ఈటల రాజేందర్, రాజన్నసిరిసిల్ల, జగిత్యాల జిల్లాలకు ఐటీ, పురపాలకశాఖల మంత్రి కె.తారకరామారావులకు బాధ్యతలు అప్పగించారు. వీరే ఆయా జిల్లాల్లో గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా స్థాయి వరకు రైతు సమన్వయ సమితి కమిటీల సభ్యులు, రైతుల పేర్లు సిఫారసు చేయనున్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయి నియామకాల్లో కీలకంగా వ్యవహరించనున్నారు.

**2019 ఎన్నికలపైనా మొదలైన చర్చ..**

టీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో అన్ని అంశాలపై మాట్లాడిన సీఎం కేసీఆర్ 2019 ఎన్నికలను ప్రస్తావించడం.. ఇదే సమయంలో ప్రజాప్రతినిధులు పల్లెబాట పట్టడం రాజకీయ విశ్లేషకుల్లో చర్చనీయాంశం అవుతోంది. సుమారు 10 రోజులపాటు అధికార పార్టీ ప్రజాప్రతినిధులు పల్లెబాట పట్టడం ఒక రకంగా రాజకీయ వాతావరణం వేడెక్కనుంది. రైతు సమన్వయ కమిటీలు, భూసర్వేల అంశాలతోపాటు సీఎం కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల్లో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు తెలియజేయాలని, సాగునీటి ప్రాజెక్టులను అడ్డుకుంటున్న ప్రతిపక్షాల తీరును వివరించాలని కూడా నేతలకు సూచించారు.

# వినాయక నిమజ్జనానికి బందోబస్తు

- నిమజ్జన ప్రాంతాల్లో పటిష్ట భద్రత
- ఎస్పీ అనంతశర్మ

**జగిత్యాలక్రైం:** జిల్లాలో వినాయక నిమజ్జనాన్ని భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశామని ఎస్పీ అనంతశర్మ చెప్పారు. జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో నిమజ్జన భద్రతపై బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో 3450 వినాయక విగ్రహాలు ప్రతిష్ఠించారని, ఈనెల 2 నుంచి 5 వరకు ఆయా ప్రాంతాల్లో నిమజ్జనం చేయనున్నారని చెప్పారు. రహదారుల తోపాటు నిమజ్జన ప్రాంతాల్లో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాలను ముందుగానే వినాయక మండపాల నిర్వాహకులను తెలుసుకుని ఆయా ప్రాంతాల్లో భద్రత ఏర్పాట్లుచేయాలని సూచించారు. జిల్లాలో ఈనెల 2న 679 వినాయకులు, 3న 1049, 4న 1082, 5న 789 విగ్రహాలను నిమజ్జనం చేయనున్నారన్నారు. భద్రత ఏర్పాట్లను స్థానిక ఎస్సైలు, సీఐలు పర్యవేక్షించాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దని సూచించారు. జిల్లాలో ఇప్పటికే ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లాలో 70మందిని బైండోవర్ చేసినట్లు చెప్పారు. సమావేశంలో డీఎస్పీలు కరుణాకర్, మల్లారెడ్డి, సీఐలు ప్రకాశ్, కృపాకర్, శ్రీనివాస్, సురేందర్ పాల్గొన్నారు.


అనంతశర్మ

# అమ్మను బతికించండి..!

- ధర్మపురి మండలవాసికి స్వైన్‌ఫ్లూ
- వైద్యానికి రూ. 3.5లక్షల అప్పు
- చేతిలో చిల్లిగవ్వ లేని వైనం..
- ప్రయివేట్ ఆస్పత్రినుంచి గాంధీ ఆస్పత్రికి...
- మెరుగైన వైద్యం అందించాలని ఓ కొడుకు ఆవేదన

**ధర్మపురి:** 'మా అమ్మకు స్వైన్‌ఫ్లూ వ్యాధి సోకింది. వైద్య చేయిద్దామంటే చేతిలో చిల్లిగవ్వలేదు.. సాయం చేసి నా తల్లిని బతికించండి' అంటూ ఓ కొడుకు కన్న తల్లి కోసం ప్రాధేయపడుతున్నాడు. ధర్మపురి మండలం నక్కలపేట గ్రామానికి చెందిన ముడిమడుగులు గంగవ్వ కొన్నాళ్లుగా ఊపిరితిత్తుల నొప్పితో బాధపడుతోంది. పది రోజుల క్రితం జగిత్యాలకు వెళ్లగా.. అక్కడి నుంచి కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి, మందుల ఖర్చు లక్ష పైగా అయింది. వ్యాధి నిర్ధారణ కాకపోవడంతో హైదరాబాద్ తీసుకెళ్లారు. వారం నుంచి డక్కన్ ఆస్పత్రిలో వైద్య చేయించుకుంటోంది. పరీక్షలు చేయగా.. స్వైన్‌ఫ్లూ సోకిందని వైద్యులు నిర్ధారించారు.


చికిత్స పొందుతున్న గంగవ్వ

### చేతిలో చిల్లి గవ్వలేక..

గంగవ్వది నిరుపేద కుటుంబం. ఆమె భర్త గంగారం గతంలో గల్ఫ్‌దేశానికి వెళ్లి అప్పుల పాలై ఇంటిముఖం పట్టాడు. రూ.80 వేల అప్పు చేసి మూడు నెలల క్రితం మరోసారి దుబాయి వెళ్లాడు. కొడుకు రాజేంద్రప్రసాద్ డిగ్రీ, కూతురు రవళి ఇంటర్ చదువుతున్నారు. వారికి కేవలం 15గుంటల స్థలం ఉంది. కుటుంబం గడవడానికి గంగవ్వ వ్యవసాయ కూలీగా పనిచేస్తోంది. అమ్మ వైద్యం కోసం కుమారుడు రాజేంద్రప్రసాద్ 3.5లక్షల వరకు అప్పు చేశాడు. ఆమొత్తంతో ఇన్నాళ్లు వైద్యం చేయించాడు. ప్రస్తుతం చేతిలో చిల్లిగవ్వ లేవు. దీంతో డక్కన్ ఆస్పత్రి నుంచి బుధవారం గాంధీ ఆస్పత్రికి తరలించినట్లు రాజేంద్రప్రసాద్ తెలిపాడు. చేతిలో చిల్విగవ్వలేక ఇబ్బందులు పడుతున్నామని, తన తల్లిని బతికించడంటూ కుమారుడు బోరున విలపిస్తూ తెలిపాడు. మెరుగైన వైద్యం అందితే తల్లి బతుకుందని ఆవేదన వ్యక్తం చేశాడు.

# అర్హులకు పథకాలు చేరువ కావాలి

- ఇన్‌చార్జి జేసీ ముషారఫ్ ఫారూఖీ


చిన్నారులతో మాట్లాడుతున్న ముషారఫ్ ఫారూఖీ

**జగిత్యాలరూరల్:** ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరువకావాలని జాయింట్ కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ అన్నారు. గ్రామ తనిఖీలో భాగంగా మండలంలోని గుట్రాజ్‌పల్లి ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా అధికారులు చొరవ చూపాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరుశాతం పెంచాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వసంక్షేమ పథకాల వివరాలను గ్రామపంచాయతీల్లో ఉంచాలని సూచించారు. సర్పంచ్ దమ్మని విజయలక్ష్మి, ఎంపీడీవో శ్రీలతరెడ్డి పాల్గొన్నారు. కల్లెడ గ్రామ శివారులోని కల్లెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ తనిఖీచేశారు. ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు.

# నాన్నకు మరింత సాయం అందిస్తాం..

- యశోద ఆసుపత్రి వైద్యులతో మాట్లాడిన కల్వకుంట్ల


ఎమ్మెల్యే కల్వకుంట్లతో మాట్లాడుతున్న ప్రకాశ్ కూతుళ్లు

**కోరుట్ల:** 'సార్..నాన్న బాగుపడటానికి మీరు.. దాతలు బాగాసాయం చేశారు.. ఆయన కోలుకుంటున్నారు. మరికాస్త సాయం అందితే మా నాన్న ప్రాణాలతో ఇంటికి వస్తాడన్న ఆశ ఉంది..మీరే ఆదుకోవాలని' కోరుట్లకు చెందిన ఎక్కల్‌దేవి ప్రకాశ్ కూతుళ్లు మాధురి, మనీష, లక్ష్మీప్రసన్న బుధవారం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావును వేడుకున్నారు. వీరి ఆవేదనను గుర్తించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ యశోద ఆసుపత్రికి ఇదివరకు రూ.4లక్షలు ఎల్‌వోసీ ఇప్పించామని, దీంతో పాటు చికిత్స ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆ వెంటనే యశోద ఆసుపత్రి నిర్వాహకులతో మాట్లాడారు. ప్రకాశ్ చికిత్స అందించాలని ఎంత డబ్బులు ఖర్చు అయినా సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఇప్పిస్తామని చెప్పారు. ఈమేరకు ఆసుపత్రి యజమాన్యం చికిత్సకు హామీ ఇచ్చిందని తెలిపారు. అనంతరం ప్రకాశ్ కూతుళ్లు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఆయనతోపాటు టీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, నాయకులు గుడ్ల మనోహర్, యాటం చిట్టి, ఆడెపు మధు ఉన్నారు.

# అల్ఫోర్స్ కళాశాలలో అష్టోత్తర భోగాలు

**జగిత్యాలటౌన్:** నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలో అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో విఘ్నేశ్వరుడిని వివిధ రకాల పూలతో అలంకరించారు. 108 దీపాలంకరణ సహిత భోగాలతో నివేదనచేశారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏవో రంగారావు, ప్రిన్సిపాల్ విజయ్ శ్యాం, అధ్యాపకులు పాల్గొన్నారు.


పూజలు నిర్వహిస్తున్న నరేందర్ రెడ్డి

# తెలంగాణ సామాజిక రచయితల సంఘం అధ్యక్షుడిగా హరి అశోక్

**జగిత్యాలరూరల్:** తెలంగాణ సామాజిక రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడిగా హరి అశోక్‌కుమార్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు గడిల సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర సహాయ అధ్యక్షుడు కామిడి సతీశ్‌రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. కొన్ని సంవత్సరాలుగా అశోక్‌కుమార్ పలు సామాజిక అంశాలను వెలుగులోకి తెచ్చారని పేర్కొన్నారు. దీంతో ఆయనను జిల్లా అధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు.

# నృసింహుడి హుండీ ఆదాయం రూ.17.29లక్షలు

**ధర్మపురి:** ధర్మపురి లక్ష్మీనృసింహుడి హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. 41రోజుల హుండీ ఆదాయం రూ.17.29లక్షల సమకూరినట్లు దేవస్థానం ఈవో సుప్రియ తెలిపారు. 13.5 గ్రాముల మిశ్రమ బంగారం, 2కిలోల 820 గ్రాముల మిశ్రమ వెండి, 25విదేశీ నోట్లు వచ్చినట్లు తెలిపారు. దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ నవీన్‌కుమార్, దేవస్థానం చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

# మహా బతుకమ్మకు ఏర్పాట్లు

**జగిత్యాల:** బతుకమ్మ పండగకు ఘనకీర్తి లభించేలా రికార్డుస్థాయిలో మహాబతుకమ్మ సంబరాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు అమర్‌దీప్‌గౌడ్ తెలిపారు. జగిత్యాలలోని ఎంపీ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి బతుకమ్మ పండగను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. ఇందులో భాగంగా సెప్టెంబర్ 26న హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో 40వేల మంది మహిళలతో రికార్డుస్థాయిలో మహాబతుకమ్మ సంబరాలు జరుగుతాయని తెలిపారు.

## పోస్ట్‌కార్డు ఉద్యమం


రాయికల్: పోస్టుకార్డులతో యువకులు


మేడిపెల్లి: పోస్టుకార్డులు ప్రదర్శిస్తున్న ఉపాధ్యాయులు

**రాయికల్(జగిత్యాల):** జగిత్యాలలో వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ లోక్‌సత్తా, న్యాయ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్‌కు బుధవారం పోస్టుకార్డులు పంపించారు. వెంటనే వైద్య కళాశాలను ప్రారంభించాలని కోరారు. సాయికుమార్, అల్లె పురుషోత్తం, తిరుపతి, శేఖర్, స్వామి పాల్గొన్నారు.

**మేడిపెల్లి(వేములవాడ):** సీపీఎస్‌ను రద్దు చేయాలని, సమానపనికి సమానవేతనం ఇవ్వాలని కోరుతూ రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత్ పరిషత్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్‌కు పోస్టుకార్డులు పంపించారు. మండలకేంద్రంలో బుధవారం భాష పండిత్‌లు సమావేశమయ్యారు. జీవో 17, 18 ప్రకారం సవరించిన దానికనుగుణంగా అమలుచేయాలన్నారు. భాషాపండిత్‌లకు పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయులందరికీ సమానపనికి సమానవేతనం ఇవ్వాలని కోరారు. భాష పండితుల సంఘం మండల అధ్యక్షుడు సయ్యద్‌పాష, గౌరవ అధ్యక్షుడు శ్రీపాదవెంకట్రాములు, కార్యదర్శి రంగు రాజేశం, సభ్యులు ఎస్ శ్రీనివాస్, సంజన, లక్ష్మి పాల్గొన్నారు. సెప్టెంబర్ 1ని బ్లాక్‌డేగా పాటించాలని కోరుతూ ముద్రించిన వాల్‌పోస్టర్‌ను తహసీల్దార్ కార్యాలయంలో ఆవిష్కరించారు. డీటీ కృష్ణ, ఆర్‌ఐలు రాజశేఖర్, గౌస్ పాల్గొన్నారు.



వెల్గటూరు: మండలంలోని గుల్లకోట అనుబంధ గ్రామమైన కోడి పుంజులపల్లికి వెళ్లే రహదారి నడువరాకుండా బురదమయం మారింది. వర్షానికి మోకాలు లోతు గుంతలు ఏర్పడ్డాయి. గుంతల్లో వర్షపునీరు నిలిచింది. ఈరోడ్డుమీద వెళ్లడానికి ద్విచక్రవాహన దారులు జంకుతున్నారు.

### వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346643

# నత్తే నయం

- సాగుతున్న డంపింగ్‌యార్డుల నిర్మాణం
- మెజారిటీ గ్రామాల్లో పూర్తికాని వైనం
- కట్టిన చోట నిరుపయోగం

వెల్గటూరు: స్వచ్ఛ భారత్‌లో భాగంగా గ్రామాల్లో సంపూర్ణ పారిశుధ్యం నెలకొల్పాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరడంలేదు. పంచాయతీ కార్మికులు సేకరించిన చెత్త వేయడానికి ఈజీఎస్ కింద ప్రత్యేకంగా డంప్‌యార్డులు నిర్మించాలనే లక్ష్యం రెండేళ్లయినా ముందుకు సాగడంలేదు. ఇంటింటా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించి సంపూర్ణ పారిశుధ్య గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలనే ఆశయంకూడా పూర్తిస్థాయిలో నెరవేరలేదు. కాగితాల్లో మాత్రం 100 శాతం పారిశుధ్య గ్రామాలుగా నమోదు చేసుకున్నారు. డంపింగ్ యార్డులు లేకపోవడంతో సేకరిస్తున్న చెత్తను ఊరు చివర్లో రోడ్ల పక్కన పడేస్తున్నారు. దీని నుంచి దుర్గంధంతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. డ్రైనేజీల్లో పూడిక కూడా తొలగించకపోవడంతో గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది.



వెల్గటూరులో రోడ్డు పక్కనే పడేసిన చెత్త

**26 జీపీలు 5 అనుబంధ గ్రామాలు**

స్వచ్ఛ భారత్‌లో భాగంగా అన్ని గ్రామాల్లో ఈజీఎస్ కింద డంపింగ్ యార్డులు నిర్మించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇప్పటి వరకు 14 గ్రామాల్లో మాత్రమే డంపిగ్‌యార్డులు పూర్తి చేశారు. 12 జీపీలు, 5 అనుబంధ గ్రామాల్లో నిర్మాణం పూర్తికాలేదు. అనువైనస్థలం దొరకటం లేదని అధికారులు అంటున్నారు. దీంతో చెత్త సేకరణతో పాటు 50 మంది కూలీలకు 10 రోజుల పాటు పని కల్పించనట్లవుతుంది. దీంతో గ్రామాల్లో పరిశుభ్రత నెలకొంటుందని ప్రభుత్వం భావించింది. చెత్త తరలించడానికి అన్ని గ్రామాలకు కేంద్రం రిక్షాలను అందజేసింది.

### స్థల సేకరణలో జాప్యం



కొన్ని గ్రామాల్లో డంపింగ్ యార్డులు పూర్తి చేశాం. ఇంకా కొన్ని గ్రామాల్లో ప్రభుత్వ స్థలం అందుబాటులో లేదు. ఉన్నా ఊరికి చాలా దూరంగా ఉండటం అనువైది లేకపోవటంతో జాప్యం జరుగుతుంది. అనువైన స్థలాన్ని గుర్తించి డంప్‌యార్డుల నిర్మాణం పూర్తి చేస్తాం.

-పురుషోత్తంరావు, ఎంపీడీవో

**ఈజీఎస్ అధికారులపై పీడీ ఆగ్రహం**

చెత్త డంప్‌యార్డుల నిర్మాణంలో జాప్యంపై పీడీ అరుణశ్రీ ఈజీఎస్ సిబ్బంది, ఎంపీడీవోపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రెండేళ్లక్రితం ఈజీఎస్ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డులు నిర్మించాలని చెప్పాం. ఇప్పటి వరకు పనులు పూర్తి కాలేదు. ఏం చేస్తున్నారు? తమాషా అనుకుంటున్నారా' అని మందలించారు. చెత్త డంపింగ్ యార్డులు, ఇంకుడుగుంతలు, నాడెపు కంపోస్ట్ నిర్మాణం సెప్టెంబర్ 15 వరకు పూర్తి చేయాలని ఆదేశించారు.

## న్యూస్ బాక్స్

### గ్రామాల్లో అధికారుల పర్యటన

పెగడపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం అధికారులు పర్యటించారు. ఆకస్మిక తనిఖీలో భాగంగా ఆరవెల్లిలో మండల ప్రత్యేక అధికారి రామానుజాచార్య, లింగాపూర్‌లో ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, నందగిరిలో తహసీల్దార్ లక్ష్మారెడ్డి పర్యటించారు. ఆయా గ్రామాల్లో హరితహారం పథకంలో నాటిన మొక్కలను పరిశీలించి, వాటర్‌డే అమలవుతున్న తీరును పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, రేషన్ దుకాణాలు తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన నాణ్యత పరిశీలించారు. వారు మాట్లాడుతూ ప్రతి బుధవారం తప్పకుండా మొక్కలకు నీళ్లు పోయించాలని సిబ్బందికి సూచించారు. ఎంపీపీ సత్తయ్య, ఆయా గ్రామాల సర్పంచులు మమత, మురళి, ఆర్ఐ ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

### స్వరాష్ట్ర గొర్రెలు అందించాలి

వెల్గటూరు: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ గొర్రెలను స్వరాష్ట్రంలోనే కొనుగోలు చేసి తూకంపై యాదవులకు అందజేయాలని తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు బల్కం మల్లేశ్‌యాదవ్ డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి తెస్తున్న గొర్రెలు అనారోగ్యం బారిన పడి చని పోతున్నాయన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎలుక భగవాన్‌యాదవ్, మండల అధ్యక్షుడు అల్లె వెంకటేశ్‌యాదవ్, జిల్లా కార్యదర్శి బైకని రవీందర్, యూత్ మండల అధ్యక్షుడు అమ్ముల నరేశ్‌యాదవ్, కొమ్ము రాంబాబు, మాచర్లరాజయ్య, కుమార్, ఓదెలు పాల్గొన్నారు.

### 'ప్రభుత్వ వైద్యంపై నమ్మకం కల్గించాలి'

పెగడపల్లి: ప్రభుత్వ వైద్యంపై నమ్మకం కలిగేలా ప్రజలకు వైద్య సేవలు అందించాలని మండల ప్రత్యేక అధికారి రామానుజాచార్య అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, తహసీల్దార్ లక్ష్మారెడ్డితో కలిసి ఆయన బుధవారం సందర్శించారు. మందుల నిల్వలు పరిశీలించి రోగులకు అందుతున్న సేవలపై వైద్యాధికారి సుధాకర్‌ను అడిగి తెలుసుకున్నారు. రెండో వైద్యాధికారి, ఇద్దరు స్టాఫ్ నర్సులు డిప్యూటేషన్‌పై వెళ్లడంతో ఇబ్బందిగా ఉందని వైద్యాదికారి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. హెల్త్ సూపర్‌వైజర్లు శ్రీనివాస్, జనార్దనాచారి, శోభ పాల్గొన్నారు.

## ఖిలాపత్ దివస్ విజయవంతం చేయాలి

గొల్లపల్లి: సీపీఎస్ రద్దు కోసం సెప్టెంబర్ 1న జరిగే ఖిలాపత్ దివస్‌కు మద్దతుగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులందరూ సామూహిక సెలవు పెట్టాలని కోరుతు టీఎస్‌పీఎస్ జిల్లా సంఘం ఆధ్వర్యంలో పాఠశాలల వెంట ప్రచారం చేశారు. సంఘం రాష్ట్రం అధ్యక్షులు విశ్వనాథ సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు మంతెనకౌశిక్ మండలంలోని ఆత్మకూర్, దమ్మన్నపేట, రాజోల్లపల్లి, లక్ష్మీపూర్, భీంరాజ్‌పల్లి పాఠశాలలకు వెళ్లి సామూహిక సెలవు పెట్టాలని కోరారు. అబ్బాపూర్‌లో మాట్లాడుతు సెప్టెంబర్ 1న ఉద్యోగ, ఉపాధ్యాయులకు చీకటి రోజని అభివర్ణించారు. రాష్ట్ర కార్యదర్శి విక్రంబాబు, గౌరవ అధ్యక్షుడు శర్మ, ప్రధాన కార్యదర్శి సధారాణి, గిరి శ్యాంసుందర్, భూమన్న, చంద్రమౌళి, రమేశ్, వెంకటేశ్ పాల్గొన్నారు.



అబ్బాపూర్‌లో ప్రచారం చేస్తున్న సంఘం నాయకులు

**తహసీల్దార్‌కు వినతి**

గొల్లపల్లి: సీపీఎస్ రద్దు కోసం సెప్టెంబర్ 1న సామూహిక సెలవు పెట్టాలని కోరుతూ మండల వీర్వోలు తహసీల్దార్ సుమాచొదరికి వినతి పత్రం అందజేశారు. సీపీఎస్‌ను ముక్త కంఠంతో ఖండించాలన్నారు. వీర్వో సీనియర్ అసిస్టెంట్ చంద్రిక, శ్రీలత, నర్సయ్య, శేఖర్‌రెడ్డి, గౌస్, అన్వేష్ ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

పెగడపల్లి: మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను బుధవారం ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ అందజేశారు. మండలంలోని అయితిపల్లి గ్రామానికి చెందిన కొడిమ్యాల అజయ్‌కు రూ. 23వేలు, గౌడ మల్లేశంకు 15 వేలు, బతికపల్లి గ్రామానికి చెందిన అడవ రమకు రూ.28 వేల చొప్పున మంజూరయ్యాయి. ఈ మేరకు సంబంధించిన చెక్కులను చీఫ్‌విప్ ఈశ్వర్ పంపిణీ చేశారు. వైద్య ఖర్చుల కోసం వారు దరఖాస్తు చేసుకోగా ఈ ఆర్థిక సాయం మంజూరైనట్లు ఆయన తెలిపారు. మండల కో–ఆప్షన్ సభ్యుడు మహ్మద్ జానీపాషా, టీఆర్ఎస్ నాయకులు గజ్జల స్వామి, మల్లారెడ్డి, తిరుపతి, రమేశ్ ఉన్నారు.

గొల్లపల్లి: ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను సంబంధిత వ్యక్తులకు చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ బుధవారం అందజేశారు. మండలంలోని దట్నూర్ గ్రామానికి చెందిన నాగుల సురేష్ రూ.21వేలు, చిల్వాకోడూర్‌కు చెందిన దీటి గంగవ్వకు రూ.12,500, తిర్మాళాపూర్‌కు చెందిన శివరాత్రి మంజులకు రూ.21వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాంపెల్లి హన్మండ్లు, సర్పంచ్ రమేశ్, ఎంపీటీసీ ఇప్ప భాగ్య పాల్గొన్నారు.

## లోకల్ వాయిస్

### సౌకర్యాలు మెరుగుపర్చాలి



వెల్గటూరు: మండలంలోని ఎండపల్లి గ్రామం క్రీడాకారులకు నిలయం. ఇక్కడ జాతీయస్థాయిలో వాలీబాల్, పరుగు పందెంలో రాణిస్తున్న క్రీడాకారులు ఉన్నారు. వారు వ్యాయామం, ప్రాక్టీస్ చేసుకోవడానికి గ్రౌండ్‌లో వసతులు మెరుగు పర్చాలి.

-బైకని కొంరయ్య, ఎండపల్లి

### స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి



వెల్గటూరు: ధర్మారం జగిత్యాల ప్రధాన రహదారిపై ఎండపెల్లి గ్రామానికి వెళ్లే క్రాస్ రోడ్డు వద్ద స్పీడ్‌బ్రేకర్లు వేసి ప్రమాదాలు నివారించాలి. ధర్మారం వెళ్లే బైపాస్ రోడ్డు వైపు, ఎండపల్లి వైపు రెండు స్పీడ్ బ్రేకర్లు వేయాలి.

-సీగిరి ఆనంద్, చెర్లపల్లి

## వెండితెర



**లై:** శ్రీనివాస (జగిత్యాల– 221333) 11.30, 2.30,6.00,9.00

**ఫిదా:** బాలాజీ (జగిత్యాల– 2212 65) 11.00, 2.00, 6.00, 9.00

**దర్శకుడు:** నటరాజ్(జగిత్యాల) 11.00, 2.00, 6.00, 9.00

**నేనే రాజు నేనే మంత్రి**
శ్రీరామ (జగిత్యాల) 11.00, 2.00, 6.00, 9.00

**జబ్‌హరీ..మెట్‌సెజల్:**
దుర్గరాజా కళామందిర్ (జగిత్యాల) 11.30, 2.30, 6.30,9.30

# బొజ్జ గణపయ్యకు పూజలు



వెల్గటూరు: కోటిలింగాలలో పూజలు చేస్తున్న భక్తులు



పెగడపల్లిలో..

**వెల్గటూరు:** మండలంలోని కోటిలింగాల ఆర్‌అండ్‌ఆర్ కాలనీ వినాయక మండపంలో బుధవారం గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. నక్క జగన్నాథ్‌యాదవ్ భక్తులకు అన్నదానం చేశారు.

### అన్నదానాలు

**పెగడపల్లి:** మండలంలోని పలు గ్రామాల్లో వినాయక మండపాల వద్ద బుధవారం అన్నదానం చేపట్టారు. పెగడపల్లిలోని రజక సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేశుడి వద్ద రాములు–లక్ష్మి దంపతులు, సహకార సంఘం గణపతి వద్ద గణేశ్ యువమిత్ర సభ్యులు అన్నదానం చేశారు. సర్పంచ్ తాటిపాముల రాజు, వైస్ ఎంపీపీ కరుణాకరావు, సహకార సంఘం చైర్మన్ వోరుగంటి రమణారావు,ప్రవీణ్‌రావు పాల్గొన్నారు.

### లక్ష గరికల నైవేద్యం

**గొల్లపల్లి:** గొల్లపల్లిలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి సంఘం మండల అధ్యక్షుడు బొల్లం రమేశ్ రమ దంపతులు లక్ష గరికల నైవేద్యం సమర్పించారు. పట్టణ అధ్యక్షుడు వెంకటరమణ, చాడ సత్తయ్య, అనంతుల భూమయ్య, ఎర్ర సంపత్, వెలిచాల బుచ్చయ్య, మల్లేశం, హన్మండ్లు పాల్గొన్నారు.

## Zone Guide

### నియామకం



**వెల్గటూరు:** బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా వెల్గటూరుకు చెందిన సుద్దాల శ్రీనివాస్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు గాజుల నాగరాజు బుధవారం లేఖ విడుదల చేశారు. నియామకానికి సహకరించిన అధ్యక్షుడు నాగరాజు, అధికార ప్రతినిధి భార్గవ రాం, ప్రధాన కార్యదర్శి గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు గంట్యాల రాజేందర్‌కు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

### నేడు లింగాపూర్‌లో సివిల్‌రైట్స్ డే

**పెగడపల్లి:** మండలంలోని లింగాపూర్‌లో గురువారం సివిల్‌రైట్స్ డే నిర్వహించనున్నట్లు తహసీల్దార్ లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## భాగవత సప్తాహం ప్రారంభం



గ్రంథాలను తీసుకెళ్తున్న ఆలయ చైర్మన్



ప్రవచనం చెప్తున్న సీతారామశాస్త్రి

**ధర్మపురి:** ధర్మపురి శ్రీలక్ష్మీ నృసింహస్వామి అనుబంధ దేవాలయమైన శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో భాగవత సప్తహం బుధవారం ఘనంగా ప్రారంభించారు. ధర్మపురికి చెందిన బ్రహ్మశ్రీ గుండి సీతారామశాస్త్రి ప్రవచనాలతో వారం రోజులు భాగవతం భక్తులకు వివరిస్తారు. ముందుగా దేవస్థానం ఈవో సుప్రియ ఆధ్వర్యంలో దేవాలయం నుంచి మేళతాళాలతో సీతారామశాస్త్రికి స్వాగతం పలికారు. భాగవత గ్రంథాలను ఆయన స్వగృహం నుంచి ఊరేగింపుగా తీసుకెళ్లి ఆలయంలో ప్రారంభోత్సవం చేశారు. భాగవతంతో భక్తి భావం పెరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ భాగవతం చదవాలని సూచించారు. శ్రీ కృష్ణలీలలు అమోఘమని, వాటిని వ్యాస మహర్షి భాగవతంలో పొందుపర్చిన తీరు అద్భుతం అని కొనియాడారు. దేవస్థానం చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాలు శ్రీనివాస్ ఉన్నారు.

# నిబంధనలు పాటించకుంటే చర్యలు



ధర్మపురి ఆస్పత్రిలో తనిఖీ చేస్తున్న తహసీల్దార్

**ధర్మపురి:** ప్రభుత్వం సూచించిన విధంగా నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని తహసీల్దార్ నవీన్‌కుమార్ హెచ్చరించారు. ధర్మపురిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం సందర్శించారు. వైద్యశాలలో వైద్యుల విధులు, సిబ్బంది వివరాలతో ప్రజలకు అందించే మందులపై అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో నెలకు ఎంత మందికి డెలివరీలు చేస్తున్నారని సిబ్బంది అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో పరిశుభ్రత ముఖ్యమని వైద్యులు ప్రతిరోజు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అనంతరం ధర్మపురిలోని శ్రీలక్ష్మీనరసింహ పెట్రోల్ పంపు తనిఖీ చేసి రీడింగును పరిశీలించారు. మండలంలోని రాజారం ప్రైమరీ పాఠశాల మధ్యాహ్న భోజనంకు సంబంధించిన వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని విద్యార్థులు తెలపడంతో నిర్వాహకులను ప్రశ్నించారు. మెనూ ప్రకారం భోజనం పెట్టకుంటే చర్య తీసుకుంటామని హెచ్చరించారు.

## చీఫ్‌విప్ ఈశ్వర్‌కు యాదవుల కృతజ్ఞతలు



**గొల్లపల్లి:** గొర్రెల కాపరులకు గ్రామంలో ఐదెకరాల ప్రభుత్వ భూమి కేటాయించడం.. అందుకు కృషి చేసిన చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్‌కు సంఘం మండల అధ్యక్షుడు ఆవుల సత్యం కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని తొమ్మిది గ్రామాలకు యాదవులకు ప్రభుత్వ భూమి ఐదు ఎకరాల చొప్పున కేటాయించినట్లు తెలిపారు. మండల కేంద్రంలో కుర్మ భవన నిర్మాణానికి రూ.2 లక్షలు కేటాయించినట్లు చెప్పారు. గ్రంథాలయ చైర్మన్ కటారి చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ కాంపెల్లి హన్మండ్లు, నారాయణరెడ్డి, లింగారెడ్డి, లచ్చన్న, మల్లయ్య, గంగయ్య పాల్గొన్నారు.

## ఇంటర్వ్యూ



**రాజేశ్**
**అంశం : రెవెన్యూ రికార్డుల శుద్ధి**
**తహసీల్దార్, వెల్గటూరు**

**వెల్గటూరు:**

**ప్రశ్న:** మండలంలో రెవెన్యూ విలేజ్‌లు ఎన్ని ఉన్నాయి?

**జవాబు:** మండలంలో22 రెవెన్యూ విలేజ్‌లు ఉన్నాయి.

**ప్రశ్న:** రెవెన్యూ రికార్డుల శుద్ధి ఏవిధంగా చేస్తున్నారు?

**జవాబు:** వీఆర్వో, వీఆర్‌ఏ టీముగా ఏర్పడి గ్రామంలో డోర్‌టుడోర్ పర్యటించి రైతుల వద్ద గల రికార్డులను తమ వద ఉన్న రికార్డులతో సరి చూస్తున్నారు.

**ప్రశ్న:** మండలంలో రెవెన్యూ ఖతాలు ఎన్ని ఉన్నాయి.?

**జవాబు:** మండలంలో 25000 రెవెన్యూ ఖాతాలు ఉన్నాయి.

**ప్రశ్న:** రెవన్యూ రికార్డుల శుద్ధి ఏమేరకు పూర్తి చేశారు?

**జవాబు:** రెవన్యూ రికార్డుల శుద్ధిప్రక్రియ60శాతం పూర్తయింది. మిగిలిన 40 శాతం మరో పదిహేను రోజుల్లో పూర్తి చేస్తాం.

**ప్రశ్న:** రికార్డుల్లో తప్పులేమైనా దొరుకుతున్నాయా?

**జవాబు:** రైతుల వద్ద ఉన్న రికార్డులను డోర్‌టు డోర్ తిరిగి పరిశీలించగా10 నుంచి 15 శాతం రికార్డులు తప్పగా నమోదు జరిగినట్లుగా తెలుస్తోంది. వీటిని ప్రత్యేకమైన రిజిస్టర్‌లో నమోదు చేస్తున్నాం. కరెక్ట్‌గా ఉన్నవాటిని ఆధార్‌తో లింక్ చేస్తున్నాం.

# ప్రభుత్వ భూమి ఆక్రమణపై ఫిర్యాదు



డెప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న సుద్దపల్లి గ్రామస్తులు

**పెగడపల్లి:** పెగడపల్లి మండలంలోని ఆరవెల్లి రెవెన్యూ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతుందని సుద్దపల్లి గ్రామస్తులు బుధవారం డెప్యూటీ తహసీల్దార్ సమ్మయ్యకు ఫిర్యాదు చేశారు. సర్వే నెంబరు 1338, 1403, 1447, 825, 903లో ప్రభుత్వ భూమి ఉండగా వీటి చుట్టూ ఉన్న రైతులతో పాటు ఇతరులు ఆక్రమించుకుని సాగు చేసుకుంటున్నారని ఫిర్యాదులో తెలిపారు. సుద్దపల్లి రైతులకు అందుబాటులో ఉన్న 5.20 ఎకరాల ప్రభుత్వ భూమిని దోమలకుంట గీత కార్మికులకు కేటాయించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భూమిని సుద్దపల్లి ప్రజల అవసరాలైన ఐకేపీ కేంద్రం నిర్వహణకు, డబుల్ బెడ్ ఇళ్లకు కేటాయించాలని కోరారు. భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ తిర్మని నర్సింహరెడ్డి, నాయకులు తిర్మని రాజిరెడ్డి, ఉపసర్పంచ్ స్వామి, రాచకొండ మోహన్‌రెడ్డి, లక్ష్మణ్, శ్రీరాం అంజయ్య, శంకరయ్య, తిరుపతి, లచ్చయ్య ఆశయ్య, నారాయణ, మల్లేశం, తదితరులు ఉన్నారు.





కోరుట్ల పట్టణంలోని జాతీయ రహదారిపై ఆవులు సంచారం వాహనదారులకు ఇబ్బందిగా మారింది. రాత్రి పూట ఆవులను గుర్తించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికే చాలామంది గాయపడ్డారు.

### వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440061630, 9848499500

# పంచాయతీ రోడ్లపై పట్టింపేది?

పంచాయతీ రోడ్లు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటున్నాయి. గుంతలు పడినా.. ధ్వంసమైనా.. పూర్తిగా శిథిలావస్థకు చేరినా పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. దీంతో ఈ రోడ్లపై ప్రయాణం నరకప్రాయంగా మారింది. మరమ్మతు చేయాలని ఎన్నిసార్లు విన్నవించినా స్పందించే వారు కరువయ్యారు. కనీసం ఆర్ అండ్‌బీ పరిధిలోకి మార్చాలని కోరినా ఎవరూ పట్టించకోని పరిస్థితి..

- శిథిలావస్థలో రహదారులు
- మరమ్మతు లకూ నోచు కోని వైనం
- ఆర్అండ్‌బీ పరిధిలోకి మార్చాలని వినతి



అధ్వానంగా ఉన్న చింతకుంట రోడ్డు

**కథలాపూర్:** గుంతల రోడ్ల నుంచి విముక్తి కలగాలంటే తమ గ్రామాల్లోని పంచాయతీరాజ్‌శాఖ పరిధిలోని రోడ్లను రోడ్ల భవనాల శాఖలోకి మార్చాలని మండలంలోని పలు గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు ఏళ్లుగా వినతిపత్రాలు ఇస్తున్న మోక్షం లభించడంలేదు. రోడ్లను ఆర్అండ్‌బీ పరిధిలోకి మార్చాలని ఉమ్మడి రాష్ట్రంలో ఎన్ని ప్రయత్నాలు చేసిన ఫలించలేదు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి మూడేళ్లు గడిచినా పురోగతి లేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పంచాయతీరాజ్‌లో నిధుల కొరత**

కథలాపూర్ మండలంలోని అన్ని గ్రామాలకు తారు రోడ్డు సౌకర్యం ఉంది. కొన్ని గ్రామాలకు పంచాయతీరాజ్‌శాఖ నిధులతో తారురోడ్లు ఏర్పాటు చేశారు. ఆ శాఖలో నిధుల కొరతతో తిరిగి ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోవడంలేదు. ఆర్అండ్‌బీ శాఖ పరిధిలో ఉన్న రోడ్ల మరమ్మతుకు ఏటా అధికారులు ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఆ శాఖలో నిధులు పుష్కలంగా ఉండటమే ఇందుకు కారణమని పలువురు అభిప్రాయపడుతున్నారు. తమ గ్రామాల రోడ్లను కూడా ఆర్అండ్‌బీ పరిధిలోకి మార్చాలని కోరుతున్నారు. అప్పుడే రోడ్లకు మహర్దశ పడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**పంచాయతీ రోడ్లు ఇవే..**

కథలాపూర్ మండలంలో 18 గ్రామాలుండగా.. కథలాపూర్ మండలకేంద్రం నుంచి భూషణరావుపేట గ్రామం మీదుగా చింతకుంట వరకు ఆరు కిలోమీటర్లు, కోరుట్ల మండలం పెద్దగుండు నుంచి పెగ్గెర్ల గ్రామం మీదుగా చింతకుంట వరకు 15 కిలోమీటర్ల దూరం, అంబారిపేట ఎక్స్ రోడ్డు నుంచి తుర్తి వరకు 6 కిలోమీటర్లు, చింతకుంట నుంచి దుంపేట వరకు 3 కిలోమీటర్లు దూరం రోడ్లు పంచాయతీ పరిధిలో ఉన్నాయి. వీటిని ఆర్అండ్‌బీ శాఖలోకి మార్చాలని ఆయా గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. అప్పట్లో సంబంధితశాఖ మంత్రిని కలిసి వినతిపత్రాలు కూడా అందించారు. పంచాయతీరాజ్ శాఖ నుంచి సంబంధిత ఫైళ్లను ఆర్అండ్‌బీ అధికారులు తీసుకుని పరిశీలించారు. అప్పట్లో తెలంగాణ ఉద్యమం ఉధృతం కావడంతో బ్రేక్ పడింది. మళ్లీ పురోగతి కరువైందని ఆయా గ్రామాల నాయకులు పేర్కొంటున్నారు. గుంతల రోడ్లపై ప్రయాణం నరకంగా ఉంటుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు స్పందించాలని కోరుతున్నారు.

## న్యూస్ బాక్స్

### నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన డీఎస్పీ

**మెట్‌పల్లి:** పట్టణంలోని వట్టివాగులో ఆదివారం నిర్వహించే వినాయక నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లను డీఎస్పీ మల్లారెడ్డి బుధవారం పరిశీలించారు. వాగులోకి విగ్రహాలను భక్తులకు బదులు క్రేన్ల ద్వారా వేయడానికి ఏర్పాట్లు చేయాలని, అవసరం మేరకు లైట్లను అమర్చాలని కమిషనర్ నర్సయ్యకు సూచించారు. ప్రమాదం జరుగకుండా విద్యుత్ తీగలు సరి చేయాలని ట్రాన్స్‌కో ఏఈ భూమేశ్వర్‌ను ఆదేశించారు. డీఎస్పీవెంట సీఐ సురేందర్, ఎస్సై అశోక్ ఉన్నారు.

### మండలస్థాయి క్రీడాపోటీలు ప్రారంభం

**ఇబ్రహీంపట్నం:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాల ఆవరణలో మండలస్థాయి క్రీడాపోటీలు బుధవారం ప్రారంభించారు. మండలంలోని 9 ప్రాథమిక, జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలకు చెందిన 112 మంది విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. బాలికలకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నామని ప్రతిభ కనబర్చిన వారిని సెప్టెంబర్ 13, 18 తేదీల్లో జగిత్యాలలో నిర్వహించే జిల్లాస్థాయి పోటీలకు పంపిక చేస్తామని పీడీ కృష్ణప్రసాద్ తెలిపారు.

**కథలాపూర్:** మండలస్థాయి పాఠశాల క్రీడలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ క్రీడలను ఎంఈవో ఆనందరావు ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. మండలస్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులను జోనల్‌స్థాయికి ఎంపిక చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం భూమయ్య, పీడీ విశ్వప్రసాద్, పీఈటీలు రాజుకుమార్, రవీందర్, మోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### అందరూ భక్తిభావం పెంపొందించుకోవాలి

**మెట్‌పల్లి:** అందరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామనుజ జీయర్‌స్వామి అన్నారు. పట్టణంలోని దుబ్బవాడలో శ్రీరాంయూత్ వినాయక మండపాన్ని బుధవారం ఆయన సందర్శించి మాట్లాడారు. భక్తి భావం లేక ఎక్కువ మంది అసహనంతో రగిలిపోతున్నారని, ఇది సమాజంలో అశాంతికి దారితీస్తుందన్నారు. భక్తి మార్గంలో నడిచేవారు ఓర్పు, ప్రశాంతత కలిగి ఉంటారన్నారు. జెట్టి లింగం, గోరుమంతుల నరేందర్, కైలాస్, అరుణ్, నిఖిల్ పాల్గొన్నారు.

# పాత పెన్షన్ పునరుద్ధరించాలి

**మెట్‌పల్లి:** కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం పురవీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుగుణాకర్‌రెడ్డి, డీఏవో హన్మంత్‌రెడ్డి, గోపాల్, శంకర్, కాంతయ్య, కృష్ణ, రమేశ్, అనురాధ తదితరులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న సీపీఎస్ ఉద్యోగులు

**సామూహిక సెలవుకు ఎస్టీయూ మద్దతు**

**కోరుట్లరూరల్:** సీపీఎస్ విధానం రద్దు చేయాలని ఉపాధ్యాయులు, ఉద్యోగులు సెప్టెంబర్ 1న పెట్టే సామూహిక సెలవుకు మద్దతు ఇస్తున్నట్లు ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఆర్.భూమయ్య తెలిపారు. పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసేవరకు ఎస్టీయూ పోరాతుందని తెలిపారు. ప్రభుత్వ వెంటనే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్టీయూ మండల అధ్యక్షుడు నల్ల సాయికుమార్, ప్రధాన కార్యదర్శి పాలెపు శివరామకృష్ణ, కార్యవర్గ సభ్యులు సతీశ్‌గౌడ్, ఫక్రుద్దీన్, రాంప్రసాద్, శంకర్, చంద్రశేఖర్, అఖిల్ అహ్మద్, మహేశ్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

## లోకల్ వాయిస్

### బీటీ రోడ్డుగా మార్చాలి



మల్లాపూర్ మండల కేంద్రం నుంచి గొర్రెపల్లికి వడ్డెర కాలనీ నుంచి వెళ్లేందుకు నిర్మించిన మెటల్ రోడ్డును బీటీరోడ్డుగా మార్చాలి. మెట్‌పల్లి–మల్లాపూర్–వీవీరావుపేట బస్సును వడ్డెరకాలనీ మీదుగా నపిస్తే అందరికీ సౌకర్యంగా ఉంటుంది.

– డబ్బా రాజరెడ్డి, మల్లాపూర్

# న్యాక్ శిక్షణతో ఉపాధి

**కోరుట్లటౌన్:** న్యాక్ శిక్షణ నైపుణ్యాలతో ఉపాధి అవకాశాలు లభిస్తాయని మున్సిపల్ చైర్మన్ శీలం వేణు అన్నారు. స్థానిక మున్నూరు సంఘ భవనంలో కోరుట్ల ప్రైవేట్ ఎలక్ట్రికల్ వెల్ఫేర్ అసోసియేషన్ , నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ సంయుక్త నిర్వహణలో ఉచిత శిక్షణ తరగతులు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాక్ శిక్షణను ఉపయోగించుకుని ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలు సాధించాలని సూచించారు. నిరుద్యోగులు, కార్మికులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ పి.అశోక్‌కుమార్, నిర్వాహకులు సలీం, వెంకట్, సురేశ్, సదానందం, భూమేశ్వర్, గంగనర్సయ్య, రాములు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, అభ్యర్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ శీలం వేణు






**తెలుగు**

**అర్జున్‌రెడ్డి:** సాయికృష్ణ (మెట్‌పల్లి ) 11.00, 2.00, 6.00, 9.00;
**జయ జానకి నాయకా:** లక్ష్మీ (కోరుట్ల)11.30, 2.30, 6.30, 9.30;
**నేనే రాజు నేనే మంత్రి :** కిన్నెర(కోరుట్ల) 11.30, .30,6.00,9.00;
**లై:** లక్ష్మీ (మెట్‌పల్లి ) 11.00, 2.00, 6.00, 9.00;

## గణనాథా.. పాహిమాం



గణపతికి పూజలు నిర్వహిస్తున్న మహిళలు





బండలింగాపూర్‌లో 94 చేతుల వినాయకుడు, గణపతికి కలశ పూజ

**కోరుట్లటౌన్:** గణపతి నవరాత్రి ఉత్సవాలు నియోజకవర్గంలో వైభవంగా జరుగుతున్నాయి. ఆరో రోజు బుధవారం గణపతి మండపాల్లో స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అన్నదానం నిర్వహించారు. కోరుట్ల పట్టణంలో 18వ వార్డులో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ప్రారంభించారు. మంగళవారం రాత్రి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 108 నైవేద్యాలతో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 6వ వార్డు బీమునిదుబ్బలో నెలకొల్పిన వినాయకుని మండపం వద్ద కౌన్సిలర్ ఆడేపు కమల మధు ఆధ్వర్యంలో భక్తులకు 500 బట్ట సంచులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. గాండ్ల తిలకేశ్వర సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపం వద్ద కుంకుమార్చన నిర్వహించారు. వెలమ సంఘం ఆధ్వర్యంలో 108 కళశాలలతో వినాయకునికి అభిషేకం నిర్వహించారు.

**మెట్‌పల్లి:** పట్టణంలోని కళానగర్‌లో సరస్వతీ శిశు మందిర్ వద్ద సత్యనారాయణ వత్రం నిర్వహించారు. శ్రీరాం సేన మండపం వద్ద సహస్ర దీపాలంకరణ చేశారు. వాసవీ ఆలయంలో వినాయకునికి చక్కెరాభిషేకం జరిపారు. బోయవాడలో మనుమయ సంఘం మండపంలో సభ్యులు ప్రత్యేక పూజలు, అన్నదానం చేశారు.

**ఇబ్రహీంపట్నం:** మండల కేంద్రంలోని గంగపుత్ర చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద మంగళవారం రాత్రి 108 ప్రసాదాలను పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. బండలింగపూర్ గ్రామంలో వైఎంసీఏ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన 94 చేతుల మట్టి వినాయక విగ్రహం ఆకట్టుకుంటోంది. బుధవారం వైఎంసీఏ సభ్యులు 2500 మందికి అన్నదానం చేశారు.

**మల్లాపూర్:** మండలంలోని రత్నాపూర్, కుస్తాపూర్‌లో గణేశ్ మండపాల వద్ద అన్నదానం చేశారు. వేడుకల్లో జెడ్పీటీసీ దేవ ముత్తమ్మ, సినియర్ నాయకులు పాల్గొన్నారు. మల్లాపూర్‌లోని ఆల్‌ఫ్రెండ్స్ యూత్ గణేశ్ మండపంలో మహిళలు కుంకుమా పూజ చేశారు.

## మొక్కలను సంరక్షించాలి

**మల్లాపూర్:** పర్యావరణ పరిరక్షణకు అందరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎంఈవో శ్రీనివాస్ కోరారు. చిట్టాపూర్ గ్రామశివారులో వేంకటేశ్వరస్వామి గుట్ట వద్ద బుధవారం నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో మాట్లాడారు. మండల వ్యాప్తంగా ఎనిమిది లక్షల మొక్కలు నాటేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి భాగస్వాములను చేయాలని సూచించారు. నాటిన మొక్కలను హరితరక్షక దళాలతో రక్షించుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బోల్లపెల్లి సరోజన, ఎంపీటీసీ కోటగిరి జల, ఉపసర్పంచ్ గడ్డం లింగారెడ్డి, నాయకులు రాజాగౌడ్, కోటగిరి సురేశ్, నూతుల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

**ఇబ్రహీంపట్నం:** మండలంలోని బండలింగాపూర్ గ్రామంలో మంగళవారం రాత్రి మూడు పేకాట కేంద్రాలపై పోలీసులు దాడి చేశారు. 13 మందిని అదుపులోకి తీసుకుని రూ.30,630 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రామ్‌నాయక్ తెలిపారు.

మల్లాపూర్‌లో ఏడుగురు..

మల్లాపూర్:
మండల కేంద్రం శివారులో కొంతమంది ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఎస్సై సతీశ్ ఆధ్వర్యంలో పోలీసులు దాడిచేశారు. పేకాడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.1,995 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

## రిటైర్డ్ ఉద్యోగులు సామాజికసేవ చేయాలి



భువనేశ్వర్ దపంతులకు సత్కారం

**కథలాపూర్:** రిటైర్డ్ ఉద్యోగులు సామాజిక సేవ చేయాలని మార్క్‌ఫెడ్ రాష్ట్ర చైర్మన్ లోక బాపురెడ్డి కోరారు. కథలాపూర్‌లో ఎంపీడీవో భూమేశ్వర్ పదవీ విరమణ సన్మానసభ బుధవారం జరిగింది. ముఖ్య అతిథిగా బాపురెడ్డి హాజరై మాట్లాడారు. ఉద్యోగులు సామాన్యులకు సైతం ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. ఎంపీడీవో భూమేశ్వర్ సేవలను కొనియాడారు. అనంతరం ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రాజన్న, తహసీల్దార్ మధు, ఎంపీడీవో మచ్చ గీత, వైస్ ఎంపీపీ నాంపెల్లి లింబాద్రి, మార్కెట్ చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్ నాగేశ్వర్‌రావు, ప్రజాప్రతినిధులు, నాయకులు బాలె సుధాకర్, చిలుక రాజేంద్రప్రసాద్, శ్రీరాములు, మారుతి, గుండారపు గంగాధర్, మామిడిపెల్లి రవి, కల్లెడ శంకర్, అలీబాబ, కార్యదర్శులు, కారోబార్లు పాల్గొన్నారు.

**కోరుట్లరూరల్:** కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఇన్‌చార్జి కార్యదర్శిగా పని చేసిన సయ్యద్ సిరాజొద్దీన్ బుధవారం ఉద్యోగవిరమణ పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సిరాజొదీ ్దన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సింగిరెడ్డి నారాయణరెడ్డి, వైస్ చైర్మన్ అన్నం అనీల్, మున్సిపల్ చైర్మన్ శీలం వేణు, మార్కెట్ కమిటీ సభ్యులు అహ్మద్‌అలీ, వంతడుపుల అంజయ్య, మచ్చ గోపి, నీలి కాశీనాథం, కొత్త వాసు, ఉదయ్, కొత్త శంకరయ్య, రవి పాల్గొన్నారు.

## విధులు నిర్లక్ష్యంచేస్తే చర్యలు

**మల్లాపూర్:** విధులు నిర్లక్ష్యం చేసే ఉద్యోగులు, ఉపాధ్యాయులపై ఉద్యోగ, ఉపాద్యాయులపై కఠిన చర్యలు తప్పవని మండల ప్రత్యేకాధికారి, మార్కెటింగ్ ఏడీ ప్రకాశ్, తహశీల్దార్ రాజేశ్వర్, ఎంపీడీవో స్వరూప హెచ్చరించారు. మండలంలోని ముత్యంపేట, కొత్తదాంరాజుపల్లి, పాతదాంరాజుపల్లి గ్రామాల్లో బుధవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఎంఈవో శ్రీనివాస్, ఏపీఎం దేవరాజు, ఏపీవో వెంకన్న, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షైనీ, ఎంసీవో గంగాధర్‌నాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పాడిరైతుల సంక్షేమానికి కృషి

**మెట్‌పల్లి:** పాడి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవడానికి కృషి చేస్తామని కరీంనగర్ కోడాపరేటివ్ డెయిరీ చైర్మన్ రాజేశ్వర్‌రావు పేర్కొన్నారు. మండలంలోని వేంపేట పాల సేకరణ కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

డెయిరీ సభ్యులు ముగ్గరు ఇటీవల మరణించగా, వారి కుటుంబ సభ్యులకు ఆమ్‌ఆద్మీబీమా యోజన కింద ఒక్కొక్కరికి రూ.50 వేల చెక్కు అందజేశారు. 104 మంది విద్యార్థులకు రూ.800 చొప్పున ఉపకార వేతనాలు, 16 మందికి కల్యాణమస్తు పథకంలో భాగంగా పెస్తెమెట్టెలు అందించారు. కరీంనగర్ డెయిరీ పరిధిలో నిత్యం 1.30 లక్షల లీటర్ల పాలు సేకరిస్తున్నామని, దీనిని 2 లక్షలకు పెంచడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మేనేజర్ రవీందర్‌రావు, అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మీపతి, డైరెక్టర్ ప్రభాకర్‌రావు, సూపర్‌వైజర్ నరేశ్ తదితరులు పాల్గొన్నారు.



## Zone Guide

### నేడు విద్యుత్ బిల్లుల వసూలు

మల్లాపూర్ మండలం మల్లాపూర్, ముత్యంపేట, సిరిపూర్, రత్నాపూర్, రేగుంట, గుండంపల్లి, కొత్తదాంరాజుపల్లి గ్రామాల్లో గురువారం విద్యుత్ బిల్లులు వసూలు చేయనున్నట్లు టీఎస్ ట్రాన్స్‌కో ఏఈ మనోహర్ తెలిపారు.

### నేడు టీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

**కథలాపూర్:** కథలాపూర్‌లో గురువారం ఉదయం 11 గంటలకు అన్ని గ్రామాల టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తున్నామని పార్టీ మండలాధ్యక్షుడు నాగం భూమయ్య తెలిపారు.

### బీసీ ఐక్యసంఘర్షణ సమితి అధ్యక్షురాలిగా ఉమాదేవి

**మెట్‌పల్లి:** బీసీ ఐక్య సంఘర్షణ సమితి మెట్‌పల్లి డివిజన్ అధ్యక్షురాలిగా ఇబ్రహీంపట్నం మండలం కోజన్‌కొత్తూర్ గ్రామానికి చెందిన ఉమాదేవిని నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు అందె మారుతి తెలిపారు.

### బీజేపీ దళితమోర్చా అధ్యక్షుడిగా రాజేందర్



**కోరుట్లరూరల్:** భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా కోరుట్ల మండల అధ్యక్షుడిగా ఎకీన్‌పూర్‌కు చెందిన ఎర్ర రాజేందర్‌ను నియమించినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు అంబల్ల సుదర్శన్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

## పెట్రోల్ బంక్ తనిఖీ

**ఇబ్రహీంపట్నం:** మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్‌ను తహసీల్దార్ సుజాత బుధవారం తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్ట్రార్, పెట్రోల్, డీజిల్ ట్యాంక్‌లలో నిల్వ ఎంత ఉందో చూశారు. అనంతరం శాంపిళ్లు సేకరించారు. క్వాలిటీని చెక్ చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్, వీఆర్వో సురేందర్‌నాయక్ పాల్గొన్నారు.

## దవాఖానలో మందులు ఇస్తున్నారా?

**ఇబ్రహీంపట్నం:** మండల కేంద్రంతోపాటు మండలంలోని డబ్బా, ఫకీర్ కొండాపూర్ గ్రామాల్లో అధికారులు బుధవారం గ్రామ తనిఖీలు చేపట్టారు. మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ, తహసీల్దార్ సుజాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడారు. మందులు ఇస్తున్నారా అని అడుగగా, ఇస్తున్నారని చెప్పారు. అనంతరం తహసీల్దార్ సుజాత పాఠశాలలు, ఆంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీచేసి భోజనాలు పరిశీలించారు. ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ డబ్బా గ్రామంలో తనిఖీలుచేసి పాఠశాల అవరణలో మొక్కలు నాటారు.

## కూలి బకాయిలు ఇప్పించాలి

**మెట్‌పల్లి:** గత ఖరీఫ్ సీజన్‌లో మెట్‌పల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో వేంపేటలో జరిపిన ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి హమాలీల కూలి బకాయిలను పూర్తిస్థాయిలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సంఘం నాయకులు మధు సబ్ కలెక్టర్ కార్యాలయ డీఏవోకు బుధవారం వినతిపత్రం ఇచ్చారు. హమాలీలకు నిబంధనల ప్రకారం ఇవ్వాల్సిన కూలీ ఇవ్వకుండా తక్కువ మొత్తం చెల్లించారన్నారు. అవకతవకలపై విచారణ జరిపి హమాలీలకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

# వైద్యం..చోద్యం

పీహెచ్‌సీల్లో వెక్కిరిస్తున్న వైద్యుల కొరత

అందుబాటులో లేని సిబ్బంది

భయపెట్టిస్తున్న సీజనల్ వ్యాధులు

పెరుగుతున్న రోగుల సంఖ్య

ముందు చూపులేని వైద్యశాఖ

సిబ్బందే రోగులకు మందులిస్తున్న వైనం

వర్షాకాలం సగానికి వచ్చింది. వారం రోజులపాటు వర్షాలు ముసురుకున్నాయి. వాతావరణ మార్పులతో సీజనల్‌వ్యాధులు ప్రబలుతున్నాయి. దీంతో గ్రామీణ ప్రాంత రోగులు పీహెచ్‌సీలకు పరుగు తీస్తున్నారు. తీరా అక్కడికి వెళ్లాక వైద్యులు అందుబాటులో ఉండడం లేదు. పీహెచ్‌సీల్లో వైద్యులకొరత తీవ్రంగా ఉంది. వర్షాకాల వ్యాధులపై వైద్యశాఖ ముందు చూపు వహించకపోవడంతో రోగులు ఇబ్బంది పడాల్సి వస్తోంది. చాలా ప్రాంతాల్లో వైద్యులు డెప్యుటేషన్‌పైనే పని చేస్తున్నారు. దీంతో అక్కడి సిబ్బంది, నర్సులే రోగులను పరీక్షించి మందులు అందిస్తున్నారు. చేసేదేమిలేక రోగులు అక్కడి నుంచి ప్రయివేటు ఆస్పత్రికి పయనమవుతున్నారు. బుధవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పీహెచ్‌సీలను 'సాక్షి' విజిట్ చేయగా పలు ఆసక్తికర అంశాలు వెలుగులోకి వచ్చాయి..



కొత్తపల్లి పీహెచ్‌సీ

కరీంనగర్

## సౌకర్యాల కొరత

**టవర్‌సర్కిల్(కరీంనగర్):** కరీంనగర్ ఉమ్మడి మండలంలో 4 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. నగరంలోని మోర్తాజ్‌ఖాన్ ఏరియా, కట్టరాంపూర్, బుట్టి రాజారాం కాలనీలతో పాటు కొత్తపల్లి మండల కేంద్రంలో పీహెచ్‌సీలు ఏర్పాటు చేశారు.

**పెరుగుతున్న రోగుల సంఖ్య...**

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వస్తుండడంతో రోగుల తాకిడి కూడా పీహెచ్‌సీలకు పెరిగింది. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పీహెచ్‌సీలు పనిచేస్తున్నాయి. ప్రతి రోజు ఒక్కో పీహెచ్‌సీకి 100కు పైగా రోగులు వస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. అయితే సరిపడా సౌకర్యాలు లేకపోవడంతో సెలయిన్ ఎక్కించేందుకు, ఇంజక్షన్ చేసేందుకు ఇబ్బందిగా మారుతోంది. రోగుల సంఖ్య పెరిగినప్పటికీ సెలాయిన్స్, ఆంటిబయోటిక్స్ కొరత ఉంది. ఆసుపత్రి పరిసరాలు బాగానే ఉన్నా టాయిలెట్లు కంపు కొడుతున్నాయి. పరిశుభ్రత లోపించినట్లు రోగులు చెబుతున్నారు.

## సమస్యల ఆస్పత్రులు

జగిత్యాల

**జగిత్యాల:** జగిత్యాల నియోజకవర్గంలోని పీహెచ్‌సీల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ముఖ్యంగా ఈ ఆస్పత్రుల్లో సిబ్బంది కొరతతో ప్రజలకు మెరుగైన వైద్యం అందడం లేదు. గ్రామీణ ప్రాంతంలోని ప్రజల కోసం ప్రభుత్వం పీహెచ్‌సీలను ఏర్పాటు చేసినప్పటికీ సిబ్బందిని ఏర్పాటు చేయకపోవడంతో ఇబ్బందికరంగా మారింది. జగిత్యాల నియోజకవర్గంలో మూడు పీహెచ్‌సీలు ఉన్నాయి. కల్లెడ, సారంగాపూర్ మండల కేంద్రంలో, రాయికల్ మండల కేంద్రంలో పీహెచ్‌సీలు ఉన్నాయి. ఇందులో సారంగాపూర్ మండలంలో 24/7 ఆస్పత్రి కాగా రాయికల్ 30 పడకల ఆస్పత్రి కలిగి ఉంది. కల్లెడ ఆస్పత్రిలో ముగ్గురు వైద్యులుండాల్సి ఉండగా ఒక్కరే ఉన్నారు. మొత్తం 12 సబ్ సెంటర్లలో సబ్‌సెంటర్లు ఉన్నాయి. ఇద్దరు ఏఎన్‌ఎంలు ఖాళీగా ఉన్నాయి. ఐదుగురు సూపర్‌వైజర్లకు ఇద్దరే ఉన్నారు. సారంగాపూర్ మండల కేంద్రంలోని 27/7 ఆస్పత్రిలో ఇద్దరు డాక్టర్లు ఉండాల్సి ఉండగా ఒక డాక్టరే ఉన్నారు. 16 మంది ఏఎన్‌ఎంలు ఉండాల్సి ఉండగా నలుగురు ఖాళీగా ఉన్నారు. హెల్త్ అసిస్టెంట్లు పోస్టులు మూడు ఖాళీగా ఉన్నాయి. ఇది 24 గంటలు ఉండే ఆస్పత్రి కావడంతో దీనికి నిత్యం 30–40 మంది రోగులు వివిధ గ్రామాల నుంచి వస్తుంటారు. వైద్యులు లేకపోవడంతో నర్సులే చిన్నపాటి వైద్యం చేసి మందులు అందజేస్తారు. రాయికల్ పీహెచ్‌సీ 30 పడకల ఆస్పత్రి కావడంతో రోగుల తాకిడి ఎక్కువగా ఉంది. ఇందులో ఐదుగురు డాక్టర్లు ఉండాల్సి ఉండగా రెండు ఖాళీగా ఉన్నాయి. రెండు ఏఎన్‌ఎంలు ఖాళీగానే ఉన్నాయి.


రాయికల్‌లోని 30 పడకల ఆస్పత్రి

## రోగులు ఎక్కువ... వైద్యులు తక్కువ

వేములవాడ

**వేములవాడ:** వేములవాడ నియోజకవర్గంలో సిబ్బంది కొరత వేధిస్తోంది. నియోజకవర్గంలోని వేములవాడ తోపాటు చందుర్తి, కోనరావుపేట తోపాటు చొప్పదండి నియోజకవర్గంలోని బోయిన్‌పల్లి మండల కేంద్రంతో పాటు విలాసాగర్, కొదురుపాకలో పీహెచ్‌సీలు ఉన్నాయి. వ్యాధుల సీజన్‌కాబట్టి ఎక్కడ చూసినా రోగులతో కిటకిటలాడుతున్నాయి.వేములవాడ పీహెచ్‌సీలో ఒక్కరోజే 189 మంది రోగులు వివిధ వ్యాధులకు పరీక్ష చేయించుకున్నారు. ఇందులో 100కుపై మహిళలే ఉన్నారు. కానీ ఇక్కడ గైనకాలజిస్ట్ అందుబాటులో లేరు. కోనరావుపేట ఆరోగ్యకేంద్రంలో సిబ్బంది లేరు. ఇక్కడ వైద్యాధికారి పోస్టు కొన్నేళ్లుగా ఖాళీగా ఉంది.ఉన్న ఒక్కవైద్యాధికారి 21 గ్రామాల్లో విధులు నిర్వర్తించడం కష్టంగా మారింది.


వేములవాడ పీహెచ్‌లో రోగుల రద్దీ

## నర్సులే.. డాక్టర్లు

ధర్మపురి

**గొల్లపల్లి(ధర్మపురి):** నియోజకవర్గంలోని పలు పీహెచ్‌సీల్లో పరిపాలన గాడితప్పింది. డాక్టర్లు లేకపోవడంతో నర్సులే వైద్యాధికారి అవతారం ఎత్తుతున్నారు. నియోజకవర్గంలో గొల్లపల్లి, ధర్మపురి, వెల్గటూరు, పెగడపల్లి మండలాల్లో పీహెచ్‌సీలు ఉన్నాయి. గొల్లపల్లి ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి ప్రియాంక దీర్ఘకాలిక సెలవులపై వెళ్లారు. ఇన్‌చార్జి వైద్యాధికారి పట్టించుకోకపోవడంతో వైద్య సేవలు అందడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైద్యుల లేకపోవడంతో ఇక్కడి వచ్చిన రోగులు ఇచ్‌చార్జి స్టాఫ్‌నర్సు ఇచ్చిన మందులతోనే పరిపెట్టుకుంటున్నారు. ఆస్పత్రిలో ఆపరేషన్ థియేటర్ నిరుపయోగంగా ఉంది. వెల్గటూర్‌లో పీహెచ్‌సీలో ఇద్దరికి ఒక్క డాక్టరే అందుబాటులో ఉన్నారు.

చొప్పదండి

## రక్త పరీక్షలు లేవు

**చొప్పదండి:** నియోజకవర్గంలో చొప్పదండి, గంగాధర, కొడిమ్యాల, మల్యాల, రామడుగు పీహెచ్‌సీలు ఉన్నాయి.ఆయా పీహెచ్‌సీల్లో కాలం చెల్లిన మందుల పంపిణీ విధానానికి చెల్లుచీటి పలికేలా ప్రభుత్వం ప్రారంభించిన ఈఔషధ్ విధానం సత్ఫలితాలనిస్తోంది. చొప్పదండి పీహెచ్‌సీలో రోగులకు మందులన్నీ ఆధార్‌కార్డు ఆధారంగా అందిస్తున్నారు. ఆస్పత్రిలో 45 మంది రోగులకు రక్త పరీక్షలు చేయగా, నెగెటివ్ వచ్చినట్లు వైద్యులు చెప్పారు. టైఫాయిడ్ పరీక్ష కేంద్రం లేక పోవడంతో టైఫాయిడ్ జ్వరబాధితులు కరీంనగర్‌కు, ప్రయివేటు ఆస్పత్రికి వెళ్తున్నారు.

**మల్యాల ఆస్పత్రి కిటకిట**

మల్యాలలోని పీహెచ్‌సీకి నిత్యం 120 వరకు జ్వర పీడితులు రావడంతో ఆసుపత్రి కిటకిటలాడుతోంది. మందుల కొరత లేనప్పటికీ నెల రోజుల క్రితం ల్యాబ్ టెక్నీషియన్ బదిలీపై వెళ్లడంతో రక్త పరీక్షలు చేసే అవకాశం లేకుండా పోయింది. నెల రోజులుగా గర్భిణీ స్త్రీలకు కూడా ఎటువంటి పరీక్షలు నిర్వహించడం లేదని తెలిపారు. ఇద్దరు వైద్యులు సేవలు అందించాల్సి ఉండగా ఒక్కరే అందుబాటులో ఉన్నారు.

## ప్రాణాలతో చెలగాటం

సిరిసిల్ల

**సిరిసిల్లటౌన్:** సిరిసిల్ల నియోజకవర్గంలో 8 ఆరోగ్య కేంద్రాలున్నాయి. పట్టణంలోని అంబేద్కర్‌నగర్, సుందర య్యనగర్, తంగళ్లపల్లి, నేరెళ్ల, చీర్లవంచలో పోత్గల్, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేటలో పీహెచ్‌సీలు పని చేస్తున్నా యి. అన్ని పీహెచ్‌సీల్లో ఏఎన్‌ఎంల కొరత ఉంది. కొన్నింటిలో ల్యాబ్‌టెక్నీషియన్స్, సీహెచ్‌వోల కొరత ఉంది. సిరిసిల్ల అంబేద్కర్‌నగర్‌లో పర్మినెంట్ వైద్యుడు అందుబాటులో లేడు. దీంతో చాలా రోజులుగా రోగులు ఇబ్బందులు పడుతున్నారు. సమయానికి వైద్యుడు రాక గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. గిరిజనులు ఎక్కువగా ఉండే ఎల్లారెడ్డిపేట పీహెచ్‌సీలో పాము, కుక్క కాటు మందులు అందుబాటులో లేవు.


శిథిలావస్థలో సిరిసిల్ల అంబేద్కర్‌నగర్ పీహెచ్‌సీ

**కాలంచెల్లిన మందులు**

పట్టణంలోని సుందరయ్యనగర్‌లో కాలం చెల్లిన మందులనే పంపిణీ చేస్తున్నారు. మందులు కాల వ్యవధి తీరడానికి నెల రోజుల ముందే వాటిని రోగులకు పంపిణీ చేయవద్దన్న నిబంధన పాటించడం లేదు. సెప్టెంబర్ వరకే కాలం తీరనున్న మందుల పంపిణీ యథేచ్ఛగా సాగుతోంది. అయితే జిల్లా వ్యాప్తంగా మందుల కొరత లేదని డీఎంఅండ్‌హెచ్‌వో రాపెల్లి రమేశ్ తెలిపారు.

## సిబ్బందే వైద్యులు

రామగుండం

**గోదావరిఖని:** రామగండం నియోజకవర్గ పరిధిలో బసంత్‌నగర్, పుట్నూర్, రామగుండం పీహెచ్‌సీలు ఉన్నాయి. రెండు పీహెచ్‌సీల్లో వైద్యుల కొరత తీవ్రంగా ఉంది. దీంతో చికిత్సకు వచ్చే రోగులు ఇబ్బందులు పడుతున్నారు. బసంత్‌నగర్ పీహెచ్‌సీకి నిత్యం 100కు పైగా రోగులు వస్తారు. వీరిని పరీక్షించేందుకు స్థానికంగా డాక్టర్ అందుబాటులో లేరు. సిబ్బందే రోగులనుపరీక్షించి అవసరమైన మందులు అందిస్తున్నారు. పుట్నూర్ పీహెచ్‌సీలో ల్యాబ్ టెక్నీషియన్ లేరు. ఇక్కడికి నిత్యం 60మందికి పైగా రోగులు వస్తుంటారు. ల్యాబ్‌టెక్నీషియన్ అందుబాటులో లేకపోవడంతో రెగ్యులర్‌గా వచ్చే గర్భిణులను పరీక్షల కోసం బసంత్‌నగర్ పీహెచ్‌సీకి పంపుతున్నారు. రామగుండం పీహెచ్‌సీలో నిత్యం 70మందికి పైగా రోగులకు పరీక్షలు చేస్తున్నారు. నిత్యం 15మందికి రక్తనమూనాలు సేకరిస్తున్నారు. అవసరం ఉన్న వారికి మందులు అందిస్తున్నారు.


బసంత్‌నగర్ పీహెచ్‌సీలో రోగులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

## ప్రసూతికి పట్టణానికే..

మానకొండూర్

**మానకొండూర్:** నియోజకవర్గంలోని పీహెచ్‌సీల్లో వైద్యుల కొరత తీవ్రంగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే గర్భిణుల ప్రసూతి అవసరాలకు పీహెచ్‌సీల్లో గైనకాలజిస్ట్ లేకపోవడంతో ప్రసూతికి పట్టణాలకు పరుగులు తీస్తున్నారు. నియోజకవర్గంలో మానకొండూర్, వెల్ది, శంకరపట్నం, తిమ్మాపూర్ మండలాలతోపాటు చిగురుమామిడిలో పీహెచ్‌సీలు ఉన్నాయి. మానకొండూర్ పీహెచ్‌సీ ఇరుకుగా ఉండడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఆస్పత్రి మొత్తం సామగ్రితో నిండుకుంది. రోగుల తాగునీటి అవసరాలు తీర్చే బోరు పనిచేయడం లేదు. ఇక్కడ గైనకాలజిస్టు ఉన్నా, సిజేరియన్‌కు కరీంనగర్‌కే రెఫర్ చేస్తున్నారు.శంకరపట్నంలో కూడా అదే పరిస్థితి నెలకొంది. ఆపరేషన్ పరికరాలు అందుబాటు లో లేవు. తిమ్మాపూర్ పీహెచ్‌సీ రోగులకు అందుబాటులో లేదు. 15 బెడ్లు ఉండాల్సి ఉండగా, 7 మాత్రమే ఉన్నాయి. హుస్నాబాద్ నియోజకవరక్గంలోని చిగురుమామిడి పీహెచ్‌సీలో జ్వరపీడితుల సంఖ్య సాధారణంగా ఉంది. గైనకాలిజిస్టు, మత్తు డాక్టరు అందుబాటులో లేరు.


ఇరుకుగా ఉన్న మానకొండూర్ పీహెచ్‌సీ

## మందులున్నా ఇచ్చేవారు లేరు

పెద్దపల్లి

**పెద్దపల్లి:** నియోజకవర్గంలో 10 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. ఆయా ఆస్పత్రుల్లో మందులు అందుబాటులో ఉన్నప్పటికీ వాటిని పంపిణీ చేసే సిబ్బంది సంఖ్య తక్కువగా ఉంది. పెద్దపల్లి మండలంలో రాగినేడు, రాఘవాపూర్ గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. కాలవ్శ్రీరాంపూర్ ప్రభుత్వాసుపత్రిలో సేవలు అంతంత మాత్రమే లభిస్తున్నాయి. ఇక్కడికి ఎక్కువగా జ్వరపీడితులు, కుక్కకాటు, తేలుకాటు, పాముకాటుకు వైద్యం కోసం వస్తుంటారు. వీరికి కావలసిన వైద్యచికిత్స అందుబాటులో లేకపోవడంతో ప్రాణాలు చేతిలో పెట్టుకుని కరీంనగర్‌కు పరుగు తీస్తున్నారు. ఆసుపత్రిలో ప్లేట్‌లెట్ కౌంటింగ్ మిషన్ నిరుపయోగంగా ఉంది. సుల్తానాబాద్ ఆస్పత్రిలో నాల్గవ తరగతి ఉద్యోగుల ఖాళీలు వెక్కిరిస్తున్నాయి. గర్రెపల్లి ఆస్పత్రిలో మహిళా డాక్టరు అందుబాటులో లేరు. ఎలిగేడు పీహెచ్‌సీలో షుగర్ మాత్రలు అందుబాటులో లేవు. ధర్మారం మండల నందిమేడారం ఆస్పత్రిలో సూపర్‌వైజర్, ఫార్మాసిస్టు, ముగ్గురు ఏఎన్‌ఎంల పోస్టులు ఖాళీగా ఉన్నాయి.


పెద్దపల్లి మండలం రాఘవాపూర్ పీహెచ్‌సీ

## నిర్లక్ష్యపు జబ్బు

మంథని

**మంథని:** నియోజకవర్గంలో గద్దలపల్లి, ముత్తారం, కమాన్‌పూర్, బేగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. గద్దలపల్లి పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులు విధుల్లో ఉండాల్సి ఉండగా ఒకరిని బేగంపేటకు డెప్యుటేషన్‌పై పంపించారు. ఉన్న ఒక్కరు సెలవుపై వెళ్లారు. ముత్తారం పీహెచ్‌సీ 24 గంటలు పనిచేయాలి. ఒక్కడే వైద్యుడు అందుబాటులో ఉండడంతో ఆయన ఉదయం ఓపీ సేవలు ముగించుకొని వెళ్తున్నాడు. అత్యవసర పరిస్థితుల్లో డ్యూటీ నర్సులే పరీక్షిస్తున్నారు. ఇక్కడ ఆరునెలల క్రితం డ్యూటీ నర్సు ఫోన్‌మాట్లాడుతూ గర్భిణికి పురుడుపోసింది. రక్తస్రావమై బాలింత మృతి చెందింది. ఇంత జరిగినా ఇక్కడ మార్పు రాలేదు. ల్యాబ్ టెక్నీషియన్ లేకపోవడంతో రక్త, మూత్ర పరీక్షలు బయటకు చీటి రాస్తున్నట్లు రోగులు తెలిపారు. బేగంపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సరిపడా సిబ్బంది లేరు. డివిజన్‌లోని పీహెచ్‌సీల్లో గడిచిన మూడు మాసాల్లో 350 మంది జ్వరపీడుతులకు మలేరియా పరీక్షలు చేశారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నా ఇవ్వడం లేదని రోగులు ఆరోపిస్తున్నారు.


కమాన్‌పూర్ ఆస్పత్రిలో వైద్యురాలి కోసం వేచియున్న రోగులు

## అంతా.. డెప్యుటేషనే..!

కోరుట్ల

**కోరుట్ల:** కోరుట్ల నియోజకవర్గంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ డెప్యుటేషన్‌పై పనిచేస్తున్న సిబ్బంది ఉన్నారు. రెగ్యులర్ డాక్టర్లు, స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీ కాకపోవడంతో రోగులకు అవస్థలు తప్పడం లేదు. కోరుట్ల మండలంలోని అయిలాపూర్ పీహెచ్‌సీలో బుధవారం 62 మంది పేషెంట్లకు వైద్య పరీక్షలు నిర్వహించారు.డాక్టర్, కంపౌండర్, ఆరోగ్య విస్తరణ అధికారి డిప్యూటేషన్‌పై పని చేస్తున్నారు. రెండు స్టాప్‌నర్సు పోస్టులు, ఫార్మాసిస్టు పోస్టు ఖాళీగా ఉన్నాయి. మల్లాపూర్ పీహెచ్‌సీలో బుధవారం 66 మంది ఔట్‌పేషంట్లను పరీక్షించారు. ఇక్కడ ఇద్దరు వైద్యులు ఉండాల్సి ఉండగా ఒక్కరు మాత్రమే పనిచేస్తున్నారు. మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ పీహెచ్‌సీలో బుధవారం ఓపీ 25 ఉంది. ఇన్‌పేషెంట్లు 10 మంది ఉన్నారు. రెగ్యులర్ డాక్టర్, స్టాఫ్ నర్సు, పార్మాసిస్టు ఉన్నారు. ఇబ్రహీంపట్నం పీహెచ్‌సీలో ఇద్దరు డాక్టర్లు ఉండాలి. ఒక్కరు సెలవులో ఉన్నారు. ఇంకో డాక్టర్ పోసు నింపలేదు. బుధవారం 80 మంది ఔట్‌పేషంట్లను పరీక్షించారు.


మల్లాపూర్ పీహెచ్‌సీని తనిఖీ చేస్తున్న అధికారులు

## హెడ్‌నర్సే ఫార్మసిస్ట్

హుజూరాబాద్

**హుజూరాబాద్:** వారంరోజులు కురిసిన వర్షానికి సీజనల్‌వ్యాధులు పెరిగిపోయాయి. నియోజక వర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగుల సంఖ్య ఎక్కువైంది. హుజూరాబాద్ మండలంలోని చెల్పూర్ పీహెచ్‌సీ పరిధిలో 11 సబ్‌సెంటర్లు ఉండగా, రోజుకు 30 నుంచి 40 మంది రోగులు జ్వరం, జలుబు, ఒళ్లు నొప్పులతో వస్తున్నారు. వీణవంక మండలంలో చల్లూరు, వీణవంక పీహెచ్‌సీలు ఉన్నాయి. వీణవంకలో ఒక్కడే వైద్యుడు ఉన్నాడు. చల్లూరులో ఇదే పరిస్థితి. జమ్మికుంట మండలంలోని వావిలాల పీహెచ్‌సీ పరిధిలో 12సబ్‌సెంటర్లు ఉండగా నిత్యం 60 నుంచి 70 మంది వస్తున్నారు. మూడు నెలలుగా ఒక్కరే వైద్యుడు విధులు నిర్వహిస్తున్నాడు. దీంతో రోగులు ఇబ్బంది పడాల్సి వస్తోంది. సైదాపూర్ పీహెచ్ పరిధిలో 10 సబ్‌సెంటర్లు ఉన్నాయి.4 నెలలుగా ఫార్మసిస్ట్ లేకపోవడంతో హెడ్‌నర్సు ఫార్మసిస్ట్ విధులు నిర్వహిస్తోంది. ఇల్లందకుంటలో ఉన్న పీహెచ్‌సీలో అన్ని సదుపాయాలు ఉన్నాయి. రెండు రోజులుగా రోగుల తాకిడి ఎక్కువగా ఉందని వైద్యులు తెలిపారు.


వైద్యుని పోస్టు అవసరమున్న వీణవంక పీహెచ్‌సీ